Subsequently, the Government of India felt thatthe question of location of the fifth steel plant should be examined by a team of Technical Experts and entered into an agreement for the purpose, with the British American Steel Works in India Consortium (BASIC). The Consortium was requested to examine various sites in south India and to give its recommendations in regard to the best location After a detailed and careful study of the facilities avrilable at the different places and the in tiai and running cost of setting up a plant at the different places the Consortium made an unequivocal recommend ition in favour of locating the plant at Visakhapatnam. The Consortium estimated that there would be a saving of nearly Rs 11 crores in the capital cost if the plant was located at Visakhapatnam, and the cost of production would be about the same there as at the other place considered by it Even if the cost of production at Visakhapatnam were found to be slightly higher than at other possible locations now under consideration, Visakhaptnam, which is centrally locted on the coast, has an evident advantage in the matter of transport of raw materials and finished products The advantage of a coastal location needs no elaboration if at any time imported raw matrial have to be used. In the words of the Consortium "India cannot afford to miss the opportunity this time to establish a steel plant at a deep water site"; it observed further "the real choice is not between one site and another- but between "flexibility" and "rigidity". Taking all these factors into account the Consortium made its recommendation in favour of Visakhapatnam as its choice for the location of the plant.

It is noteworthy that the Consortium was not merely to supply- machinery for the plantbut was expected to have a direct financial interest in the project It is obvious therefore that the Consortium would be governed by economic and no other consideration in the- choice of the site This recommendation should therefore command universal acceptance The people of Andhra Pradesh were gratified that an impartial expert body like the Consortium gave a firm recommendation in favour of the location of the plant at Visakhatpanam and were eagerly looking forward to the Government of India's decision accepting the Consortium's report.

The report of the Consortium was submitted to the Govrnment of India twelve months ago. Although it was expected that a decision on the report would betaken in about two month's time, the Government of India have been putting it off from time to time. Meanwhile , reports have appeared in the Press that the project might not be taken up at all during the Fourth Plan, other reports suggest the possibility of smaller plants being set up at three different places instead of a plant of a laige capacity as originally envisaged.

The r duction of the steel target for the Fourth plan and the abandonment of the project for the fifth steel plant will clearly retard the industrial growth of the country and would be a retrograde step. The idea to have three smaller plants also merits no consideredation whatsoever since economi s of scale which are significant in the steel industry would militate against such a step. It is, therefore, hoped that the Government of India would adhere to the earlier idea of setting up another public sector plant during the Fourth Plan and that its capacity

would remain unchanged There would then be no justification for a further postponment of a decision on the Consortium's report or failure to accept its recommendation in favour of the location at Visakhapatnam

The Government and the people of Andhra Pradesh have repeadtedly drown the attention of the Government of India to the meagre investment by the Government of India in Central Sector projects in this State during the first three Plans The investment in Andhra-Pradesh was barely 2% of the total. It was fondly hoped that the establishment of the fifth steel plant at Visakapatnam during the Fourth Plan would do some way towards redressal of this imbalance Unless the Central investment of the magnetitude required for the steel plant is made in this State during the Fourth, Plan, the g p between the per-capita income of Andhra Pradesh and the national average will grow wider still

In the light of the considerations set forth above, this House implores the Government of India to accept the recommendation of the Consortium and announce their decision forthwith to locate the fifth steel plant at Visakhatpatnam during the Fourth Plan period.

*Mr. Deputy Speaker.*—Resolution moved.

(శ్రీ) కె. బ్రహ్మానంద రెడ్డి :—అధ్యక్షా, అనేక పర్యాయములు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కానివ్వండి, బడ్జెటు సమావేశాలలో కానివ్వండి, గవర్నర్సు అడ్రెసుల్లో కానివ్వండి—యెప్పుడు అవకాశంవస్తే అప్పుడు విశాఖపట్టణంలో 5వ ఉక్కు కర్మాగారం గురించి పబ్లిక్ సెక్టర్‌లో స్థాపనకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలందరూ ఎంతో శ్రద్ధ చెందడం ఆందోళన చెందడం మనకందరికూ తెలుసు. ఇదివరలో అనేకసార్లు ఈ విషయమై మనం గుర్తింపుకు తెచ్చినప్పటికీ, అనేకసార్లు మనకు అవకాశం వచ్చినప్పుడల్లా మంత్రులుగాని ముఖ్యమంత్రిగాని అక్కడ ప్రధానమంత్రికి కానివ్వండి, ప్లానింగ్ కమీషన్‌కు కానివ్వండి స్టీల్ మినిస్ట్రీకి కానివ్వండి, ఫైనాన్సు మినిస్ట్రీకి కానివ్వండి—వారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకువచ్చినప్పటికీకూడ ఒక తీర్మానం అంటూ ఈ శాసన సభ చేసియుండలేదు. అందుకని ఈ అసెంబ్లీ సమావేశం అవకాశంగా తీసుకొని తప్పకుండ 5వ స్టీల్ ప్లాంట్ విశాఖపట్టణంలో పెట్టే విషయమై ఒక తీర్మానం చేయడం బాగా ఉంటుందనే నిర్ణయానికివచ్చి అన్ని పక్షాలవారుకలసి ఈ తీర్మానం రూపొందించారని నేను మనవి చేస్తున్నాను. నేను ఈ సందర్భంలో చాల విషయాలు ఎక్కువగా మీదృష్టికి తీసుకురావలసిన అవసరం లేదేమో అని అనుకుంటాను. ఈ రిజల్యూషన్‌తో చెప్పబడిన అనేక అంశాలు—ఎందుకు 5వ స్టీల్ ప్లాంట్ విశాఖపట్టణంలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదో ఈ రిజల్యూషన్‌లో చెప్పియున్నాము. ఇదివరకుకూడ ఇవి మనందరి దృష్టికి వచ్చినవిషయాలే. ముఖ్యంగా ప్రస్తుతంగా నేను మనవిచేయదలచుకుంటున్నది 1963 లో అప్పుడున్న ఐరన్ స్టీల్ మినిస్టరుగారు చెప్పిన విషయాలను కొన్ని మీ దృష్టికి ప్రత్యేకంగా తీసుకువస్తున్నాను.

I would invite your attention to the Lok Sabha Debates (Questions and Answers), dated December, 6, 1963. The question heading is—"Steel Plant at Visakhatpatnam." The question tabled by so many members is this —(a) whether it is a fact that Government propose to set up a steel plant in public sector at Visakhapatnam in Andhra Pradesh; (b) if so, whether this would be taken up in the third plan or in the fourth plan; (c) whether estimation of this plant has been made and what is the amount involved?

This is the answer given by Sri Sethi, Deputy Minister for Steel

"Hindustan Steel, Limited, have undetaken the feasilbility study for a new steel plant in the fourth plan period in the Bailadila-Visakhapatnam area A decision regarding the location of the plant is expected to be taken after the feasilbility study is completed and after the final recommendations of the Steering Group which has been set up to help the Government formulate the fourth-Five Year Plan for Iron and Steel are available

This is another question put by one Member.

"Since the good quality iron ore at Bailadila is going to be utilised in this plant, may I know how the difficulty of communication is going to be solved"?

*Mr Subramaniam* —We have to build a railway line and it is under construction between Bailadila and Visakhapatnam

*Sri Heda* —In view of the fact that better quality of iron ore is found only as you go west upto Bhadrachalam, may I know whether the entire area is being studied or only Visakhapatnam District?

*Answer* —The entire area is being studied

*Mr P Venkatasubbaiah* —May I know whether the Government will keep in view the statement made by the Minister of Steel and Heavy Industries that in the fourth plan period steel plants would be located at the sea-port area and if so whether this fact will be taken into consideration in deciding the location of the steel plant?

*Answer* —That will be one of the factors which will be taken into consideration" అట్లాగే-ఏప్రియల్ 15, 1963న డిబేట్‌కు రిప్లయి చెబుతూ వారు చెప్పినవిషయము మనవిచేస్తాను. ఇందులో రెండు పాయింట్స్ కవర్ అవుతున్నవి. స్టీల్ టార్గెట్ ఎంత ఉండాలి, అన్న పాయింట్ దీంట్లో కవర్ అవుతుంది కాబట్టి మనవిచేస్తున్నాను.

A steering committee has been appointed for the purpose of working out a targetted production programme of 18 million to 19 million tons by the end of the fourth plan period. If we have to achieve this high target of 18 million to 19 million tons, it cannot be done by the expansion of the existing plant, alone. It is contemplated, and it has been accepted in principle, that the two private sector projects also would be allowed to expand, subject to looking into the financial structure and the financial requirements for that expansion. The

Bhilai plant will also expand from 2 5 million to 3 25 million tons Durgapur may go upto 3 million tons Rourkela may go to 2 5 million from 1.5 million tons But taking all this into account, we would not be able to reach this target of 18 million to 19 million tons That is why, we are looking to other areas of steel development so that we may have developments of this nature in other areas also, which is also very important, (That may be noted, Sir.) apart from making up the target which is necessary to develop other areas also Now, the concentration of iron and steel industry has taken place in the north--eastern region. Therefore, we are looking out for new areas of development.

*Mr. Patel* —Is it possible in Gujarat ?

*Answer* —Hon member should know better Anyhow, just now, we are looking into two regions, Bailadila-Vizag and secondly Bellary-Hospet-Goa regions Teams have been set up for making prelimintry investigations to find out the possibility of locating steel plants there particularly locating them on the coast so that we may take advantage of what I mentioned earlier, namely, the import of high grade coking coal from other countries ''

This is the reply in the Parliament in the month of April 1963 by the then Minister.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అప్పుడు ఆ మినిస్టర్ గారు ఎవరండి ? వారి పేరు చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—శ్రీ సుబ్రహ్మణ్యంగారు.

Sir, I would like to read, with your permission, from The Hindu-dated August 19, 1963 The heading is ''Steel Plant for South essential.'' It says. ''The National Council of Applied Economic Research has said that there is adequate warrant for setting up an integrated steel plant in the South to meet the growing needs of Madras Mysore, Andhra and Kerala.

This is a statement of Mr. Subramaniam which appeared in The Hindu dated November 28, 1963. ''Mr. Subramanian said that steering group has also agreed that two more steel plants would have to be set up in the fourth plan Feasibility studies for the setting up of this plant are being prepared by Hindustan Steel Company and Messrs. Dastur and Company, Bailadila-Vizag and Goa-Hospet-Bellary regions, respectively. These reports are expected to be available shortly.

*Mr Subramanian* also talked about targets. This is reported on April 17, 1963. Mr. Subramanian replying to the demand for grants for his Ministry also said that sites were under examination in South along the coastal areas for location of two more steel plants.

I do not think I need trouble you further. All the same, I shall read another statement of Mr. Subramanian which appeared on October 27, 1963. It's a report from Gauhathi dated October, 20, 1963.

"Mr Subramanian, Union Minister for Steel and Iron, told pressmen here today that two steel plnats about 1 million ton each will be set up in India during the fourth plan One of them will be in Goa region and the other in Vizag area"

This isastatement made by our Minister, Dr Lakshminarasaiah in Vizag, on Octoger, 21 "Dr M. N Lakshminarasaiah, Minister of Industries, said here yesterday that the Union Minister for Steel and Heavy Industries, Mr Subramanyam, had assured him that irrespective of other claims, a steel plant would be established in Visakhapatnam The Union Minister had conceded the legitimate claims of Vizag for location of steel factory, Mr. Lakshminarasaiah said."

Sri Subrahmanyam said that the preliminary report for setting up a plant in Visakhapatnan, Baiadela are, Goa and Hospet area in the 4th Plan is expected soon It may be mentioned that the plant to be located in the Visakhapatnam-Bailedela area would be of the capacity of 21/2 million tonnes. I need not take you further into details అసలు 1963 లో thinking ను బట్టి ఒక consortium కు refer చేయవలసిన అవసరం లేదని నేను మనవిచేస్తున్నారు. అయినప్పటికీ The Government of India thought it better to refer the matter to a technical committee అది అనవసరం 1963 నుంచి చెప్పే సందర్భాలు, వారికి ఉన్న t inking, వారు వేసే plaus బట్టి విశాఖపట్టణంలో పెట్టుకుందాము అనేది నిశ్చయం అయిపోయింది. అయినప్పటికీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుకున్నారేమో ఒక technical committee repo t,సమర్థత ఉంటే బాగా ఉంటుందేమోనని ఇంకా యితర areas నుంచి ఏమైన cla m వచ్చినప్పటికి మనం సమర్థించుకోడానికి యిక్కడ technical body యొక్క rep rt వచ్చినది వారు తుణ్ణంగా ఈ సమస్యను పరిశీలించి మాకు సిఫార్సు చేసినారు అని అనుకున్నారేమో బహుశః అందుకని technical Committee ని వేయడం జరిగింది. ఆ technical Committee - Anglo American Consortium అని మీకు తెలుసు. వారు ఇండియాకు చెందినవారు కాదు విశాఖ పట్టణానికి preference ఏమీ లేదు ఇంకొకరిపైన కోపం లేదు ఆ technical body అన్ని Relevant consideratio is that go into the sett ng up of steel plant పరిశీలించారు. వారు వెళ్ళి సిఫార్సు చేసిన సంగతి మీకు తెలియక పోలేదు. అందుచేత ఏవో యిబ్బందులు వచ్చినాయి అనే ఒక నెపమో ఏదో పెట్టి Steel production targ t ను తగ్గించాలనే ప్రయత్నాలు మనకు వినపడడం శోచనీయమైన మాట అని మనవి చేస్తున్నాను. ఏ దేశంయొక్క శక్తికిగాని, ఏ దేశం పురోభివృద్ధికి గాని పునాదులు వేసినదని చెప్పుకోడానికి ఆస్కారం ఎప్పుడు కలుగుతుంది అంటే- first and foremost and priority consideration దేశంలో steel production ఎట్లా ఉన్నదనే దానిపైన ఆధారపడి ఉంటుంది కాబట్టి ఏదో సంకుచితంగా ఆలోచించి, కేవలం తాత్కాలికంగా వచ్చినటువంటి యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని యింకో విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తే అది కేవలం ఆంధ్ర ప్రదేశ్ కే అన్యాయం కాదు. దేశం మొత్తానికే అన్యాయం, దేశాభివృద్ధికే

ఎంతో పొరపాటు చేసినట్లు అవుతుందని నేను మనవి చేస్తున్నాను అందుకని అటువంటి ఆలోచన ఎవరైన పెడితే దానికి ఏమాత్రం ఆస్కారం యివ్వకుండా ఇప్పుడు ఈ private sector, public sector లో ఉన్నటువంటి plants expansion తో పాటు బొకారోతో పాటు 5th steel plant పెట్టవలసిన ఆగత్యం మనకు అవసరం ఉన్నటువంటి సంగతి నేనుమీకందరికి ఈ సందర్భంలో గట్టిగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, వారే చెప్పినారు. నేను చెప్పాల్సిన పనిలేదు. Technical body యే సిఫార్సు చేసినారు. దాని విషయం కూడ ఒక మాట మనవి చేస్తాను.

Countries such as the United States, France and England have had both inland and deep water plants in the past Some were situated on the ore supply such of those in the Minet district of France Some were situated on the coal supplyas the Pittsburgh district in the U S A The Birmingham district in the U S A was sited on both ore and coal Some were market oriented Some were coastal based such as the Bethlehem Steel Plant at Sparraows Point and some wre based on deep water lake ports at Chicago, Gary, Cleveland and Buflalo

The steel industry in these countries has recognised and appreciated the increasing importanace of the flexibility of deep water locations as evidenced by the fact that practically all of the new large integrated plants have been so situated The new modern Dunkirk plant of USINOR, the Spencer Works of Richard Thomas and Baldwine and the Fairless Works of U.S. Steel are all examples of this trend.

The completion of the St. Lawrance Seaway by the United States and Canada has created a new route to the sea for lake-based plants in these countries and National Steel Corporation and Bethlehem Steel Corporation have recently erected major rolling facilities on Lake Michigan, in the Chicago District Both of these plants have plans for future integration but initially will receive semi-finished material from Detroit plant (Great Lakes Steel) of National Steel and the Buffalow plant (Lackwarnna) of Bethlehem Steel

The flexibility of a deep water plant offers manifold advantages not now enjoyed by a country with all its steel making cap acity concentrated in inland plants. Although raw material importation is not presently contemplated for the Fifth Steel Plant, a deep water plant could provide in later years, a facility for the importation of various quantities of high quality metallurgical coal to mix with the Indian coal which is higher in ash content.

Furthermore, as other Indian plants are expanded, a coastal plant would retain the flexibility to change to all or part imported coking coal, thereby relieving the increasing demand on Indian coal mines, washeries and the railway system.

The deep water plant is always in the most favourable position for importation of other raw materials which would, for various reasons, be required from time to time.

Pig Iron, blooms, billets or even finished product could be exported more easily and economically, providing a possiblity for a future source of foreign exchange

Coastal shipping could be established at some future date and provide an alternative transportation system for pig iron, semi-finished or finished products from the plant to important Indian coastal markets

A deep water plant provides advantages with respect to obtaining financial support United States and European public and privte financial sources are quite aware that the steel industry has demonstrated a genuine preference for deep water sites, and, accordingly, it would assist in finanlising the financing to negotiate within the purview of this familiarty.

This is important to potential financial sources which will place high value on the flexibility of the enterprise It is parturlarly significant in complex project ventures such as a steel plant where economically successful operation at any given time depends not only on the indigenous and imported faciltes, equipment, manpower, etc., provided for the plant proper, but also on the capability of the enterpriseto assure the supply of all the compementary facilties from altergnative sources in the quantity and time required. A coastal plant, having import-export capability, presents a flexible package for prsentation to financial sources because it offers alternatives which can demonstrate that the venture will be successful even under changing conditions.

BASIC ralizes that the Ministry desires to construct the Fifth Steel Plant within the time limitations of the Fourth Plan. A coastal plant could much more surely be completed on a close time schedule by obviating the need to transport heavy and bulky plant equipment inland. There would be a commensurate Rupee savings of the inland transportation cost by virtue of a shorter haulage and by less capital outlay to reinforce and modify bridges

Therefore, a coast-based plant at Visakhapatnam and an integrated plant is an absolute necessity.

నేను ఇంతకంటే స్ట్రాంగ్‌గా ఆర్గ్యుమెంటు చెప్పవలసిన పనిలేదు. విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్ అనేది యాబ్సల్యూట్ నెసిసిటీ, కొంతమంది పెద్దలు, యిదే సందర్భంలో అక్కడక్కడ చెప్పడం మనం వింటున్నాం— అక్కడక్కడ చిన్న చిన్నవి పెడితే బాగుంటుందని. దానివలన అందరికీ సంతృప్తి కలిగించడం జరుగుతుందేమో, అంటే తిరుపతి క్షవరం చేసినట్లుగా అన్నమాట. ఇది అన్యాయం అంటున్నాను, నేను. కేవలం విశాఖపట్నం అనే నేను ఈ విధంగా మనవి చేయడం లేదు. ఆరవ ప్లాంట్ రేపు గోవాలో పెట్టుకుంటామన్నా, ఎక్కడ పెట్టుకున్నా అది ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌గా పెట్టుకోవాలి. అంతేగాని, కాస్త యిక్కడ, కాస్త అక్కడ అనడం వలన జరగబోయేది ఏమీలేదు. దానివలన, అనుకున్న ప్రకారం స్టీల్ ప్రొడ్యూస్ కాదు. కాస్ట్ పెరుగుతూ వుంటుంది, ఖరీదు ఎక్కువ అవుతుంది. ఇది ఎక్స్‌పోర్టులో కమోడిటీ.

అందువలన, వీటన్నింటి దృష్ట్యా యీరకంగా చెప్పడం అసందర్భమైనటు వంటిదని నేను చెబుతున్నాను. ఏదో, ఊరికే, మామూలుగా అక్కడొకటి. ఇక్కడొకటి అక్కడకాస్త, యిక్కడకాస్త అని పెడితే సరిపోతుందనుకోవడం లూజ్ థింకింగ్ తప్ప మరేమీ కాదని మనవిజేస్తున్నాను. ఇది బాగా అర్థం చేసుకుని చెబుతున్నట్లు అవుపడదు. ఏదో నాలుగు. మూడు రాష్ట్రాలకు, సైకలాజికల్ సంతృప్తిని కలిగించటమని అనుకుని చెప్పడం తప్ప యింకొకటి కాదు. అందువలన, ఏ దృష్ట్యా చూసినప్పటికి, యీ అయిదవ స్టీల్ ప్లాంట్ విశాఖపట్నంలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నదని నేను మనవిజేస్తున్నాను. అంతేకాదు, వారేచెప్పారు, క్యాపిటల్ కాస్ట్‌లో 110.72 మిలియన్ రుపీస్ సేవ్ అవుతుంది యిక్కడపెడితే, అంటే 12 కోట్ల రూపాయిల దాకా సేవ్ అవుతుందన్నమాట విశాఖపట్నంలో పెడితే, వారి రిపోర్టులో యింకొక విషయం కూడా చెప్పారు. రు. 264.75 పైసలు అవుతుంది విశాఖపట్నంలో అయితే హాస్పటలో అయితే రూ. 263 66 పైసలు అవుతుంది అని అంటే భేదం రూపాయన్నమాట. ఇవి వర్కవుట్ చేయడం సెవెరల్ ఫాక్టర్స్‌పై అధారపడి వుంటుంది. నేను మా సెక్రటరీస్‌ను గనుక వర్కవుట్ చేయమంటే యింకొక నాలుగు రూపాయిలు తక్కువకే వర్కవుట్ చేయగలరు, అన్ రెలెవెంట్ కండిషన్స్. ఇష్టం లేని వాడిని గనుక వర్కవుట్ చేయమంటే 40, 50 రూ. లు ఎక్కువయేట్లు లెక్కలుచూపించడానికిఅవకాశంవుంది.కోల్ ఎక్కడనుండివస్తుండి. ఓర్ ఎక్కడనుండివస్తుంది? లైమ్‌స్టోన్ ఎక్కడనుండివస్తుంది? నీళ్లు,పవర్ ఎక్కడనుండి వస్తుంది? లేబర్ ఎక్కడనుండి వస్తుంది? ఈ ఫాక్టర్సు అన్నీ వున్నాయి పది రూపాయిలు గనుక ఎక్కువ అయేట్లుచేయాలంటే, లేబర్‌కు నాలుగురూపాయిలు ఎక్కువవేసేస్తే వచ్చేస్తుంది. తల్లో వారచంకలో వచ్చేస్తుంది. అందుచేత, యీ విధంగా వర్కవుట్‌చేసి యిక్కడగనుక దీనిని ఏర్పాటు చేసినట్లయితే అన్-ఎకనమికల్ అనడం అన్యాయమని నేను మనవిచేస్తున్నాను. ఒకవేళ వారు చెప్పినట్లుగా, ఒకటి రెండు, మూడు రూపాయిలు ఎక్కువ అయిందనే అనుకుందాము, కాని యిక్కడనుండి సదరన్ స్టేట్స్‌కు పంపించడం చాలా సులభం. ఇన్‌లాండ్ ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి చాలా తక్కువ ఖర్చు అవుతుంది ఇక్కడ గనుక ఏర్పాటు చేసినట్లయితే. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడసలు యీ రైళ్లపై బియ్యాన్ని పంపించాలంటేనే మా తలప్రాణం తోకకు వస్తున్నది, ఇప్పుడువున్న రైల్వేసిస్టమ్‌లో, ఓవర్‌లోడ్ అయిన యీ సిస్టమ్‌లో ఫినిష్డ్‌ప్రొడక్ట్సు అన్నిప్రాంతాలకూపంపించాలంటే అది ఎంతఅసాధ్యమైనవిషయమోనేను అధ్యక్షా, నేనుఇంకొకటికూడామనవిజేస్తాను. వారు 'కాంపిటీటర్సు నక్కరలేదు. వేరుగాచెప్పటీటర్సు' అన్నారు, వుండవచ్చు, ఏదయినా వుంటుంది. తప్పకుండా ఆరవ ప్లాంటు గాని, ఏడవప్లాంటుగాని ఎక్కడపెట్టదలచుకున్నా పెట్టుకోమనండి, మనకుఆక్షేపణ లేదు. We are not opposed to anyone We are wanting thatthe 5th Steel plant, public sector steel plant, of the size envisaged, should be located as recommended by the Consortium at Visakhapatnam అంతే. ఎలాయిడ్ స్టీల్ సేలంలో పెట్టదలచుకుంటే పెట్టమనండి, మనకు

ఆక్షేపణలేదు మేము చెప్పేది ఒక్కటే We are not against anybody We are not envious of anybody We are saying that this one, which has been promised to us from 1963, which the then Minister Subramaniam time in and time again said either on the floor of Lok Sabha or elsewhere repeatedly and for which later the Consortium gave its unequivocal recommendation ఎవరికీ ఎగెనెస్టుగా వుండేదేమీ లేదు. ఆ సందర్భంలోనే యింకొక విషయంకూడా చెప్పడం రెలెవెంట్ అనుకుంటాను. మొన్న ప్రధానమంత్రిగారు యిక్కడకు వచ్చినప్పుడు ఇది మొత్తం యావదాంధ్ర ప్రజానీకాన్ని కలవరపరుస్తున్న విషయంగా వారిని హెచ్చరించవలసిన అవసరం వచ్చింది నేను హెచ్చరించాను. విశాఖపట్నంలో కూడా వారు మాట్లాడుతూ ఆమెగారు 'నో' అని చెప్పలేదు. సుముఖంగానే వున్నట్లుగా నేను భావిస్తున్నాను. ప్లేన్‌లోకూడా మాట్లాడడం జరిగింది. నేను మాట్లాడినాను, తిమ్మారెడ్డిగారు, కె యల్. రావుగారు, గోపాల రెడ్డిగారు, ప్లేన్‌లో వున్నవారందరూ కూడా యీ విషయమై మాట్లాడడం జరిగింది. ఎగెనెస్టుగా చెబుతున్నవారి ఆర్గ్యుమెంటును ఖండించి చెప్పడం కూడా జరిగిందని మనవి జేస్తున్నాను. సరే; పూజ్యులు లాల్‌బహాదూర్ శాస్త్రిగారు విశాఖపట్నంలో యిదివరకు చెప్పినమాట మీకు తెలియకపోలేదు.

ఇదిగాక నేను ఇప్పుడు రిజల్యూషన్‌లోకూడ పేర్కొన్న విషయం—నేను ఇవన్నీ ఉదాహరణ చేయాలో లేదో—మూడు ప్లానులలోను మనకు టోటల్ పబ్లిక్ సెక్టారులో సెంట్రల్ ఇన్వెస్ట్‌మెంటు 2 పర్సెంటు మాత్రమే. న్యాయంగా పాపులేషను విషయం వుంది. పాపులేషన్ బేసిస్‌లోనే ఖచ్చితంగా ఇది యిట్లా పంచమని నేను చెప్పడంలేదు. రీజనబుల్ ఇండికేటర్ ప్రకారం మనకు రావలసినది మినిమం 10 పర్సెంటు అది ఒక్కొక్క రాష్ట్రంలో 10 కావచ్చు, 9 కావచ్చు, లేక 11 కావచ్చు, అది మేము అర్థం చేసుకోగలము. కాని 2 పర్సెంటు. దీనిని బాగా మనసులో పెట్టుకొని తీరాలని మనవి చేస్తున్నాను. ఇండియాలో పర్ కాపిటా ఇన్‌కం 382 వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో అది 319 మాత్రమే. 1951లో మనకు డిఫరెన్స్—ఆల్ ఇండియాకు ఆంధ్రప్రదేశ్‌కు 28 వుంటే ఇప్పుడు 33కు పెరుగుతోంది ఇంబాలెన్స్‌ను కొంతవరకైనా కరెక్ట్ చేయడానికి ఇటువంటి చర్యలు తీసుకోనప్పుడు, ప్రజల న్యాయమైన కోర్కెలను సమ్మతించనప్పుడు ప్రజలు ఆందోళన చెందడంలో ఆశ్చర్యం ఏమాత్రం కూడ వుండదు. తగు చర్యలు తీసుకోకపోతే యీ ఇంబాలెన్స్ ఇంకా పర్‌పెట్యుయేట్ అయి ఇంక్రీజ్ అవుతుంది తప్ప తగ్గడానికి అవకాశం వుండదు. అందువల్ల వర్కర్స్ పర్ తౌజండ్ పాపులేషన్ ఎంత మంది వున్నారు? ఆల్ ఇండియా కంటె చాల తక్కువ, మాన్యుఫాక్చరులో తక్కువ, పవర్ కన్సంప్షన్ గురించి పదేపదే శాసనసభలో వచ్చింది—ఆల్ ఇండియా ఏవరేజికి కొంచెం తక్కువ అనుకుంటూ వుండి నేను కొన్ని రాష్ట్రాలతో పోలిస్తే మనం ఎక్కడా లేము.

[ Mr. Speaker in the Chair. ]

బొంబాయితోను, కలకత్తాతోను పవర్ జనరేషను, పవర్ కన్సంప్షనులలో కంపేర్

చేసుకుంటే మనం ఎక్కడా లేము. మనతోపాటు వెనుకబడిన రాష్ట్రాలు కొన్ని వున్నాయి కాబట్టి ఆ రాష్ట్రాలతోకూడ ఆల్ ఇండియా ఏవరేజి చూచుకుంటే 25 కిలోవాట్ అవర్స్ వుంటే, మనది 14 మైలేజి తక్కువ. కాబట్టి ఏకోణం నుంచి ఆలోచించినప్పటికీకూడ 4వ ప్లానులో మొత్తంపైన సుమారు 1,490 కోట్ల రూపాయలు సుమారు 1,500 కోట్ల రూపాయలు యీ రాష్ట్రంలో ప్రయివేటు సెక్టరులోగాని, పబ్లిక్ సెక్టారులోగాని ఇన్వెస్టిమెంటు జరిగితేనే యీ ఇంబాలెన్స్ అరెస్ట్ అవుతుంది, అప్పుడుకూడ రెక్టిఫై కాదు, అరెస్ట్ అవుతుంది. అందువల్ల 1500 కోట్లు విభజించినప్పుడు సుమారు 700 పై చిల్లర కోట్లు సెంట్రల్ సెక్టారులో పెట్టవలసి వుంటుంది. 700 కోట్ల రు. లు సెంట్రల్ సెక్టారు ఇన్వెస్ట్మెంట్ యీ రాష్ట్రంలో పెట్టాలంటే యిటువంటి స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టు పెట్టకపోతే ఇది సాధ్యమవుతుందా ? ఇండస్ట్రియల్ గ్రోత్‌కు ఇంపెటస్ ఎక్కడనుంచి వస్తుంది ? సాధారణంగా కొంతమంది ఉపన్యాసాలు చెబుతూ వుంటారు అప్పుడప్పుడు—మాకు ఏదో తెలియనట్లు—చిన్న చిన్న ఫ్యాక్టరీస్ పెట్టుకుంటే బాగానే వుంటుంది అని. పంజాబులో చూస్తే చిన్నచిన్న ఫ్యాక్టరీస్ తప్ప పెద్దవి లేవుకదా, అక్కడ ఎంత వైభవంగా వుందో చూడండి అనే మాటలు చెబుతూ వుంటారు అసలు దీనికి పునాది ఏది ? ఇండస్ట్రియల్ క్లైమేటు, ఇండస్ట్రియల్ ఇంపెటస్ ఎక్కడనుంచి వస్తుంది ? పెద్ద ప్లాంట్స్ కొన్ని వున్నప్పుడే ఇంపెటస్ వస్తుంది తప్ప ఒక కిళ్ళీషాపు పెడతాము, ఒక సైకిల్ రైపేర్స్ షాపు పెడతాము అంటే దానివల్ల ఇండస్ట్రియల్ గ్రోత్ వస్తుందని నేను ఊహాపడటం లేదు. నేను స్మాల్ ఎంటర్‌ప్రైసెస్, స్మాల్ ఇండస్ట్రీస్ యొక్క వాల్యుగాని, ఇంపార్టెన్స్‌గాని మినిమైజ్ చేయడంలేదు. అవి అవసరమే. కాని, ఆ క్లయిమేట్ ఏది యిస్తుంది. పీపుల్‌లో ఆ సైకాలజీ ఎట్లా క్రియేట్ అవుతుంది ? గౌరవ సభ్యులు అనేకమంది పెద్దలు మాట్లాడవలసినవారు వున్నారు. వారు యింకా అనేక విషయాలపైన ప్రభుత్వదృష్టికి తీసుకురావచ్చు. ఏమైనప్పటికీ మన న్యాయమైన కోర్కెను కేంద్ర ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి ఆమోదించవలసిన అవసరం ఎంతైనా వుంది. వారు ఆమోదించకుండా వుండటానికి సహేతుకమైన కారణం ఒక్కటికూడ లేదు. ఆమోదించకుండా వుంటే—ప్రజలు ఏమి అనుకోవాలి, ఏ భావన పడాలి ? ఇది న్యాయమైనదని టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు చెప్పినది. 1963 నుంచీ చెబుతున్న విషయాన్ని ఏదో దొడ్డిదోవన వట్టించాలంటే ప్రజలు కొంత ఆగ్రహపడతారంటే ఉలదులో తప్పు ఏమైనా వుందా ? అందువల్ల మనం కేంద్రప్రభుత్వానికి మనవి చేస్తున్నాము. ఈ రిజల్యూషను అఖరి పేరాలో—"This Assembly implores ·e Government of India to take a decision about the location of the ⅰ fith steel plant in Visakhapatnam District" అని మనవిచేశాము. మేము ఏమీ బెదరించడంలేదు. అసలు ఏదైనా కార్యక్రమాలు చేసేనాడు తెలియించివేసి నట్లు చేసు చెప్పడూ లేదు. న్యాయమైనదానిని అనవసరంగా ప్రజల హృదయాలను చెడగొట్టకుండా దయచేసి వెంటనే నిర్ణయంచేస్తే బాగుంటుందనికూడ మనవి చేశాను. అనేకమంది సభ్యులు ప్రధానమంత్రిగారిని కలిసారు. విశ్వనాధంగారు, గోపాలకృష్ణయ్యగారు, లీడర్ ఆఫ్ ది అపొజిషన్—అంతా కలిసి చెప్పారు.

5 వ స్టీల్ ప్లాంట్ విశాఖపట్టణంలో—ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ అని అనౌన్స్ చేయండి, ఒకవేళ రూపీ ఫినాన్సెస్‌లో యేమైనా కొంచెం యిబ్బంది వుంటే స్ప్రెడ్ అవుట్ చేయవచ్చు. మేము కేంద్ర ప్రభుత్వ బాధలు ఎరుగనివారము కాదు, మేము మొండిపట్టు పట్టేవారము కాదు, మా బాధలు మాకు తెలుసు, మీ బాధలుకూడ మాకు తెలియకపోలేదు, మేము అంత అజ్ఞానంగా లేము, కాబట్టి మీతో మేము సహకరిస్తాము అనికూడ మేమంతా చెప్పడం జరిగింది. నేను సభవారికి వినయపూర్వకంగా విన్నవించుకునేది—చర్చలో పాల్గొనదగిన సభ్యులంతా పాల్గొని యీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి, యీ తీర్మానం అమలు జరిగేటట్లు, ప్రభుత్వం, శాసనసభ, ఆంధ్ర ప్రజలు అంతాకూడ తీవ్రకృషి చేయవలసి వుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మం) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సహజంగా శాసనసభలో వున్న అన్ని పక్షాలు బలపరుస్తాయని, శాసనసభలో వెల్లడించబడుచున్న అభిప్రాయానికి ఆంధ్రదేశంలో వున్న యావన్మంది ప్రజలయొక్క బలం, అండదండలు వుంటాయని మనందరకూ తెలుసు. మన రాష్ట్ర ప్రజలకు సంబంధించినంతవరకు, రాష్ట్రంలో వున్న రాజకీయ పార్టీలకు సంబంధించినంతవరకు యిది విభేదాలతో కూడిన సమస్య కాదు. ఇది అందరియొక్క—సమిష్టి అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని, యీ కోరికను ఏ రూపంలో సాధించుకోవాలనేది. యీవేళ మన ముందు వున్న సమస్య. ఈ సమస్య విషయములో రాష్ట్ర ప్రభుత్వం గత 2—3 సంవత్సరాలుగా అనుసరించిన వైఖరిలో ప్రతిపక్షాలకు అభిప్రాయ భేదం లేకపోలేదు. ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేసే విషయంలో యీ నిర్లక్ష్య వైఖరికి చాలవరకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమనేది మా అందరి అభిప్రాయము. అయితే ఈవేళ గత 15 సంవత్సరాలుగాగాని, 20 సంవత్సరాలుగాగాని రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు, వివిధ మంత్రివర్గాలు ఎందుకు రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయడంలో విఫలమైనాయనే చర్చకు నేను పోవడంలేదు. రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతను చర్చించేందుకు, విమర్శించేందుకు మనకు అనేక అవకాశాలున్నప్పటికి ఈరోజున కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంతో అనుసరిస్తున్న విధానమే ప్రస్తుతం ఉన్న సమస్య. నూటికి రెండు వంతులు మాత్రమే మన రాష్ట్రంలో పబ్లిక్ రంగంలో ఖర్చుచేయడం జరిగింది. అది మొత్తం 80, 85 కోట్లుకంటె ఎక్కువ రావడంలేదు. 3, 4 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి 80 కోట్లు మాత్రమే ఆంధ్ర దేశంలో కేంద్ర పరిశ్రమలక్రింద ఖర్చుచేయడమంటే రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడం తప్ప మరొకటి కాదు. Per capita income లో మన రాష్ట్రం వెనుకబడి ఉండడమేకాకుండా, అది రోజురోజుకు క్షీణదశలో ఉండడమేకాకుండా జాతీయాదాయంలో మన రాష్ట్ర ఆదాయము పడిపోతోంది, మొదటి పంచవర్ష ప్రణాళిక చివరలో national income లో State income 7.8 % ఉన్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక చివరకు వచ్చేసరికి 7.3 % కు వచ్చింది. మూడవ ప్రణాళిక చివరకు 6.9 % కు దిగజారింది. ఈ

రూపంలో భారత యూనియన్‌లో అంతర్భాగంగా దాదాపు నాలుగు కోట్ల ప్రజలున్న రాష్ట్రంలో పరిస్థితులు క్షీణించడం అనేది కేంద్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని మనకు తెలుసు. అసలు భారత ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ భారత దేశంలో ఒక రాష్ట్రంగా గుర్తిస్తున్నదా? లేక వేరేదేశం, దాని విషయంలో ఏ వైఖరి అనుసరించినా ఫరవాలేదనే అభిప్రాయం కలిగి ఉందా అనేది మనకు అర్థంకాదు. విద్యుచ్ఛక్తి విషయంలో, పరిశ్రమల విషయంలో అదే విధంగా అన్ని రంగాలలో మన రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయడంలోను, మన జాతీయ ప్రాజెక్టులను, నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు వంటి ప్రాజెక్టులను కట్టడంలోను కేంద్ర ప్రభుత్వానికి ఏ రూపంలోను బాధ్యత లేదని తేలిపోయింది

*(Mr Deputy Speaker in the Chair)*

మన దేశ పరిస్థితులనుచూస్తే ఆందోళనాకరంగా ఉన్నాయి. మన రాష్ట్రంలోనేకాక మన దేశంలోని అనేక రాష్ట్రాల ప్రజలకు, అనేక రకాల వైషమ్యాలు ఏర్పడుతున్నాయి. దానికి కేంద్ర ప్రభుత్వం కారణం. విదేశీ మారకం విషయంలోను, బియ్యం విషయంలోను కేరళ యెడల నిర్లక్ష్యం వహిస్తున్నారు. బెల్గాం విషయంలో మైసూరు, మహారాష్ట్రాలకు తగాదా, నీళ్ల విషయంలో మద్రాసు, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్రలకు తగాదాలు, ఈ విధంగా అనేక రాష్ట్రాలు తగాదాలు పెట్టుకుంటున్న సమయంలో మన, రాష్ట్రానికి ఆర్థిక రంగంలోను పారిశ్రామిక రంగంలోను ప్రాజెక్టుల విషయంలోను అన్యాయం చేయడం చాలా దుష్టపరిణామానికి భవిష్యత్తులో అనేక రకాల చిక్కులకు దారి తీస్తుంది. కేంద్ర ప్రభుత్వ వైఖరి యెడల మన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న వైఖరి దానికి కారణం. ముఖ్యమంత్రి గారు ఈ వేళ గంభీరంగా మాట్లాడవచ్చును. అనుమానాలు వెల్లడించవచ్చును వస్తుందా, రాదా అని, ఆయన ఉపన్యాసము వింటే నాకు అర్థమైనది ఇది. ఒక సంవత్సరం నాడు, ఆరు నెలలనాడు ఆయన ఈ శాసన సభలో కాని ప్రతిపక్ష సభ్యులు కలిసినపుడు కాని చెప్పిన మాటలు ఈ రూపంలో లేవు పూర్తి నమ్మకంగా కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. తప్పనిసరిగా వస్తుంది. ఎటువంటి అనుమానాలకు scope లేదని చెప్పారు. ఈ వేళ వారి ఉపన్యాసంలో అన్నీ అనుమానాలే. రాదనే అనుమానం ద్యోతకం అవుతోంది. ఒకటి, రెండు సంవత్సరాలుగా ఒక నిర్లక్ష్యభావంలో పడి ఫరవా లేదు, వస్తుంది. మనం చేయవలసింది ఏమీలేదు అనే అభిప్రాయం వారు కల్పించారు. ఈ వేళ దాదాపు వస్తుందా రాదా అనే అనుమానం వెల్లడించడంవల్ల ప్రయోజనంలేదు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి దీనికి ప్రత్యేకంగా బాధ్యులు, మాకందరకు ఇది మొదటి నుంచి అనుమానంగానే ఉంది. కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్రం యెడల ఉండే వైఖరి విషయంలో మాకు అనుమానాలున్నాయి. ఇప్పుడు విషయం అర్థమైనది. ఇది రాదనడానికి బలవత్తరమైన కారణాలు ఈ వేళ ఏర్పడ్డాయి దురదృష్టవశాత్తు ఇక్కడ ముఖ్యమంత్రిగారు చెప్పిన ఉపన్యాసము

ఒక రకంగా ఉన్నది. ఇందిరా గాంధీగారు ఇక్కడకు వచ్చినపుడు పత్రికలలో ఇచ్చిన ప్రకటన ఏమిటి? ఈ పరిశ్రమ మనకు తప్పకుండా వస్తుంది, కాకపోతే కొద్ది కొద్దిగా ఒక మెట్టు తరువాత ఒక మెట్టు సాధించుకుంటాము. అటువంటి నమ్మకం మనకు కలిగించారు. ఇందిరాగాంధీగారు వివరణలతో కూడిన ప్రకటనలు చేసారు — ఎవరు అడిగారు ఈ వివరణలు? రాష్ట్ర ప్రజలకు ఈ పరిశ్రమ ఇక్కడ పెడతారా, లేదా అనేది ఒక్కటే కావాలి కాని ముక్క చెక్కలు చేయడానికి సర్టిఫికేటులు, వాదనలు మనకు అక్కర లేదు. అదే విధంగా వారి యొక్క నిజాయితీ విషయంలో వట్టి ప్రకటనలు రాష్ట్ర ప్రజలకు అక్కరలేదు. లాల్ బహదూర్ శాస్త్రిగారు వచ్చినపుడు ఆయన ఉపన్యాసములు మేము స్పష్టంగా గమనించినాము. ఆయన అర్థవంతంగా చెప్పారు. దానికంటె తక్కువ మోతాదులో ఇందిరాగాంధీ దాదాపు మనకు రాదని అనేక విషయాలు చూడాలనే అర్థంలో చెప్పారు. విశాఖపట్టణంలో పెడతామనే అభిప్రాయం కేంద్ర ప్రభుత్వం మొత్తంగా కాని కేంద్ర మంత్రిగారు కాని బ్రహ్మానందరెడ్డి గారు చదివిన రిపోర్టులలో కాని ఎక్కడా లేదు. ఒక implied meaning ఉన్నా categorical గా పెడతామని లేదు. ఆ implied meaning ను బట్టి రాష్ట్ర ప్రభుత్వం satisfy అయి నమ్మడానికి తగిన కారణాలు అంటున్నారు. ఇప్పుడైనా మొదటి సారి ఒక తీర్మానాన్ని శాసన సభలో ప్రవేశ పెట్టి ఇక మీదట ఎటువంటి అపోహలుకాని ఎటువంటి పరిమితులు కాని ఉండకుండా ఈ తీర్మానాన్ని మొత్తం ఆమోదించాలి తరువాత ఏమి చేయాలో మనం నిర్ణయించుకోవాలి శాసన సభలో చర్చించవలసిన అవసరంలేదు. మాటలతో సౌమరస్యంతో అభ్యర్థించడం, మనకు రానప్పుడు దానిని సాధించడానికి అన్ని పార్టీలు కూర్చుని తగిన కార్యక్రమాన్ని ఆలోచించాలి. రాష్ట్ర శాసన సభ తీర్మానానికి విలువలేకపోతే, ఈ తీర్మానాన్ని గౌరవించే నాధుడు కేంద్రంలో లేకపోతే తప్పనిసరిగా ప్రత్యామ్నాయ మార్గాల విషయంలో రాజకీయ పార్టీలు, యావన్మంది ప్రజలు ఆలోచించుకోవాలి. ఈ వేళ ఉక్కు విషయంలో చాలా మంది చెబుతున్నారు. మొన్ననే ప్లానింగ్ కమిషన్ లోను పై స్థాయిలోను చర్చలు జరిగాయి. ఒక వార్త వచ్చినది. నేను దానిని Financial Express లో చూచాను. చదివితే విషయం అర్థం అవుతుంది. దానినికూడా గమనించాలని కోరుతున్నాను. 27 వ తారీఖు Financial Expr-ss లో ఇది వచ్చింది.

"Another disturbing development regarding Southtern steel plants is that during the discussion in the Planning Commission on the target for the fourth plan, it has been decided to scale it down from 11.7 million tons to 10 million tons. Correspondingly, the capacity target will also come down from 14 3 million tons to a little over 13 million tons. This reduction in the steel target will completely rule out any new Steel Plant in the South"

అధ్యక్షా, నాలుగవ ప్రణాళికలో ఉత్పత్తి లక్ష్యాలను capacity లక్ష్యాలను scaledown చేసిన తరువాత మనం నాలగవ ప్రణాళికలో అయిదవ స్టీలుప్లాంటు

వస్తుంది అనుకోడానికి కారణాలు ఏమిటి? ఇదివరకు అనుకున్న 14 7 మిలియన్ల టన్నులు స్టీలు ప్రొడక్షన్ కావాలి అనుకుంటే మనకు స్టీలుప్లాంటు వస్తుంది అనుకోడంలో అర్థం ఉంటుంది, ప్లానింగ్ కమిషన్‌లో నిన్న కాక మొన్న జరిగిన చర్చలలో ఇందిరాగాంధిగారు మన రాష్ట్రానికి వచ్చే సమయంలో జరిగిన చర్చలలో steel target reduce చేయడం జరిగింది. ఒకసారి steel target reduce అయిన తరువాత అయిదవ స్టీలుప్లాంటుకు ని original గా అనుకున్నట్లు 6వ స్టీలుప్లాంటు కాని వస్తుంది అనుకోడానికి ఆస్కారంలేదు. అయిదవ స్టీల్ ప్లాంటు steel making stage వరకు ఆరవ స్టీలుప్లాంటును pig iron stage వరకు తీసుకువెళ్ళాలని ప్లానింగ్ కమిషన్, National Council of Applied Research వారు చెప్పారు. ఈవేళ అంతా పోయి ఎంతవరకు ప్లానింగ్ కమిషన్ అంగీకరించిందంటే దుర్గాపూర్, భిలాయి, రూర్కెలా, టాటా స్టీలుకంపెనీ, Indian Iron Steel Company వారివి expansion programme మాత్రమే అంగీకరించింది. ఆ ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాంలోనే వారు ఏదయితే స్కేల్ డౌన్ చేశారో ఆ టార్గెట్ ఎచీవ్ చేయడానికి అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి. ఇప్పుడు బొకారో ప్రాజెక్టు కొత్తగా ఏర్పడ్డదానికి చూస్తే యిదివరకు అనుకున్నదానికంటె 250 కోట్ల రూపాయలు యీ ధరలు పెరిగినందువల్ల అనేక కారణాలవల్ల పెరిగిపోయాయి దానికి రిసోర్సెస్ లేవని దానిని ఏ రూపంలో స్కేల్ డౌన్ చేయాలని ఆలోచిస్తున్నారు. నాలుగవ ప్రాజెక్టు అయిన బొకారోస్టీలుప్రాజెక్టే రాకపోతే, దానియొక్క పరిస్థితే యింతవరకు అస్తుపిస్తుగా ఉంటే యీ 5వది 6వది అని లెక్కలు వేసుకొనడం మనలను మనం మోసంచేసుకోవడమే. అయితే స్టీలు అవసరంలేదని కాదు. స్టీలు మనకు అవసరంవుంది. మన డిమాండుకు యాక్చ్యువలుగా ప్రొడ్యూసు అయేదానికి దాదాపు 20 లక్షల టన్నుల తేడా వుంది. అదేవిధముగా 4 వ ప్లాను ఎండిటంగుకు దాదాపు 5 మిలియను టన్నుల వరకు తేడా రావచ్చు. ఇవన్ని చూస్తే మొత్తంమీద మన రాష్ట్రంలో యీ అయిదవ ఉక్కు కర్మాగారం నెలకొల్పడం చాలా అవసరం. ఇది లేకుండా ఉక్కు కొరత పరిష్కరించడం సాధ్యంకాదు. మన ప్లానింగు కమిషనువారు కేంద్రప్రభుత్వంవారు ఖచ్చితంగా పెడతామనిగాని పెట్టమనిగాని కాకుండా ఆలోచిస్తామనికాకుండా వారు బయటకు ఎన్ని మాటలు చెప్పినా మనకు ఏ పరిశ్రమ అయితే రావడానికి అవకాశం ఉందని ఏ ఆధారంమీద ఆలోచిస్తున్నాం. ఉక్కు ఉత్పత్తిని సాధించుకోవాలి పెంచుకోవాలి, అసలు అచే తీసివేసిన తరువాత యిక మనం అనుకొనడానికి యిక్కడ లేదు. ఆంధ్ర ప్రభుత్వము కాని ప్రజలుగాని మన రాష్ట్రంకోసం పోరాడడమే కాదు. మన దేశానికి ఉక్కు అవసరమా లేదా? ప్లానింగు కమిషనువారు రెడ్యూసుచేస్తున్న టార్గెట్సు, మనదేశం యీ ఉక్కు విషయంలో స్వయంసమృద్ధి సాధించడానికి సరిపోతుందా సరిపోదా? అందువల్ల యిది ఒక జాతీయఅంశము. దీనిమీద అందరు చర్చలు జరుపవలసిన అవసరం ఉంది. నాలుగవ ప్రణాళిక రూపురేఖలు ఎట్లా ఉంటాయి అనేది, దానిలో ఉక్కు పొజిషను పటిష్ఠంగా ఉంటుందనేది ప్రధానమైనది. అందుకనే ఉక్కు టార్గెటును నాలుగవ ప్రణాళికలో తగ్గించకుండా ఉండడానికి ఆలో

చించాలి. అది కావాలని అనుకున్నప్పుడు యీ ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాంస్ తోనే అది సాధ్యంకాదు. బొకారో నాలుగవ ప్రణాళి చివరకు 1.7 మిలియను టన్ను యేర్పడినప్పుడు యింకా డిమాండుకు సప్లయికు యెంత గాప్ ఉంటుంది. అందులో నాలుగవ ప్లాను ఎండింగుకు మనయొక్క ఈ ఫ్యాక్టరీ రాదు. ప్రతి స్టీలు ఫ్యాక్టరీకి కూడా దాదాపు అయిదారు సంవత్సరాలు జెస్టేషను పిరియడు వుంటుంది. నాలుగవ ప్రణాళిలో ఒక సంవత్సరం అయిపోతూనే వుంది రెండవ సంవత్సరమో మూడవ సంవత్సరమో అమలు పెడితే అది పూర్తయే నాటికి 5వ ప్రణాళిక మధ్య నాటికి స్టీలుమేకింగు స్టేజి వస్తే అప్పటికికూడా పూర్తి ఖర్చు కాకపోతే మనయొక్క టార్గెట్టు 2 మిలియను టన్నులు దాకా చేరాలన్నా అల్టిమేటు కెపాసిటీ 4 మిలియను టన్నులదాకా చేరాలన్నా 10 సంవత్సరాలకాలం పూర్తయేది ప్రభుత్వం యేదో రెండుమూడు సంవత్సరాలలో 4వ ప్లాను ఎండింగుకు వచ్చేదికాదు యాక్ట్యుయల్‌గా నాలుగవ ప్లానులో యీ పరిశ్రమ కావాలని అంటున్నామంటే యాక్ట్యుయలు బెనిఫిట్సు అయిదవ ప్లాను పిరియడులో అనుభవిస్తాము. 5వ ప్లాను కోసము యిప్పటినుంచి ప్లాను చేసుకోకపోతే తప్పనిసరిగా మనదేశం యివ్వాళ ఆహారం కోసం యితర అవసరముల కోసం విదేశీ మారకం కోసం ఎంత అవస్థ పడుతున్నామో రేపు ఉక్కు కోసం అదేరకంగా అవస్థపడవలసివస్తుంది. ఇప్పటికి ఏదయితే అభివృద్ధి చెందుతున్నాము. ఉక్కువిషయంలో అనుకుంటున్నామో ఒకదాని తరువాత టార్గెటు విఫలం అయిన తరువాత టార్గెట్సును మనమే కావాలని తగ్గించుకున్న తరువాత మన పరిస్థితి చాలా దారుణంగా తయారవుతుంది. స్వయంపోషకత్వాన్ని సెల్ఫ్ రిలయన్సును సాధించుకొనవలసినప్పుడు, యికనమీకి కీలకం అయిన ఉక్కులాంటిది, నూనిలాంటివాటిలో యితర దేశాల మీద అధారపడవలసిన దుర్గతికి యివ్వాళ మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కారకులవుతారు. అందువల్ల ఇందిరా గాంధిగారు 3 ప్రాజెక్టులు కట్టాలి, చిన్నచిన్నవి కట్టాలి అని ఆలోచిస్తున్నారంటే అది ఆర్థిక శాస్త్రి దృక్పధంతోగాని మన దేశాన్ని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే దృక్పధంతోగాని ఆలోచించడంలేదు తమ సిరకుచిత అవసరాలకోసం మాత్రమే దానిని ఆ రకంగా ఆలోచిస్తున్నారు. అసలు యీ మూడు చిన్న చిన్నవి పెట్టడమా అనేమాట పూర్తి అనుమానం. ఏవం నిర్లక్ష్యం చేసినట్లయితే ఆ విధముగా పెట్టడము ఇది పాలిటిక్సు తప్ప ఎకనమిక్సు మాత్రంకాదు. ఇవ్వాళ్ల కేంద్ర ప్రభుత్వం చేసిన డివాల్యుయేషనువల్ల యీ స్టీలు పరిశ్రమలో పెట్టవలసిన ఖర్చు యిదివరకు సుమారు 1200 కోట్లు రూపాయలు ఉంటున్నది.. 450 కోట్ల రూపాయలు అదనంగా పెరిగిందంటున్నారు. డివాల్యుయేషను రాజకీయ కారణాల వల్లనే అమెరికా ఒత్తిడివల్లనే అమెరికా అప్పులకోసమని చేశారని నిన్నటి నుంచి చర్చలలో వింటూనేవున్నాం. ఒక రాజకీయ కారణాలకోసం, అమెరికాతో సంబంధాలు మెరుగుచేసుకొనడానికి అమెరికా అప్పులను భారతదేశానికి సంపాదించుకొనడానికి వారి షరతులను అంగీకరించి డివాల్యుయేషనుచేసారు ఇక్కడ మన శాస్త్రాలతో తమయొక్క పరిస్థితిని గ్రూపుల పరిస్థితిని తమచేతిలో రాష్ట్రాలను

ఉంచి ముక్క ముక్క యిస్తాం అని పంచడానికి బెల్లంకాదు, ఫలహారంకాదు. అందువల్ల యీ ఫలహారాల పంపక కార్యక్రమాలను వదిలిపెట్టి, నిపుణుల సంఘం, రాష్ట్ర ప్రజలకు కేంద్రప్రభుత్వ నాయకులు యింప్లయిడుగా చెప్పిన దానిని లాల్ బహదూర్ శాస్త్రిగారు పరోక్షంగా చెప్పిన దానిని దృష్టిలో పెట్టుకున్నా యివ్వాళ యిది రావాలి. కాని నాలుగవ ప్రణాళికా కాలంలో ఉక్కు టార్గెట్సు స్కేల్ డౌన్ చేసిన దానిని సాధించడానికి 450 కోట్లు అదనంగా ఔతాయని అనుమానంగావుంటే యిది 16-1700 కోట్లు ఖర్చుపెట్టడానికి డబ్బు ఎక్కడవుందని సమస్యవస్తే, యిదివరకు 21 వేల కోట్ల రూపాయులు 4వ ప్రణాళిక వేసుకున్నాము. ఆ ప్రణాళిక సాధించడానికి డబ్బులేదు, దానిని తగ్గించాలని ఆలోచన జరుగుతూవుంటే మనకు యిది యెలావస్తుంది దీనికి విదేశమారకం యెట్లావస్తుంది, నాకు మాత్రం స్పష్టంగా తెలియదు. దీనికి ఆంగ్లో అమెరికన్ కన్సార్టియంవారు యెంత విదేశీమారకం సహాయంచేస్తారో నాకు తెలియదు. కాని వాస్తవం చెప్పాలంటే మన దేశంయొక్క కాళ్లమీద నిలబడాలంటే విదేశ మారకం అక్కరలేదు అని నా అభిప్రాయము. బహుశా యివ్వాళ చాలమంది చెబుతున్నారు కోకింగ్ కోలు కావాలి, దిగుమతి చేసుకోవాలంటున్నారు. తెలివి తేటలుంటే మన యింజనీర్ను నిపుణులు చెప్పినదానినిబట్టి కోకింగ్ కోల్ కూడా మన దేశంలో అనేక రకాల సైంటిఫిక్ పద్ధతులద్వారా సాధించుకోవచ్చు. అందువల్ల దానిని సంపాదించుకొనడానికి మన టెక్నికలు నోహౌ ఉంది. రాంచీ హెవీ ఇంజనీరింగు కర్మాగారంలో దీనికి కావలసిన యంత్ర కర్మాగారాలను తయారుచేసుకొనడానికి అవకాశం ఉంది. చాలవరకు బొకారోకే యేర్పడుతుంది చాలవరకు మనదేశంలో తయారుచేసుకోవచ్చు. మన దేశంలో టెక్నికలు నోహౌ అదేవిధముగా యంత్రాలు చేయగలగడానికి కర్మాగారాలు యివన్నీ ఉన్నప్పుడు కెపాసిటీ కొంతవరకు ఐడిల్ గా ఉండవలసివుంటుంది అవసరం వున్నప్పుడు. ఎందుకంటే మిగతా ప్రాజెక్టులలో బొకారోగాని, భిలాయ్ గాని రూర్కెలా ఎక్స్పాన్షన్ గాని దుర్గాపూర్ ఎక్స్పాన్షన్ గాని వీటన్నిటికి విదేశమారకం సహాయం కొంతవుంది. అందువల్ల విశాఖపట్టణం ఫ్యాక్టరీకి విదేశీమారకం లేకుండానే మన దేశంయొక్క సహజ సంపదతోనే మన దేశంలో తయారైన యంత్ర కర్మాగారాలతోనే సాధించుకోవచ్చు. అయితే దీనికి డబ్బు ఎక్కడిదంటే నిన్న నాగిరెడ్డిగారుచెప్పారు మనదేశంలో నే మనదేశంయొక్క కరెన్సీ మనదగ్గరలేదు. ఇదివరకు కృష్ణమీనన్ గారు చెప్పారు. మన ప్రతి 5 రూపాయలలోనూ 3 రూపాయలు అమెరికా చేతులలో వుంది అది అందరికి తెలుసును. ఫారిన్ ఎక్స్చేంజి చేతులలో లేకపోయినా మనయొక్క డబ్బు మనం అచ్చువేసిన కరెన్సీ మన చేతులలో లేకుండాపోయింది. అందువల్ల యీ పరిస్థితులలో వారు అనుకుంటే ఆ 1700 కోట్ల రూపాయలు స్టీలు పరిశ్రమకుగాను 21 వేలు యివ్వాళ నిన్న మొన్న 25 వేల కోట్లు అంటున్నారు. ఈ నాలుగవ ప్రణాళికకు యివన్నీ పెట్టడానికి వారి దగ్గర ఉందా లేదా. నిజంగా డబ్బు లేకపోతే, ఇతర దేశాలమీద ఆధారపడే కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ ప్రభుత్వం యితర దేశాలకు మన విధానాలను అమ్మే కార్యక్రమం మానుకుని ప్రతిపక్షాలను సంప్రదిస్తే, డబ్బువచ్చే మార్గాలను చూపుతాము. ఒకవేళ

ఆ మార్గాన్ని ఎన్నుకోక యింటర్నల్ రిసోర్సెస్ అభివృద్ధిచేయడానికి యిదివరకు తెలిసిన అనేక మార్గాలను వదులుకుని విదేశమారకంకావాలి, మనదేశంలో రిసోర్సెస్ లేవనిచెప్పే మాటలను ఎవరూ నమ్మడానికి సిద్ధంగాలేరు. రిసోర్సెస్ ఉన్నాయి, మొబిలైజు చేసుకొనడానికి చేతకావాలి. ఎక్కడైతేవున్నాయో పట్టుకోవాలి. అది బ్లాక్‌మనీ రూపంలోగాని కోటీశ్వరుల దగ్గరనున్న విదేశీ యజమానుల లాభాల రూపంగా యేదైతే తీసుకుని పోతున్నారో ఆ రూపంలో వున్నా, యింపోర్ట్, ఎక్స్‌పోర్ట్ ట్రేడు రూపంలో వారు కాచేస్తున్నదయినా బేంకర్ల దగ్గరవున్నా, యే రూపంలో ఉన్నప్పటికీ వాటిని పైకి తీసుకు రావాలి ఇండైరెక్టు టాక్సెస్‌వల్ల కాదు, ప్రజల జేబులోంచి కాదు, కడుపు మాడే ప్రజల నోరుకొట్టి సంపాదించడం కాదు డబ్బున్నవారి దగ్గర మంచి రిసోర్సెస్‌ను తీయడం చేతనైతే తప్పనిసరిగా సాధ్యం అవుతుంది. కాని మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ముఖ్యమంత్రిగారు ఇందాక చెప్పారు. మన రాష్ట్రము ఇండియా మొత్తముతో సమానముగా అభివృద్ధి కాకపోయినా, imbalance అనేది నివారణ చేయలేకపోయినా నిలుపుదల చేయడానికయినా 1500 కోట్లు కేంద్ర ప్రభుత్వము మన దగ్గర ఖర్చుపెట్టాలి. మన ప్లాను 1500 కోట్లు వుండాలి. అందులో కేంద్ర ప్రభుత్వము కనీసము 7, 8 వందలకోట్లు సెంట్రల్ ప్రాజెక్టులో ఖర్చుపెట్టాలి. అది ఏ రూపములో ఖర్చుపెడతారనేది నాగార్జునసాగర్‌కు ఖర్చుపెడతారా? పోచంపాడు ప్రాజెక్టుకు ఖర్చుపెడతారా? శ్రీశైలం ప్రాజెక్టుకు ఖర్చుపెడతారా. స్టీలు ప్లాంటుకు ఖర్చు పెడతారా, power projects పైన ఖర్చుపెడతారా అనేది తరువాత చూసుకోవచ్చు. అసలు ఖర్చు పెడతారా అని నేను అడుగుతున్నాను. ఇటువంటి భ్రమలను రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఎన్నోసార్లు కల్పించినది. 3 ప్రణాళికలలో పరిశ్రమలకు 80 కోట్లో, 88 కోట్లో ఖర్చుపెట్టారు. వారు ఎంత ఖర్చు పెట్టినా ఏ 200 కోట్లకంటె మించదు. కాని 4 వ ప్లానులో 800 కోట్ల రూపాయలు సెంట్రల్ ప్రాజెక్టులలో ఖర్చుపెడతారని మనము అనుకోడానికి ఆధారాలు ఎక్కడున్నవి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. Steel Factory పెట్టినా ఏ 2, 3 వందల కోట్లకో పోవచ్చు కాని నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయములో commitment లేదు. పోచంపాడు విషయములో commitment లేదు. శ్రీశైలం విషయములో commitment లేదు. చిన్నతరహా పరిశ్రమలలో ఎంత ఖర్చు పెట్టినా 15, 20 కోట్లకంటె ఎక్కువ ఖర్చుపెట్టలేరు. మన రాష్ట్రములో సెంట్రల్ ప్రాజెక్టుల క్రింద 7, 8 వందల కోట్లు ఖర్చుపెట్టాలని మనము అడిగితే కేంద్ర ప్రభుత్వము వారినుంచి హామీ సంపాదించలేకపోతే పరిస్థితులు ఎంత దారుణముగా వుంటాయో మనకు తెలుసు. మన జాతీయ ఆదాయానికి మన per capital income కి చాలా వ్యత్యాసము వుంది. 34 పాయింట్లో, 39 పాయింట్లో వ్యత్యాసం అన్నారు. ఇది 60 పాయింట్ల వరకు పెరిగి పోతుంది. 4 వ ప్రణాళిక చివరనాటికి ఈ per capita in come gap పెరిగేందుకు కావడానికి వీలు వుంది. ఈ ఉన్న స్థాయిలోనే నిలబడాలి అంటే ఈ 34, 39 పాయింట్ల పైన నిలబడాలంటే కేంద్ర ప్రభుత్వము 7,800 కోట్లు ఇక్కడ ఖర్చు

వాట్టాలి మన దేశములో అనేకరకాల సమస్యలు ఏర్పడినమాట వాస్తవము. ఈ సమస్యలలో నూటికి నూరుపాళ్లు కాంగ్రెసు ప్రభుత్వము కావాలని సృష్టించిన సమస్యలే చాల ఎక్కువ. అందులోను ఇందిరాగాంధిగారు వచ్చిన తరువాత వాటిని ఇబ్బడి ముబ్బడిగా పెద్దచేస్తున్నారు. ఒక పిచ్చిపని తరువాత మరొక పిచ్చిపని చేస్తున్నారు. దేశానికి నష్టమువచ్చే పనులు చేస్తున్నారు. ఈమధ్య పత్రికలలో చూశాను. ఒక పెద్దమనిషి ఇందిరాగాంధిచేసే పనులగురించి వ్రాశారు. ఈమెకు ధైర్యమువుంది గొప్ప గొప్ప నిర్ణయాలు చేయగలదు ఇవన్నీ వున్నవని ఋజువైనది అన్నారు కాని ఒక్కటే ఋజువు కాలేదు తల కాయ వుందా లేదా అనేది ఋజువు కాలేదు అన్నారు. ఇంగ్లీషులో sense of judgement అన్నారు. నాకు తెలుగులో అంతే అర్థమైనది. తలకాయ వుందా లేదా అనేది ఋజువు కావాలని అన్నారు. ఆ పెద్దమనిషి పేరు అందరికి తెలుసు. ఆయన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అధిపతి అయిన ఫ్రాంక్ మొరేస్. ఫ్రాంక్ మొరేస్‌కి అనుమానము వుంటే, మాకుమాత్రము అనుమానము లేదు. ఆమెకు తలకాయ కూడ లేదని మాకు పూర్తి నమ్మకము ఏర్పడింది. ఈ ధైర్యము, determination మన దేశాన్ని అధోగతిపాలు చేయడానికి తప్పు ముందుకు తీసుకుని పోవడానికి ఉపయోగపడతు. అటువంటి ఆమె విషయములో ముఖ్యమంత్రిగారు చాల సౌమ్యంగా—ఆమె ఇక్కడకు వచ్చినపుడు ఆమెకు ఇచ్చిన విందులుగాని, వినోద కార్యక్రమాలుగాని, మర్యాద కాని, బహిరంగ సమావేశాలుగాని, అందులో devaluation చేసివచ్చిన తరువాత ఆర్థిక వ్యవస్థ విషయములో ఎటువంటి Commitment లేకుండా, నాగార్జున సాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా తీసు కోవాలని కోరుతున్నా ఏ హామీ లేకుండా ఆమె ఇక్కడకు వచ్చినప్పుడు వారికి మర్యాదలు చేయడము జరిగింది. ఈ ప్రాజెక్టులు, ఈ steel plant మనకు వస్తాయా లేదా అనే అనుమానాన్ని వెల్లడిస్తున్నారు అంటే ప్రస్తుతము అను మానాలు వెల్లడించే దశలో లేదు. సరిగా నిర్ధారణ కావలసిన దశలో వుంది. కేంద్ర ప్రభుత్వము తనమాట తానుగా ఒక్క పరిశ్రమను ఇవ్వదలచుకోలేదు. ఈనాటి శాసనసభ తీర్మానానికి ఒక గడువు పెట్టాలని నా ఉద్దేశ్యము ముఖ్య మంత్రిగారు, కాంగ్రెసు సభ్యులు అంగీకరిస్తే ఒక సవరణను ఏకగ్రీవముగా pass చేయడం మంచిది. కేంద్ర ప్రభుత్వానికి ఒక ultimatum ఈ తీర్మానము ద్వారా ఇవ్వాలి. ఒక నెలరోజులలోగా ఆంగ్లో—అమెరికన్ కన్సార్టియమ్ చెప్పిన ప్రకారం విశాఖలో steel plant పెడతామని కేంద్ర ప్రభుత్వము బహిరంగ ప్రకటన చేయకపోతే మేము ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకొంటాము ఈ శాసనసభలోని అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవముగా తీర్మానము pass చేయాలి. ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయము ఒకటి వుంది ఏదైన చేసేవారు గొప్పగా మాట్లాడరు, బెదిరించరు అని. ఆ అర్థములో అయితేనే మేము అంగీక రిస్తాము. రాష్ట్రములో వున్న ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవడానికి మీరు సిద్ధముగావుంటే ఇక్కడ పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేయవలసిన అవసరమే లేదు కాని మన ముఖ్యులు. సరియైన

విజ్ఞానాన్ని, సరియైన అభిప్రాయాలను, సరియైన నాయకత్వాన్ని ఇవ్వాలి అన్నట్లయితే ఇవాళ శాసనసభ అటువంటి సవరణను అంగీకరించడము అవసరము. ఈ steel plant ఒక్కటేకాదు, మనకు అన్యాయాలు జరిగినవి అందుచేత అవసరము అటువంటి తీర్మానాలు కూడ చేయాలి. నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజక్టులను 4వ ప్రణాళికలో ప్రానుకొన్నాము కేంద్ర ప్రభుత్వానికి కేటాయించబడినవని పీటన్నింటి విషయములో మన అసెంబ్లీవైపు నుంచి ఏకగ్రీవముగా ఒక అల్టిమేటమ్ ఇవ్వాలి. మీరు కూడ మీ బలాన్ని ముఖ్యమంత్రిగారికి శాసన సభకు వెల్లడించాలని కోరుతూ ఈ అభిప్రాయాన్ని serious గా ఆలోచించాలని కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి.— అధ్యక్షా, ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణము గురించి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ఉక్కు ఫ్యాక్టరీ విశాఖపట్టణములో నెలకొల్పే పరిస్థితి లేదని అనుమానం ఆందోళన సర్వత్రా వ్యాపించి వుంది. ఈ అలజడికి, అనుమానానికి పూర్తి అయిన అవకాశము కలిగినది. ఆంధ్ర ప్రజలు ఒక మాదిరి ఉద్రేకముతో, ఆవేశముతో నిండి వున్నారు అని చెప్పుకోవలసి వుంటుంది. ఇది రాజకీయ పక్షాల విభేదాలకు సంబంధించని విషయము ఇది ఆంధ్రజాతి భవితవ్యానికి సంబంధించిన విషయము. ఈ కోరిక సాధించే దానికి, పూర్తి ప్రయత్నము చేయడానికి అందరూ సంసిద్ధముగా వున్నారనేది స్పష్టమైన విషయము. ఆంగ్లో–అమెరికన్ కన్సార్టియన్ వారు ఒక మాట చెప్పారు. It would be a l to i iss the opportı anıty to l av the Steel pl nt on a d ep water sı e ఈ steel plant విశాఖ పట్టణములోలో పెట్టకపోతే పొరపాటు అవుతుందని వారు ఊహించి చెప్పారు. ఒక coution క్రింద ఒక warning క్రింద చెప్పడము జరిగింది. అంతటి ప్రమాదము కలుగుతుందేమో, అటువంటివిపత్తు సంభవిస్తుందేమో అనే అనుమానము ఈనాడు కల్గుతోంది ఈరోజున మనము కోరుతున్న కోరిక గొంతెమ్మ కోరికగా తీసుకోవలసిన అవసరము లేదు, ఇదివరకు రూర్కెలాలో భిలాయ్‌లో దుర్గాపూర్‌లో బొకారోలో ఈ plant పెడితే మనకు కావాలని అడగలేదు. విశాఖపట్టణంలో పెడతామని స్పష్టమైన ప్రకటన చేయటం జరిగింది వెనక్కు వెడితే ఎందుకు వెడుతున్నారని మాత్రమే మనం అడుగుతున్నాము. విశాఖపట్టణంలో పెడతాము అని సుబ్రహ్మణ్యంగారు చెప్పిన అనేక ఉపన్యాస భాగాలను ముఖ్యమంత్రిగారు చదవటం జరిగింది. దానితో ఆంగ్లో-అమెరికన్ కన్‌సార్టియం స్పష్టమైన నిర్ణయం చేసిన తరువాత ఇంకా వెనుకకు వెడుతుంటే ఎందుకు వెడతారని అడుగుతున్నాము. ముందు విశాఖపట్టణం అని, తరువాత సౌత్‌లో పెడతామని అంటున్నారు సౌత్‌లో జరుగుతున్న పని ఏమిటి? ముక్కలు చేసి మూడు ప్రాంతాలకు పంచిపెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నది. దానివల్ల జరగబోయేది ఏమిటి? దక్షిణాదిన వున్న రాష్ట్రాలలో వ్యత్యాసాలు పెంచి, విభేధాలు పెంచి తగాదాలు పెట్టుకొట్టటానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదా అని అనుమానం కలుగుతున్నది. నేను

ఇంటిగ్రేషన్ కావాలని కోరుతున్న రోజుల్లో దక్షిణాదిలో వున్న రాష్ట్రాలలో అంతఃకలహాలు, కల్లోలాలకు కారణం అవుతున్న నిర్ణయం ఎంతవరకు సబబు అని మనం ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది ఒకే ఒక రీజియన్‌లో ఇంతవరకు నెలకొల్పిన ఫ్యాక్టరీస్ వున్నాయి ప్లాంట్స్ వున్నాయి ఈసారి ఒక రీజియన్ అని కాదు. అది డిఫెన్స్ స్ట్రాటజి బట్టి చూసినా సరైనది కాదు డిస్పర్సరి ఆఫ్ ఇండస్ట్రీస్ కావాలి. దక్షిణాదికి ఈ పరిశ్రమ పోవాలి ఇది కేంద్ర ప్రభుత్వం తాలూకు నిర్ణయమయి వుంది ఈ నిర్ణయాన్ని ఎందుకు పాటించటంలేదు? ఏ సుబ్రహ్మణ్యంగారైతే విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలి అని చెప్పారో దురదృష్టవశాత్తూ అదే సుబ్రహ్మణ్యంగారు ఈ సారి ఉక్కు ఫ్యాక్టరీని మూడు ముక్కలుచేసి మూడు ప్రాంతాలకు పంచవలసిన పూచి ఆయన తీసుకొన్నారు. ఇది చాలా డెలికేట్ అయిన విషయం. కాంప్లికేట్ అయిన విషయం. విశాఖపట్టణంలో పెట్టాలనేది నిర్దుష్టమైన నిర్ణయం ఒక నాటిది. ముక్కలు చేయాలనే నిర్ణయం ఈ నాటిది. ఈ రెండూ కలిసి ఆయన పరంగా జరుగుతున్నప్పుడు దీని వ్యతిరేకానికి కారణం అవుతున్నదని నేను మనవిచేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. సుబ్రహ్మణ్యంగారు స్పష్టంగా చెప్పినప్పుడు దానికి ప్రత్యేకించి ఎక్స్‌పర్ట్సు ఒపినియన్ అవసరం లేదు. ఎక్స్‌పర్ట్సు బాడి కావాలని చెప్పారు. ఎక్స్‌పర్ట్సుబాడి కూడా విశాఖపట్టణానికి అనుకూలతగా చెప్పారు. అది కేంద్ర ప్రభుత్వానికి పనికిరాలేదు. ఇంటర్‌డిపార్టుమెంటల్‌లో స్క్రూటిని కావాలన్నారు. అది అయినది. చాలదు అన్నారు. తిరిగి ప్లానింగు కమీషన్ వివిధ శాఖలు చర్చించాలి అన్నారు. అది కూడా జరిగింది దీనికి కాబినెట్ సబ్ కమిటి వేయాలి అన్నారు. సబ్ కమిటి ఆలోచిస్తున్నది. ఎందుకు ఈ విధంగా జరుగుతున్నది? జాప్యానికి కారణం ఏమిటి? కేంద్రప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వంపై శీతకన్ను వేసి మనకు రావలసిన ప్రాజెక్టుకు ఆటంకం కలుగచేస్తున్నదా అనే అనుమానం సర్వత్రా కలుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఒక్కొక్క మంత్రి వచ్చినప్పుడల్లా ఒక్కొక్క విధానం కేంద్రప్రభుత్వం పాటిస్తే అది సరైన విధానం కాదు. ఒకసారి ఓర్ వున్న ప్రాంతంలో పరిశ్రమ పెట్టాలనే అభిప్రాయం వుంటే, ఇంకోప్పుడు సముద్ర ప్రాంతాంలో పరిశ్రమ పెట్టాలనుకొంటే ఇంకోప్పుడు పెద్ద ఫ్యాక్టరీ పనికిరాదు, చిన్న ఫ్యాక్టరీలు కావాలనుకొంటే ఇంకోసారి స్టీల్ ప్లాంట్ టార్గెట్ పెరిగింది, అధి తగ్గిస్తే సరిపోతుంది అనుకొంటే ఒక స్థిరమైన నిర్ణయం కేంద్రప్రభుత్వానికి లేదని, ఒక దృఢమైన కార్యక్రమం కేంద్రప్రభుత్వానికి లేదని మనం అనుకోవలసిన పరిస్థితి వుందనికూడా నేను మనవిచేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ముందు జరిగిన విషయం ఏమిటి? ఎక్కడ స్టీల్ ప్లాంట్ పెట్టాలనేది స్థల నిర్ణయం చేయవలసిన అవసరంవుంది. స్థలనిర్ణయం చేయాలనుకొన్నప్పుడు ఇప్పుడు జరుగుతున్న విషయం ఏమిటి? స్థలనిర్ణయం జరుగుతున్నప్పుడు అసలు ప్లాంట్ పెట్టాలా వద్దా అనేఆలోచన జరుగుతున్నది. ప్లాంట్ సైజ్ తగ్గించాలా అక్కరలేదా అనే నిర్ణయం జరగలేదు. ప్లాంటు పెట్టటానికి డబ్బు వున్నదా లేదా అనే విషయం జరుగుతున్నది. బండి వెనుక గుర్రం కడుతున్న పరిస్థితి జరుగుతున్నది. నాల్గవ ప్రణాళికలో అయితేనే

స్టీల్ ప్లాంట్ పెట్టాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఆ నిర్ణయం తీసుకోవటం బట్టి, అది ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కాబట్టి స్థల నిర్ణయం కావాలనే నిర్ణయం చేసుకోవటం మొదటినుండి చేస్తున్నపని. దానికి పూర్వం వచ్చిన నిర్ణయాన్ని తిరగతోడి ప్లాంటు పెట్టాలా అక్కరలేదా అనే ఆలోచనకు ఎందుకు రావలసివచ్చింది? వారు ఆరు ప్రాంతాలను సూచించారు. వీటన్నిటికి వేరియస్ క్రైటీరియా తీసుకొన్నారు దీనికి ఫలానా అవకాశాలు వున్న ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని రెండు ప్రాంతాలను నిర్ణయం చేయండి అన్నారు. అవన్నీ విచారణ చేయటం జరిగింది. ఇప్పుడు అటువంటి విచారణ అవసరంలేదు. ఆ మెటీరియల్‌తో నిమిత్తం లేదు. అటువంటి క్రైటీరియా అనవసరం. అన్ని ప్రాంతాలకు పని చేస్తున్నాము అన్నారు. ఏ పని ఇంతవరకు చేశారు ఆ పనిని రివర్స్ చేస్తున్నారు. మళ్లీ బైలుదేరిన దారినే వెనక్కు వస్తున్నారు. ముందు చూపుపోయి వెనకచూపు వస్తున్నది కేంద్ర ప్రభుత్వానికి పురోగమనంపోయి తిరోగమనం వస్తున్నది కేంద్ర ప్రభుత్వానికి. వున్నతమైన టార్గెట్స్‌కు వెనక్కుపోయి కుంచించుకుపోయే పరిస్థితి పర్నడుతున్నది. అందుకొరకే నా అభ్యంతరము. దీనిలో ఒక ప్రధానమైన విషయం వుంది. ఈ మధ్య స్టీల్ మినిస్ట్రీవారు వారికి కావలసిన ఔట్‌లె గురించి ఇదివరకు అనుకొన్నదానికంటె ఇప్పుడు తగ్గించారా అంటే తగ్గించలేదు. పైగా ఇది వరకు కంటె ఇప్పుడు పెంచారు.

"It req ıres an outlay of Rs. 1^61 crores–about R^. 311 crores moıe th n whıt was o ıgina'ly allocated. The pr gramm^ as drawn up by the Iron & Stee' Minist'y req ıres an out ay of Rs 1261 crcres" ముందు అనుకొన్న దానికన్న హెచ్చు ఔట్‌లె కావాలంటున్నారు. ఔట్‌లె పెరుగుతుందికాని స్టీల్ ప్లాంట్ మాత్రం హుళక్కి అవుతుంది దానికి కారణం ఏమిటంటే రెండు స్టీల్ ప్లాంట్స్ నాల్గవ ప్రణాళికలో పెడతా మంటున్నారు. ఇప్పుడు రెండు లేవు, ఒకటి అయినా వస్తుందా అని అనిపిస్తున్న పరిస్థితి. కావలసిన మొత్తానికి అదనమైన మొత్తాన్ని ఔట్‌లె మీరు వుంచుకొని ఇంకా తగ్గించవలసిన అవసరం ఏమివచ్చింది? తగ్గించటానికి వున్న కారణం వున్న ఎగ్జిస్టింగ్ ప్లాంట్సును ఎక్స్‌పాండ్ చేస్తున్నారు. ఆ కార్యక్రమం వుంది. ఒకప్రక్క స్టీల్ ప్లాంటును ముక్కలు చేయాలనే అభిప్రాయం వచ్చినప్పుడు ఆంధ్రరాష్ట్రం తాలూకు గుండెను కలచివేస్తున్నప్పుడు — హెవి ఎలక్ట్రికల్ ప్లాంటు వచ్చినప్పుడు దానిని ముక్కలుచేశారు. చెక్కలు చేశారు. రెండు ప్రాంతాలకు విసరివేశారు. పంచివేశారు. అదే పరిస్థితి వస్తుందనే భయం ఇక్కడ కలుగుతున్నది. ఇక్కడ జరగబోతున్న పని ఏమిటి? అదే పని జరగబోతున్నది. దానిని విభజన చేయటం కేంద్రప్రభుత్వం తాలూకు విధానమని మనకు తేలిపోతున్నది. ఇదివరకు ఒక మిలియన్ టన్ ప్రొడక్షన్‌వున్న భిలాయ్ ప్లాంటును రెండున్నర మిలియన్ టన్స్ చేయాలని, మూడున్నర మిలియన్ టన్స్ చేయాలని, నాల్గవ ప్రణాళిక అంతానికి నాలుగున్నర మిలియన్ టన్నులు చేయాలని కేంద్రప్రభుత్వం తాలూకు అభిప్రాయం. యాత్కేతా ఒక

మిలియన్ టన్ నుండి 1.8 మిలియన్ టన్స్ చేసి ఆఖరుకు రెండున్నర మిలియన్ టన్స్ వరకు పెంచాలని కేంద్రప్రభుత్వం యొక్క నిర్ణయం. దుర్గాపూర్ ప్రొడక్షన్‌ను డెవలప్ చేయాలనే అభిప్రాయంవుంది బొకారో ఇన్వెస్ట్‌మెంటు పెరుగుతున్నది. ఒక ప్రక్కనుండివున్న ప్లాంట్సును ఎక్స్‌పాండ్ చేయాలనే కార్యక్రమం ఏమిటి? మరోప్రక్క స్మాల్ ప్లాంటును పెట్టాలని, సైజ్ తగ్గించాలనే అభిప్రాయం ఏమిటి? అది సరైన విధానం అవుతుందా? సరైన దృక్పథం అవుతుందా ? వున్న ప్లాంట్స్‌ను మరింత పెంచాలనే నిర్ణయంతో అనుకొన్న ప్లాంట్స్ సైజ్ తగ్గించాలనే నిర్ణయం సబబైనదా ? ఇది కేంద్రప్రభుత్వం ఆలోచించవలసిన విషయం ఏ విధంగానూ సమర్థనీయంకాని విధానాన్ని మనం ఎదుర్కొంటున్నాము. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంలో ప్రధానమైన విషయం వుంది పరిశ్రమ తాలూకా సైజ్ తగ్గిపోతే స్కేల్ ఆఫ్ ఎకానిమి తగ్గిపోతుంది. ఉక్కు తాలూకూ ఖరీదు చాలా విపరీతంగా పెరిగిపోయింది. ఒక టన్ను ఉక్కు టిస్కోలో రూ. 272 రూపాయల వరకు వుంటే రూర్కేలాలో 240 రూపాయలు వుంటే అదే అనేక ప్రాంతాలలో అత్యధిక ధర వుంది; ఇంటర్నేషనల్ మార్కెట్‌తో చూసినప్పుడు. భారతదేశంలో తయారవుతున్న ఉక్కుధర ఇక్కడే విపరీతంగా పెరిగింది. భారతదేశం నుండి ఓర్ తీసుకువెళ్లి జపాన్ దేశం భారత దేశంకన్నా తక్కువ ధరకు ఉత్పత్తి చేస్తున్న పరిస్థితి కనుపిస్తున్నదనికూడా నేను అనుకొంటున్నాను.

కేంద్ర ప్రభుత్వం 1965 సంవత్సరంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు పెరుగుతున్న ధరలను తగ్గించడానికే ఆ పని చేశారు. ఫ్యాక్టరీయొక్క సైజు తగ్గినట్లైతే ధరలు ఎలా తగ్గుతాయి. ఉత్పత్తితగ్గి ధరలు విపరీతంగా పెరుగుతాయి. దానివల్ల కేంద్ర ప్రభుత్వం అనుకొన్న సత్ఫలితాలురావు Big industryకి, Small industryకి చాలా తేడావుంది. అందుచేతనే పెద్ద ప్రాజెక్టులు స్థాపించాలని నిర్ణయం చేయడం జరిగింది. అటువంటి పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్‌కు తగ్గిస్తామని అనడంలో న్యాయం ఉన్నదా ? తగ్గిస్తామని అనడం తప్పుడు విధానం. డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అంటున్నారు. మూడు ఫ్యాక్టరీల క్రింద ముక్కలుచేస్తే ఎంత ఖర్చు అవుతుంది ? ఈ మూడింటికి సరిపోయే డబ్బుతో ఒక ఫ్యాక్టరీని పెట్టకూడదా ? మొదట మేము ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంటు కావాలని అంటున్నాము. ఎప్పుడుఅయినా కేంద్ర ప్రభుత్వం లేదని చెప్పిందా ? అలాగే ప్లానింగు కమిషన్ చెప్పిందా ? 1.83 లక్షల టన్నులకు తగ్గించి ఒక ఫ్యాక్టరీ పెట్టాలని దానికి అనుకూల స్థలాన్ని చూపించాలని చెప్పారు. దానికి కారణం ఏమిటి? ఇప్పుడు డబ్బులేదని అంటున్నారు. అది వేరేవిషయం కన్సార్టియమ్ వారు ఏమి చెప్పారు ?

"The United States and European public and private financial sources are quite aware that the steel industry has demonstrated a genuine preference for deep water site and accordingly it would assist in finalising the financing to negotiate within the p[illegible] of

this familiality. అని వారు చెప్పినారు. వారు finance చేయడానికి సిద్ధంగా ఉన్నారు. విశాఖపట్టణం తచ్చిన తరువాత కూడ వారు అనేకమందిని కలిసి చెప్పారు వెస్టు జర్మనీ కొలాబరేషన్‌తో రూర్కేలాలో ఉంది. బిలాయ్‌లో రష్యా కొలాబరేషన్‌తో ఉంది విశాఖపట్టణంలో అమెరికా వాలూకు కొలాబరేషన్‌తో ఏర్పడుతుంది, అని స్పష్టంగా చెప్పారు. Finance గురించి వారు ఏమీ చెప్పలేదు. ఇప్పుడు దానిగురించి ఎందుకు ఆలోచిస్తున్నారు? Devaluation వాలూకు ఆశయం ఏమిటి? Foreign Capital ను ఎక్కువగా భారతదేశానికి ఆహ్వానించుటలో, భారతప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నది? కేంద్రప్రభుత్వం Production తగ్గించడానికి ఆలోచిస్తున్నదా? కేంద్రంయొక్క ఈ ఆలోచన ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడుతుందా? ఎందుకు వెనకకు పోతున్నది? ప్రభుత్వం వెనకకు వెడుతున్నదనే ఆలోచనలో యిదివరలో లేను లేను. ఈరోజున జపాను 30 మిలియను టన్నులు ఉత్పత్తి చేస్తున్నది. ఆరవ ప్రణాళిక పూర్తి అయినప్పటికిని కూడ ముప్పది మిలియను టన్నులు ఉత్పత్తిచేసే పరిస్థితిలో లేము. ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానం, రాష్ట్రీ అభ్యున్నతికేగాక, దేశాభ్యున్నతికి ముఖ్యమైనది. అటువంటి సందర్భంలో మన targets ను ఎందుకు తగ్గిస్తున్నట్లు? 5వ ప్రణాళికలో 38 మిలియను టన్నులు; ఆరవ ప్రణాళికలో 40 మిలియనుల టన్నులు వేసుకొన్నారు. ప్రభుత్వ Experts వేసిన లెక్కలే గదా! ఇప్పుడు వీటిని ఎందుకు మారుస్తున్నారు? కారణం ఏమిటి? మొన్న ప్రధాని ఇందిరాగాంధిగారు వచ్చినప్పుడు ఒక్క విషయం విజ్ఞప్తి చేయడానికి వెళ్ళిన శాసనసభ్యులతో నేనుకూడ ఒకణ్ణి. నాల్గవ ప్రణాళిక out lay ని ఎంతమాత్రం తగ్గించవద్దని, అటు ప్రయత్నాలు చేయవద్దని చెప్పాము. దేశంలో అభ్యుదయకర శక్తులందరూ ఆవిధంగా వాంచిస్తున్నట్లుగా మనవి చేశాము. Plan వాలూకు సైజు తగ్గడానికి వీలులేదని చెప్పాము అలాగే Steel Ministry వారియొక్క out lay తగ్గించవద్దని చెప్పాము. అవసరమైతే expansion ప్రోగ్రాం మానుకోండి. ఉన్న కార్యక్రమాన్ని తగ్గించవద్దని కోరాము. అనుకొన్న ప్రకారం Steel Plant కార్యక్రమాన్ని కొనసాగించాలి. Plant ను విభజించి 4 చోట్లు, 3 చోట్ల పెట్టడానికి డబ్బు ఉన్నదా? అది స్పష్టంగా తెలుతోంది

Although no site is or can be ideal in every respect all the six areas contain sites which are possible for steel plants and may well be developed in future though perhaps not on so large a scale as 1.5 to 4 million ingot tonnes a year. The immediate issue is to select at first that site which will be t influence the economy as a whole. అందుచేత ప్రాజక్టును తగ్గించడానికి వీలులేదు. ఇతర ప్రాంతాలకంటె విశాఖ పట్టణంలోనే చాలా ఎకానమిగా ఉంటుంది. కొత్త ప్రాంతం South లో పెట్టాలా? లేక North లో పెట్టాలా? లేక South లో [illegible] పెట్టాలి అనే తర్జన భర్జనలకు యిక అవకాశం యివ్వకూడదు. South లో అన్నివిధాలా అనుకూలమైన ప్రాంతమని, కన్సాల్టెంట్ వారు విశాఖపట్టణాన్ని

రికమెండు చేయడం జరిగింది. దానిని కేంద్రం మన్నించాలి. ఇది ఆంధ్ర ప్రజలయొక్క ఏకగ్రీవమైన నిర్ణయం దీనికి వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వమే గనుక నిర్ణయం చేసినట్లయితే, దానికి వారే బాధ్యత వహించవలసి వస్తుంది. అందుచేత ఆంధ్ర ప్రజల తాలూకు సరియైన, న్యాయసమ్మతమైన నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు సమర్థవంతముగా ప్రవేశ పెట్టినందుకు వారిని అభినందిస్తూ, ఈ తీర్మానాన్ని బలపరుస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, ఈ రోజున యీ తీర్మానం తీసుకు వచ్చినందుకు మొట్టమొదట శ్రీ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. 4 రోజుల క్రిందట మనం అనుకొన్నప్పుడు, అధికార పక్షంనుంచి ఒక తీర్మానం పెట్టాలని అనుకొన్నాం. అది 4వ తారీఖుకు వస్తుందని అనుకున్నాం. ఐనప్పటికి ఈనాడే వచ్చింది. అది సంతోషకరమైన విషయం. ఏకాభిప్రాయంతో మనం అంతా ఉన్నాం. ఈ విషయం అందరికి తెలుసు. అయితే ఇప్పుడు మనం ఏమి చేయాలి అనేది ప్రశ్న ప్రభుత్వం, ప్రతిపక్షాలు అన్నికూడా, ఏకంగా ఉన్న సమయంలో చాలా ముఖ్యమైనటువంటి విషయాలు కేంద్ర ప్రభుత్వంవారు మనం అన్నది కాదని దానికి అనేక విధములు అయినటువంటి పద్ధతులు అవలంభిస్తూ ఉంటే, ఈ ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఇట్లా ఊరుకోవలసిందేనా ? ఏది అయినా ఒక కార్యక్రమంచేయాలి అనేది మనం జాగ్రత్తగా ఆలోచించుకోవాలి. కేంద్రప్రభుత్వ దృష్టిని కేంద్రీకరించడంకోసమే వాస్తవంగా తీర్మానంపెట్టారు. ముఖ్యమంత్రిగారుకూడా తీసుకువచ్చారు, చాలా సంతోషం. అసలు ఇది 61వ సం॥లో ఆరంభమైనది. విశాఖపట్టణ ప్రాంతంలో, విశాఖ coastలో దీనిని పెట్టడానికి నిశ్చయం అయింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు పేపరులో ఉన్న కొన్ని questions అడిగారు. నాకు ముఖ్యంగా జ్ఞాపకం ఉన్నది. 1963 వ సం॥ లోనే, సుబ్రహ్మణ్యంగారు, గౌహతిలోనో లేక బుకారోలోనో ఇప్పుడు చదివిన దానికన్నా definite గా చెప్పారు. వారు చదివినటువంటిదానిలోకూడా అదేవిషయం ఉంది. ఆ సందర్భంలోనే, ఈ అసెంబ్లీలో, శ్రీ సంజీవరెడ్డిగారు, ముఖ్యమంత్రిగాఉన్న రోజుల్లో ఈ ప్రసక్తి తీసుకువచ్చినప్పుడు, ఈ ప్రశ్నవచ్చింది. ఇది భాట్టం శ్రీరామమూర్తిగారువేసిన ప్రశ్నల సందర్భంలో జవాబుల్లో వచ్చింది. 28 జులైన, సెంట్రల్ గవర్నమెంటువారు మొదట కొన్ని చర్యలు తీసుకొన్నారు. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు Primary Survey కోసం Dastur & Co, Ltd, Calcutta వారిని నియమించారు. వారు Survey చేస్తున్నారు, వారికి కావలసిన సహకారం ఇవ్వడానికి మనం కూడా, మన తరఫున Additional Collector ని Reprasentative గా పెట్టారు అక్కడినుంచి Secretary గారు రావటం, మనChief Secretryగారిని కలుసుకోవటం, చర్చించటంకూడా జరిగింది. నీరు, విద్యుచ్ఛక్తి విషయాలు అన్ని చర్చించారు. ఈ కార్యక్రమానికి సంబంధించినవి, మరి కొన్ని ఉపప్రశ్నలు మీద తిరిగిచెప్పారు కూడా ! ఈ కార్యక్రమానికి సంబంధించిన సహకారం ఇవ్వడానికి, సమాచారం ఇవ్వడానికి, మనం అక్కడ Joint Collector ని ఏర్పాటుచేశాం. Hindustan Steel కు చెందిన officer,

Sri Wanchoo I C S. వచ్చినప్పుడు, మన Chief Secretary గారిని పంపించటం, వారిని కలుసుకొని మాట్లాడటంకూడా జరిగింది. అదే సందర్భంలో ఇంకా చెప్పారు. Coast industry అయినట్లయితే, export చేసే ships లోనే coke తెచ్చుకోడానికి వీలవుతుంది దీనికి సంబంధించిన సమస్యలుకూడా పరిశీలనలో ఉన్నాయి మనం వెనుకబడి ఉన్నాం కాబట్టి, మన state కి కావాలనే basis పైన, proceed అవుతూ, press చేస్తున్నాం ఇది 4 మిలియన్ టన్నుల capacity కలిగిన పెద్ద Factory 500, 600 కోట్ల రూపాయలు ఖర్చుచేయాలి. ఈ factory వస్తే బాగుంటుందని proceed అవుతున్నాం.

అధ్యక్షా! 1963 వ సం॥ లో ఉదంతం ఇది. శ్రీ సుబ్రహ్మణ్యం గారు కూడా ఈ ఊరు వచ్చారు ఈ వూరు వచ్చినప్పుడు నేను, గోపాలకృష్ణయ్యగారు కూడా కలుసుకోవటం జరిగింది. కొంత personal element ఉంటె క్షమించండి, అప్పుడు మేము గట్టిగా చెప్పాము. ఏ సందర్భంలో ఆయన వచ్చాడు అంటే, ఆంధ్రదేశానికి ఇస్తామన్నటువంటి Heavy Electricals మొట్టమొదట ఇవ్వకపోవటం, తర్వాత ఒక భాగం భోపాల్ కుపోయి, తర్వాత అందులో మరొ భాగం తిరుచినాపల్లికిపోయిన తర్వాత మిగిలిన శివ భాగం, ఇక్కడ ఏర్పాటుచేయడానికి వచ్చిన సమయం అది. అందులోకూడా మళ్లీ ఒక wing తిరుచినాపల్లికి తీసుకువెడతారని వచ్చిన ఉదంతం, సమయంఅది. అప్పుడు మేమువెళ్లి ఎందుకు ఇట్లా చేస్తున్నారు, మాకు industries రావడానికి, మాకు D.M.K party లేదు, మమ్ములను ఇట్లా పంచిపెడితే ఎట్లా అని అడిగితే, మీకు ఈ Electrical plant తో ఏమి సంబంధం విశాఖపట్టణంలో Fifth Steel Plant 400 కోట్ల రూపాయలతో, 15 వేల టన్నుల Initial capacity తో ఇస్తున్నాం అని ఆయన unequivocal గా చెప్పారు. అదేవిషయం బోకారో మీటింగులో చెప్పారు. గౌహతి మీటింగులో చెప్పారు. అన్ని చోట్ల కూడా చెప్పారు. జూలై నెలలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. అప్పటి వరకు కాగితాల్లో ఉంది. కాని 1964 వ సం॥ దగ్గర నుంచి ఒక నూతనం అయినటువంటి పాట వచ్చింది. విశాఖ పట్టణం కాదు. Hospet అని పత్రికల్లో పడ్డం ఆరంభించింది. దీనికి ఎవరు కారకులు అంటారు, ఇంత ముఖ్యమైనటువంటి విషయం వచ్చినప్పుడు-అసలు ఒక తీర్మానం చేసుకొన్న తర్వాత, ఆంధ్ర దేశం backward అని గుర్తించి ఆ Basis మీద Proceed అవుతున్నాం అని, ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చెప్పిన తర్వాత, 400,500 కోట్లు ఖర్చుపెట్టి 15 లక్షల టన్నుల initial capacity తో start చేయాలని, ఇచ్చట Cheif Minister గా ఉంటూ చెప్పిన తర్వాత, 1964వ సం॥లో, ఎవ్వరు, ఏ కారణం వల్ల, సుబ్రహ్మణ్యంగారు చెప్పిన తీర్పును గవర్నమెంటు decision ను మార్చడానికి కారకులు అన్నటువంటిది కనుక్కోవటం మన ముఖ్యమంత్రిగారి విధి అని మనవి చేస్తున్నాను. సమయం వచ్చినప్పుడు అయినా, ఎవ్వరు మిత్రులో, ఎవ్వరు శత్రువులో తెలుసుకోవటం దేశానికి చాలా అవసరం. ఇది election కు సంబంధించిన విషయం కాదు. మనకు Delhi లో ఎవరెవరు ఉన్నారో తెలుసు, మొట్ట

మొదటి నుండి ఆంధ్రదేశ అభ్యుదయానికి వ్యతిరేకించేవారు ఎవ్వరెవ్వరో మనకు తెలుసు. బహిరంగంగా వారిని చూస్తే, ఫలానా వారు శత్రువులు అని తెలుస్తున్నది. అక్కడ గొయ్యి ఉంది అంటే, అక్కడినుంచి తప్పించుకొని తిరుగుతాం. కాని గొయ్యి ఉన్నా, గొయ్యి లేదని, దాని మీద గడ్డి అదికి పెట్టి, ఏనుగుని అందులో త్రోసివేసినట్లుగా చేసే మిత్రులు అక్కడ ఎవ్వరు ఉన్నారు, ఎవ్వరివల్ల ఈ తీర్మానం మారింది అనే విషయం మనం గట్టిగా తెలుసుకోవాలి. ఇక్కడ ఇంత గట్టిగా Plan కావాలని వేసినవారు, అక్కడకు వెళ్లిన దగ్గరనుండి,-మనకు Central Government చెప్పిన వార్తలు ఏమిటంటే, Hospet కూడా బాగానే ఉంటుంది, బళ్లైదలా కూడా బాగానే ఉంటుంది, మరి సేలం వారు కూడా కావాలని అంటున్నారు, అన్న మాటలు ఎక్కువగా వినబడుతున్నాయి. Union Ministry for Steel ఆంధ్రుని యొక్క చేతిలో ఉండగా, Previous decision ఏది అయితే ఉన్నదో, ఆ decision కు భిన్నంగా ఇటువంటి మాటలు ఆడటం' ఈ మార్పుకి కారకులు ఎవ్వరో మనం గట్టిగా తెలుసుకోవాలి. తెలుసుకొని ఆంధ్ర ప్రజలకు తెలియజేయాలి ఎప్పుడూ కూడా మనం, మొహా మాటాలతో మన యొక్క Parliamentary caution తో ఎవరు ఎవ్వరో తెలుసుకోకుండా ఉన్నట్లయితే, చివరకు ఎవరు అయితే మనకు శత్రువులు అవుతారో వారినే మనం మిత్రులుగా భావిస్తూ ఉండటం, వారివెంట వెనుకగా తిరుగుతూ ఉంటే, వారు మనలను తప్పుకొని, గట్టిదోవన పోతారు. మనం గోతిలో పడవలసిన దుర్గతి వస్తుంది. Steel Plant విషయంలో అట్లాగే జరిగింది. అంతా అయిన తర్వాత ఏమి చెప్పారు. నన్ను అంతా ఆంధ్రుడిని అంటారు. ఎందుకువచ్చిన తగాదా ఇది అని, ఒక Expert Committee వేస్తాం అన్నారు. Expert Committee వేశారు. Expert Committee opinion ప్రకారం పోతాను అన్నారు ఆయన. మనకు Chief Minister గా ఉండి. అక్కడ Union Minister గా ఉన్న ఆయన. Expert Committee Report జూన్ 25 న, release అయింది వారి Report accept చేస్తున్నాం అని వెంటనే చెప్పించేయ వచ్చుగదా. చెప్పినట్లయితే ఏ తగాదా ఉండేదికాదు. ఆ Report Publish అయిన మరునాడు మైసూరు Chief Minister గారు ఈ Expert Committee విశాఖపట్టణం దగ్గర Steel Plant పెట్టాలని సిఫార్సు చేసింది కాబట్టి, మాకు ఒక చిన్న Plant ఇస్తే సంతృప్తిపడతాం అన్నారు. వారి నోటివెంట ఆమాట అన్నారు. ఢిల్లీనుంచి ఎవ్వరో, అప్పుడే ఎంత తొందర పడ్డావు అప్పుడే ఆమాట అన్నావు అన్నారు. 4 రోజులు అయిన తర్వాత ఆమాట మార్చాడు. నాకు రెండునెలలు time కావాలని ఆయన అన్నాడు. ఈ BASIC Report మీద Recommendation accept చేయడానికి రెండు నెలలు time కావాలని అన్నారు. రెండు నెలలు time కావాలని అనటంలో మైసూరు ముఖ్యమంత్రిగారు మాట మార్చారు. steel plant నాకేకావాలని అన్నారు. అనటంలో ఇంకో విషయంకూడా బైటపెట్టారు. 1968 వ సంవత్సరంలో సుబ్రహ్మణ్యంగారు ఈ decision కాగితంమీద వ్రాసుకొన్న తర్వాత, మంత్రుల port folio లు మారిన తర్వాత, ఒక Secretary ల Committee ని వేశారట. ఆ సెక్రెటరీల

కమిటీలో వారు ఏమి వ్రాసుకొన్నారట, విశాఖ పట్టణం అన్నది కాదది. అది ఎందుకూ పనికి వచ్చేదికాదు. Hospet లో పెట్టాలని వ్రాశారట. ఇది ఎవరి నిమిత్తం reopen అయింది. Reopen అయిన తర్వాత, ఎవరికోసం Hospet అని తీర్పు వచ్చింది ఈ రెండు సంగతులు మనం చూసినట్లయితే, ఓ ఇద్దరికి క్రొత్త స్నేహం కలిసినట్లుగా కన్పిస్తున్నది. అందుచేత ఆంధ్ర ప్రదేశ్ యొక్క భవిష్యత్ ఏమిఅయితే ఉన్నదో, అది వెనుకకుత్రోసి, స్వంత ప్రయోజనాల కోసం, క్రొత్త ఏర్పాటు చేసికొన్నట్లు నిశ్చయం అయిపోయింది. ఈమాట నేను ఎక్కడో అన్నానని. లో 60, 70 మంది ఉన్న నా మీద అంతా కోప్పడ్డారు Press Conference press representatives సందర్భంలో నన్ను అడ్డదిడ్డములు అయినటువంటి వారి యొక్క భాషాశక్తి కొలది వారు మాట్లాడారు. ఇప్పుడు బహిరంగంగా అడుగుతున్నాను. Central Govt లో ఈ Steel plant విషయమై ఉన్నటువంటి File అంతా publish చేయవలసిందిగా కోరుచున్నాను. ఏ కారణంచేత ఈ క్రొత్త ఆలోచన వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ అంటేనే ఈ క్రొత్త ఆలోచన రావాలా ? ఆంధ్ర ప్రదేశ్ కోసం, ఏది అయినా వస్తువు కావాలంటేనే, అన్ని తగాదాలు వస్తాయి. ఆంధ్ర ప్రదేశ్ యొక్క పంటలు ఎక్కువ చేయుటంకోసం మనకు Irrigation Project కావాలంటే, 1951 వ సం॥లో agreement అయిపోయినా 60 వ సం॥ లో తిరిగి ఎందుకు reopen చేయవలసివచ్చింది. దాన్ని మరల ఎందుకు ముక్కలు క్రింద కొట్టివేయాలి. కొట్టివేస్తే మాట్లాడకుండా మనం ఒప్పుకోవాలి. ఏంచేస్తాం మనమే వెనుక ఉండి వెడుతూవుండాలి. అదే మోస్తరుగా చిన్న వ్యవహారం అనుకోండి. అది మట్టుకు ఆంధ్రప్రదేశ్ వచ్చేసరికి ఈ ఆలోచనలు అన్నీ ఎట్లా వస్తాయి. కాన్పూరు దగ్గర గంగానది ఉంది. 6 మైళ్ళ దూరంలో 2 Double Decker బ్రిడ్జిలు ఉన్నాయి అడుగున రైలు, పైన Road Traffic వున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ లో రాజమండ్రి దగ్గర బ్రిడ్జి కావాలంటే, రెండు బ్రిడ్జిలు ఎందుకు కావాలి I am not int.rested. State Government is not interested. అని ఎందుకు ఉత్తరం వ్రాయాలి ? రైల్వే జోను ఫారం కావాలంటే మీకు ఇష్టం వచ్చినట్లు చేసుకోండి. మనకు యిచ్చేది తక్కువగా వుంది. మన గవర్నమెంటులో జాప్యం కూడా పూర్వం కంటే హెచ్చుగా వుంది. ఒకటి సంతోషం. బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత కొంతవరకు 'ఈక్వివోకల్'గా మాట్లాడడం అనేటటువంటిది మానివేయడంవల్ల కొంచెం ధైర్యంగా చెప్పడానికి వీలు ఔతోంది. ప్రజలకు సంగతులన్నీ తెలియజెయ్యాలి. మేము ప్రతిపక్షంలో వుండి మాకు తెలిసిన భోగట్టా అంతాకూడా చెప్పినట్లయితే అధికార పూర్వకంగా వుండదు. అందుచేత మనం డిమాండు చేస్తున్నప్పుడు దాని చరిత్ర అంతాకూడా విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ఎప్పుడు ప్రారంభం అయింది, తరువాత propcsal ఎక్కడకుపోయింది. ఆ తరువాత ఏమి మార్పులు వచ్చాయి ? తరువాత అష్టావక్ర మహర్షి మాదిరిగా జరిగి చివరకు వుందో లేదో అనే వ్యవహారంలో పడింది. ఎవరుదీన్ని మూడు ముక్కలు చేస్తున్నారు ? మూడు ముక్కలు చెయ్యాలని ఎప్పుడు అన్నారు ? కొత్త ఎలక్షన్లకు

తయారౌతూవుంటే Election Compaign క్రింద వారు 'మానిఫెస్టో' లో మొదటిది అన్నమాట. మూడు Provinces ను satisfy చేసినట్లు ఔతుంది కనుక. అట్లా చేసినట్లు అయితే ఈ ముగ్గురు ముఖ్యమంత్రులు తమ వెంట వుంటారని వ్రతం చెడుతుంది ఫలితం దక్కదు. వారికి యిష్టం వుండదు అందులో. ఎలెక్షనుమాట అట్లావుంచి, Economical గా మంచిదా. Technical గా మంచిదా యింతవరకు consortium report నాకు లభించలేదు. చూడటం పడలేదు మన గవర్నమెంటు confidential అంటున్నారు ఢిల్లీ లైబ్రెరీలో వుంది. ఇక్కడ మనం చదువుకోడానికి అర్హతలేకుండా పోయింది. Confidential అన్నారు Technical site examine అయినట్లు వుంది అందులో. అందులో వుందో లేదో నాకు తెలియదుగాని విశాఖపట్నం వచ్చినప్పుడు ఆ experts తో మాట్లాడినప్పుడు వారు కొంత మామూలు విషయాలుగా ఈ విషయం ఆలోచించినట్లు కనుపిస్తోంది—Small Plant–Big Plant అని అందులో వ్రాశారో లేదో తెలియదు ఇప్పుడు ఉన్నటువంటి process of thinking చూస్తుంటే—4 inland Plants వున్నాయి. 5th Plant తప్పకుండా coast base చేయవలసిందే. Modern trends మాట అట్లా వుంచండి. Modern trend అంతా కూడా coast base లోనే—జపాన్ ఎప్పుడుకూడా అట్లాగే చేసింది. ఏ "రా" మెటీరియల్స్ లేనప్పటికి జపాన్ అన్నింటికంటే compititive గా స్టీలు ప్రొడక్ట్ చెయ్యడమే కాకుండా ఎగుమతులుకూడా చేస్తోంది 4 ప్లాంట్సు ఎప్పుడైతే inland plants అయినాయో మిగిలినవి coast bases కావాలి. ఆ advantage complete గా మనం తీసుకుని 5th plant ని తప్పకుండా coast bases అంటున్నాము దానికి అవకాశాలు వున్నాయి. అందుచేత దీన్ని పోగొట్టుకోకూడదని అభిప్రాయపడుతున్నారు. అది వారి సిఫార్సు లో వ్రాశారు. వ్రాసిన సిఫార్సులన్నీ మనకు అనుకూలంగా వుంటే అనుకూలమైన పరిస్థితులు వుంటాయి. ఇప్పుడు ఈ మూడుముక్కలు చెయ్యడంమాట ఆలా వుండగా—ఫైలర్ లా చేసినట్లు కనిపిస్తోంది. అది ఎవరికి సంతోషంలేదని తెలిసి పోయింది. అసలు స్టీలు ప్లాంటు వుండనక్కరలేదు 4th plan లో అని చెప్పి ఒక కొత్త వాదన బయలుదేరుతోంది. మొన్న ప్రధానమంత్రి 'ప్లాను' కొంత తగ్గిస్తామని. మొన్ననే pamphlet వచ్చింది. ఆ రోజున నా వద్ద లేదు. అందులో డీవాల్యుయేషన్ మీద question వేసి వుంది. Answer కూడా వుంది. అది అంతా propaganda కోసమో ఏమో. అందులో Devaluation వల్ల plan size తగ్గుతుందా అని సూటి ప్రశ్న వుంది. ఎంతమాత్రం తగ్గదు అని జవాబు వుంది. అవ్వాళ తెలిసినట్లైతే మా గవర్నమెంటు Economic Department వారు యిచ్చిన జవాబు ఇది అని ప్రధానమంత్రికి చూపించి వుండేవాడిని. కొన్నిచోట్ల రెండు నాలుకలు అంటూవుంటారు కాని, Central Government వారికి 4 నాలుకలు వున్నాయి. Planning Commission ఒకనాలుక, Concerned Minister ది మరొక నాలుక, Concerned Ministry ది మరొకనాలుక, ప్రధానమంత్రికి వాళ్ళంతా Brief చెయ్యగా పలికించింది ఏమి తెలుస్తుంది పాపం—చెప్పేది మరొకటి. అందు

చేత 4 నాలుకలుగా చెపుతున్నాను. సమయానుకూలంగా, Plan Project చెయ్యడానికి ఈ మాట చెప్పితే చెప్పవచ్చు. అలా చెప్పరుకదా! మూడు ముక్కలు అంటూ Concerned Minister- మరొకవిధంగా చెపుతారు. సెంట్రల్ గవర్నమెంటుతో 'డీల్' చెయ్యడం అనేది చాలా కష్టం. Four different kinds of language లో మాట్లాడుతూ వుంటారు. ప్రధానమంత్రి అవాళ చెప్పలేదు కాని వారి attention draw చెయ్యవచ్చు మీ Economic Department వారు Devaluation వల్ల plan తగ్గదా అంటే తగ్గదు అని specific గా చెప్పారు. వాళ్ళు తగ్గుతుందని ఎందుకు అనుకుంటున్నారు. ఒకవేళ తగ్గించండి తగ్గినంత మాత్రాన డబ్బు ఖర్చుపెట్టడంమానివేస్తారా? 25 వేల కోట్లో, 21 వేల కోట్లో లేక 19 వేల కోట్లో ఖర్చుపెడతారుకదా? Priority steel plant కి వస్తుందా లేదా అని ఆలోచించండి. నాయొక్క వాదం అక్కడ డబ్బు తగ్గుతుంది అంటే ఆంధ్రప్రదేశ్‌కువచ్చే steel plant మీద పడాలా? ఆ "మెజీషియన్ ఫోర్ సేయింగుది కార్డు" అనే ఒక ట్రిక్ చేస్తాడు. వాడు ఒక కార్డు మనకు చూపెడతాడు, వాడు చూడకుండా ఆ కార్డు ఏమిటో చెపుతాడు. ఏ plan తగ్గించినా ఆంధ్రప్రదేశ్‌కు స్టీలుప్లాంటుమీదనే తక్కువ పడాలి. Planning Commission Officers ని రమ్మనమనండి మేము ప్రతిపక్షం వాళ్ళంవున్నాం, ముఖ్యమంత్రి, Department వారు కలిపి ఒక conference పెట్టుకుందాం, plan allocations ఎలా re-allocate చెయ్యాలో చెపుతాం, priority ఎలామార్చాలో కూడా చెపుతాం. ఇండియాకు steel plant ఇప్పుడు అవసరమా కాదా అనేటటువంటిది వారు గమనించకపోతే ఎవరు గమనిస్తారు. ప్రతిరోజు Hindustan Ship-yard కు వెళ్ళినట్లైతే steel plates లేక ships construction ఆలస్యమైపోతోంది. మొట్టమొదట 20 లక్షల అయ్యే ship 30 లక్షల వరకు ఖర్చుపెరిగింది Steel ఆలస్యం, గవర్నమెంటు ప్రాజెక్టుకు, గవర్నమెంటు సహాయం ఆలస్యం. ఒక రోజున రామచంద్రాపురం Heavy Electricals వెడితే ఒక పెద్ద హాలు చూపించాడు. 600, 700 గదులు చూపించాడు, చూచాను ఏమన్నా నాకు తెలుస్తుంది కమక. 'పిల్లర్సు' మీద ఖాళీలువున్నాయి చూచారా అన్నాడు మేము 12 నెలల క్రిందట steel కి indent చేశాము స్టీలు లేక దూలాలు వెయ్యడం ఆగిపోయింది అన్నారు, గవర్నమెంటు ఫాక్టరీ public sector ప్రాజెక్టుకే స్టీలుయివ్వడంలేదు, over heads హెచ్చు అయిపోతున్నాయి మనం యివ్వకోవలసిన వడ్డీలు హెచ్చు అయిపోతున్నాయి. devalue అయిపోయింది, steel అవసరంలేదని చెప్పిన Planning Commission, Planning Commission కాదని మనవిచేస్తున్నాను. ఒక conference ఇక్కడ పెట్టండి, పెట్టినట్లైతే మా Priorities అన్నికూడా ప్రభుత్వానికి prove చేస్తాం. నీకు National Economic Growth కావాలంటే కావలసింది, steel, సిమెంటు, బంగారం వజ్రాలున్నప్పటికి కావలసింది స్టీలు, సిమెంటు, మూడు వస్తువుకావాలి. ఏ దేశం అయినా progress కావాలంటే అహారం, steel, cement ఈ మూడు shortages మిగిలినవి బాగానే పెరుగుతున్నాయి. ఏమి ప్లాను చేస్తున్నారో అర్థం కావడంలేదు. Food విషయమై

చేస్తున్నారు. 1st plan తరువాత రెండు మిలియనుటన్నుల కొరత, మూడవ ప్రణాళిక తరువాత 8 మిలియన్ టన్నుల కొరత దీనికోసం ప్లాను చేస్తూవుంటే యిరిగేషన్‌కు 8 లక్షల ఎకరాల భూమి ఉండదు. గోదావరి, కృష్ణ నీరు ప్రవహిస్తూవుంటే మేము కొండలమీదకు నీరు యెక్కిస్తాం, అరేబియా సముద్రములో తిప్పుతాం మీ భూములకు నీరు యివ్వం అంటున్నారు. పండించినా, మేము మాత్రం అమెరికానుంచి ఆహారధాన్యాల నిమిత్తం సంవత్సరానికి 80 కోట్ల రూపాయలు freig't క్రింద ఖర్చుపెడుతూవుంటాం అంటే అదేమి ప్లానింగు. మరి food అలా అయిపోయింది. Steel work మాకు ఆలస్యం అవుతున్నది, schedule of work తీయించండి, private sector లోనే గాక, public sector లో వున్నటువంటివి ఎన్నోపర్యాయాలు steel ఆలస్యంవల్ల projects ల పని ఆలస్యం అవుతున్నాయో ఒక list వ్రాయించండి, ఒక చిన్న కమిటీనివేస్తే మీకే తెలుస్తుంది. ఈ సమయంలో steel కు priority list లో అక్కరలేదని, అసలు fourth plan లో steel అక్కరలేదని చెప్పినటువంటివారు అసలు planning లో వుండవలసినవారు కాదని వేరే చెప్పవలసిన అవసరంలేదు. నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా! మన గవర్నమెంటువారు వారి దృష్టికి తెలిపినటువంటి విషయం యిది. అది breack చేయడం uneconomic అవుతుంది మనం expenditnre ఎప్పుడు కూడా రెండువిధాల చేసుకోవాలి. Proper time లో proper objective పైన expenditure చేసుకోవాలి. అసలు proper time, proper object కావాలి. ఇది proper time ఎందుకు అన్నట్లైతే యిది వరకే 4 steel plants అక్కడ వుండడంవల్ల ఐదవది Coast base అయినట్లయితె మిగిలిన advantages అన్నీ కూడా నేను తిరిగి చెప్పవలసిన అవసరంలేదు. వారుకూడా యిప్పుడు చదివి వినిపించారు. అసలు proper object పైన priority అలాగే నిశ్చయించాలి లేకపోయినట్లయితే, priorities ని కూడా సరిగా నిశ్చయించకుండా వుండడంవల్లనే మనకు ఈ అర్థం వచ్చింది మనం చూస్తూ వుండగానే ధరలు పెరిగి పోతున్నాయంటే, రూపాయ విలువ తగ్గిపోయింది అన్నట్లయితే దాని అర్థం ఏమిటి? Priorities సరిగా నిశ్చయించక యేసమయంలో యేది ముఖ్యమో తెలుసుకోకుండా వ్యవహరించడంవల్ల గత 18 సంవత్సరాల్లో కూడా ఈ నష్టం వచ్చింది. అందుచేత యిప్పుడు ఈ steel కు p io ity లేదని వీరు చెప్పినట్లు అయితే అది ఎంతమాత్రం హర్షించ దగిన విషయంకాదు. అయితే వీరికి ec m'sts లేకపోరు. Central Government కు Planning C mmission కు యే అభిప్రాయం కావాలంటే ఆ అభిప్రాయానికి అనుకూలంగా వ్రాసే economists దొరుకుతూ వుంటారు. ఒక degree తగిలించుకుని ఒక special article paper లో publish చేస్తూ వుంటారు. ఆ మోస్తరుగా publish చేసేవారు మనకు శత్రువులుగా మనం గమనించాలి. Merits పైన మనకు కావలసినటువంటి natural growth కు మనకు ఏదికావాలి? ఆ కావాలనే టటువంటి దానికి త్రోవఏది? ఆ త్రోవమీదవున్నా మాఅనేది చూచుకోకుండా, దానికి steel అక్కరలేదని, అనే అసలు వీరి inspirer ఎవరు? తాతా ఐరన్ లో కంపెనీకి Managing Director వారియొక్క annual meeting

address లో, last year, steel విషయమై ప్రత్యేకంగా ఒక paragraph devote చేశారు. ఏమని చేశారంటే మనకు fourth plan period లో అక్కరలేదని చెప్పారు. ఈ వాదం ఈనాటిది కాదని నేను మనవి చేస్తున్నాను. ఎవరైతే యిప్పుడు private sector projects కు biggest projects కు ఇండియాలో, south east asia లో యేదైతే project వున్నదో iron and steel project కు managing director అయినటువంటివారు దానికి ఒక paragraph special devote చేసి fourth plan period లో steel అక్కరలేదని వారు వ్రాసివున్నారు అది యిప్పటికి 6, 7 నెలలు అయింది. మనం పనితొందరలో అది చూచుకొని వుండం అనేక వారాలు ఈలాపెట్టారు డబ్బు లేదన్న వాదం ముక్కలు చేస్తే వాదం ఒకటి, steel అక్కర లేదనే వాదం ఒకటి. యిప్పుడే అక్కరలేకపోతే అసలు వచ్చేవారు అసలే అక్కరలేదు. ఎందుచేతనంటే సగం projects అవుతున్నవి కూడా అప్పుడు సగంలో ఆగిపోతాయి. మీరు మిగిలినటువంటి 4th plan లో యిది కావాలి అది కావాలి అని దేనిమీదైతే మీరు ఖర్చు పెడదామని అనుకుంటున్నారో, వాటికి కూడా steel సరిపోకుండా వుంటుంది అందుచేత అది అంతాకూడా సర్వనాశనం అవుతుంది. ముఖ్యమంత్రిగారు తిరుపతి క్షౌరం అన్నారు, కాని సర్వనాశనం అవుతోందని చెప్పి నేనుమనవి చేస్తున్నాను. అందుచేత అధ్యక్షా! మనం యిప్పుడు కావలిసినటువంటి వ్యవహారం అంతాకూడా మన మిత్రులను శత్రువులను కేటాయించుకోవలసిన సమయం వచ్చింది. మిత్రరూపంలో వున్నటువంటిశత్రువులు ఎవరో దేశంముందు పెట్టవలసిన సమయం వచ్చింది. ఆపనిచేయించండి. అది ఒకటి. రెండవది ఆంధ్ర దేశంలో రేకెత్తినటువంటి ఉత్సాహాన్ని అంతాకూడా ఒక మార్గంలో తీసుకునివచ్చి ఈ steel plant వచ్చే మోస్తరు వత్తిడి తీసుకుని వచ్చి ముఖ్యమంత్రిగారు నాయకత్వం వహించి దానిని నడిపించాలని నేను కోరుతున్నాను. మేము all parties meeting నడుపుతున్నాం. ముఖ్యమంత్రిగారు part కి దూరంగా వుండడంవల్ల ఉద్దేశం అంతా ఒక్కటే అయినప్పటికికూడా, ఏకంగా monologue pattern గా వుండవలసినచోటు రెండు ముక్కలైపోయినట్లయితే దానికి బలం తగ్గిన మోస్తరుగా వుంటే దానికి కారణం యిది వచ్చింది. ముఖ్య మంత్రిగారు మా All Party meeting లో వారి Secretary ని కూడా member గా వుండమని ఆదేశించినట్లయితే 1965 లో మనం Committee ని form చేసినట్లయితే ఈ రోజున మూడు plant గా devid చేస్తాం steel కావాలా, అక్కరలేదా ఆంధ్ర దేశానికి ఆ వేటటువంటిమాట వారి నోటినుండి రాకుండా వుండేది. ఆలా అన్నటువంటివారు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోకి రాకుండా వుండి వుందురు ముఖ్యమంత్రిగారు ఆరోజున మాతో కలయకపోవడంవల్లనే యిప్పుడు చీటలువారి, ఆ చీటల మధ్య గడ్డి పెరిగిన మోస్తరుగా ఈ అడ్డు అంతా వస్తున్నదని నేను మనవిచేస్తున్నాను. ఈ రోజుకైనా కూడా యిటువంటి ఏకాభిప్రాయం వున్నటువంటి వాటిల్లో ముఖ్య మంత్రిగారు lead పుచ్చుకుని తనయొక్క ఉద్యోగానికి ఏ విధంగా అనుగుణంగా నడచుకోవాలో ఆ విధంగానే out of the way వెళ్ళమని నేను అనను—కాని తనయొక్క

party నాయకులనుకూడా మాతోకలిపి యిటు యిచ్ఛాపురం మొదలుకొని, ఆదోని, సూళూరు వరకు, అటు అదిలాబాద్ సెత్తివరకు కూడా వెళ్ళి మనం అంతా ఏకమైనటువంటి propaganda ను నడిపించండి. ప్రజాశక్తులను అన్నింటినికూడా కేంద్రీకరించండి. కేవలం మా యొక్క తీర్మానాలవల్లగాని, గవర్నమెంటు వత్తిడివల్లగాని, అయ్యేటటువంటి పనికాదు. ఇది కేవలం Election లో తేలుతుంది అంటే అదికాదు. Election లో గెలుపు, వోటములు అనేక కారణాలతో వుంటాయి. ఈ రోజున ముఖ్యమంత్రిగారితోవుండి తప్పకుండా steel plant కావాలనేటటువంటివారు, Election సమయంలోవచ్చి మరియేదైనా అన్నట్లైతే మరో మోస్తరుగా అనడానికి వీలువుంటుంది. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనమే కాదు. మేము మాట్లాడుతున్నప్పుడు ప్రధాని మంత్రిగారు అన్నారు "ఇతరులకు యిస్తే మీకేమిటి అభ్యంతరం అని" అడిగారు. మాదిమాకు యిచ్చి, యితరులకు యిస్తే నేనుకూడావచ్చి support చేస్తాను అని అన్నాను. మేము అడిగింది మాకు యివ్వమన్నాం. కేవలం మాకోసం కాదుయిది. మేము అడిగేటటువంటిది, భారతదేశ ప్రయోజనం కోసం అడుగుతున్నాం. తాత్కాలికంగా విశాఖపట్టణం ఆంధ్రదేశంలో వున్నది. Port అక్కడ వున్నది. మేము దేశ వ్యవహారం మాట్లాడుతున్నాంగాని, ఆంధ్రదేశ వ్యవహారం మాత్రం కాదు అని మేము మనవిచేసాం. ఈ రోజున ప్రధానమంత్రిగారు అది గ్రహించుకోవాలి. వారికి అక్కడ పారం చెప్పేటటువంటి వారంతా కూడా చాలా అల్పమైనటువంటి, మనో వైశాల్యం లేనటువంటి మనుష్యులు అంతా కూడా అక్కడవున్నారు. వారు ఎంతసేపు Tamil–Non Andhra– యిది ఎట్లా Tamil ఎట్లా ఆంధ్ర అనేటటువంటి మాటలు తప్ప వారికి మరొకటి అర్థంకాదు. భారతదేశంయొక్క సరిహద్దులకు సంపూర్ణంగా అవగాహనచేసుకొని, ప్రతినిత్యం కూడా భారతమాతయొక్క దివ్యస్వరూపం కంటికి కనిపించేటటువంటి వారు ఒక్కరు కూడా వారి దగ్గరలేరు. వారు ఎంతసేపు స్వార్థ, స్వప్రయోజనాల కోసం యిది అవుతుందా, అది అవుతుందా, వచ్చే elections లో నేను Deputy Prime Minister అవుతానా, Prime Minister అవుతానా, Congress President అవుతానా లేకపోతే భారతదేశ President ను అవుతానా దేనికి ఏది మార్గం, దీనికి త్రోవ యిదా, అనేటటువంటి వారు ప్రధానమంత్రి చుట్టూ వుండడంవల్ల, వారుకూడా సరియైనటువంటి ఆలోచన తీసుకొనడానికి వీలు లేకుండా వుంది. నేను అంత కఠినంగా మాట్లాడుతున్నందుకు క్షమించాలి. ఏమైనప్పటికీ కూడా ఈ steel plant ఆంధ్రదేశంయొక్క ప్రగతికేగాక, భారతదేశంయొక్క ప్రగతికే చాలా ముఖ్యమైనటువంటి విషయం. ఆలస్యం చేసినకొలదీ ఈ devaluation అయినటువంటి రూపాయి యింకా devalue అవుతూనే వుంటుంది. దానిని ఎవరూ కూడా రక్షించలేరు. కాబట్టి దానికి ఒక తిరుగులేని మార్గం పట్టించేమోస్తరుగా, మనం అంతమంది కూడా కలిసి, ముఖ్యమంత్రిగారు దీనికి నాయకత్వం వహించి, ముందుకు తీసుకొని వెళ్ళవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—అధ్యక్షా! ఈ తీర్మానంమీద క్రొత్తగా చెప్పవలసిన point ఏమీ లేదు. మీరు యిచ్చిన టైము సరిపోతుందని నా నమ్మకం. కాని వున్న విషయం ఏమంటే యిప్పుడు విశ్వనాథంగారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానం అయితేనేమి, తెలవిచ్చిన విషయాలనుబట్టి అయితే నేమి, యివి అన్నీ చూస్తే మళ్ళీ యే Supreme Court కాదుగదా, చంద్ర మండలంలో ఒక Court వుంటే అక్కడకు పోయే అవకాశం కూడా లేకుండా argument సభవారియెదుట మన విశ్వనాథంగారు పెట్టారు. నాకు తెలిసినంతవరకు మన ప్రధానమంత్రిగారు మొన్న హైదరాబాదు దయచేసిన సందర్భంలో, వెళ్ళిన రాయబారవర్గంతో వారు తెలవిచ్చిన మాటలు చూస్తే వారు హైదరాబాదులో యిచ్చిన సమాధానం, విశాఖపట్టణంలో ప్రజలముందు చేసిన ఉపన్యాసం ఒకటి కొకటి సంబంధంలేదని నా మనవి. Logic గా ఎందుకు సంబంధం లేదని ఎన్ని రైనా చెప్పవచ్చు కాని దాని సారాంశం మాత్రం ఏమి సంబంధం లేదు. ఇక్కడ జరిగిన సంభాషణల ఫలితంగా నాకు వున్నటువంటి స్వల్పమైన జ్ఞానం, బుద్ధినిబట్టి, యిప్పుడు మనం పెట్టదలుచుకోలేదు అనేభావం సృష్టిపరిచారు. దానికి ఆర్థిక లోపమా, devaluation నా అని శ్రీ విశ్వనాథం గారు అడిగారు. మనం ఎప్పుడైనా పెట్టుకోక తప్పదుకదా. అటువంటప్పుడు, విశాఖపట్టణంలో integrated plant వుంచుతాము అనే assurance ను ప్రకటనలో చేయకూడదా అని అంటే వారు చెప్పిన సమాధానం ఏమంటే అసలు plan పెడదామా లేదా తేల్చకుండా, స్థలంగురించి యిప్పుడు చర్చించి లేనిపోని తగాదాలు మన్ను తెచ్చు కోమంటారా అని వారు తెలవిచ్చారు. ఇది వారు యిచ్చిన సమాధానం. ఆలోచన వారికుండే interest వల్ల ఆ interview కు వచ్చారు. దానిని బట్టి యిప్పుడు ఇక్కడ చెప్పిన సమాధానం యొక్క అర్థం ఏమిటి? విశాఖపట్టణం ప్రజలముందు యిచ్చిన ఉపన్యాసంయొక్క అర్థం ఏమిటి అని నేను అడుగు తున్నాను. ఈ steel plant విషయంలో రాజకీయాలకు సంబంధం వుండకూడదని ఎన్నో మాటలు పార్లమెంటులోను, కేంద్రంలోను చెబుతున్నారు గాని, దాన్లో రాజకీయాలు మాత్రం వున్నాయని మనవిచేస్తున్నాను. రాజకీయాలు వున్న దీనికి ఈ తర్జనం యేర్పడింది. ఎవరివల్ల ఏర్పడింది? అనే విషయం ఆలోచిస్తే లచ్చన్న వల్ల వచ్చిందా? విశ్వనాథంగారివల్ల వచ్చిందా అని అంటే, అక్కడగాని, యిక్కడగాని, కాంగ్రెసు పార్టీవల్ల వచ్చిందని నేను మనవిచేస్తున్నాను. కాంగ్రెసు అక్కడ ఒక మాట చెబుతోంది, యిక్కడ ఒక మాట చెబుతోంది. దానికి ఒక కారణ గాని, ప్రజలకు యిచ్చిన వాగ్దానానికి విలువ వుంచాలి అనే భావం కాంగ్రెసు పెద్దలకు, నాయకులకు వున్నట్లయితే యిది యిట్లా జరిగేదానికి వీలులేదని మనవి చేస్తున్నాను. సంజీవరెడ్డిగారు యిక్కడ ముఖ్యమంత్రిగా వుండి చెప్పినదానికి, అక్కడ ఉక్కుమంత్రిగా వుండి చెప్పినమాటలకు తేడావుంది. ఈ తేడా విశ్వనాథం గారు తెలవిచ్చినట్లు నాలుగు నాలుకలతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని చెప్పారు. నాలుగు నాలుకల ఉన్నమాట వాస్తవమే. నాలుగు నాలుకలు ఉన్నాయని మహానుభావుల నాలుకలు cut చేయమని చెప్పడం కాదు. కనీసం ఈ Planning Commission నాలుకనైనా కట్ చేస్తే సగం రోగం ఈ దేశానికి పోతుందిగదా

మనవి. ఈ Planning Commission కు, కేంద్రం cabinet మంత్రులకు ఏమి సంబంధంలేదు Cabinet మంత్రులు తీర్మానంచేస్తే constitutional గా ప్రజాస్వామిక సిద్ధాంతాలలో అది supreme అధికార తీర్మానం. దానికి Planning Commission వెంటనే చెపుతుంది మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని అనుసరించి approve అయిన Planning Commission లో provision లేదు. పునరాలోచించుకోమని చెప్పే ఘట్టాలు అనేకం ఉన్నాయి. నెహ్రూగారు cabinet ప్రధాన మంత్రిగా కూర్చుని చేసిన తీర్మానాలు Chairman గా Planning Commission చేత సాధ్యంకాదు అని వ్రాసినవి వందన్నర ఉన్నాయి అందువల్ల యిది ఒకదానికి ఒకటి combination లేదు ఇక్కడ చూసుకుంటే Planning Commission కు మనం administration కు సంబంధం ఉన్నదా అంటే సంబంధం లేదు. మనం అందరం కావాలి అంటున్నాము. ఇందులో భిన్నత్వం ఎక్కడా లేదు మాటలలో. నిజంగా మనకు కావాలి అనుకున్నట్లయితే మనం వెంటనే ఒక నిర్ణయం చేయాలి. ఈ integrated plant విశాఖ పట్టణంలో పెడతాము అన్న విషయం దృఢపరచుకోవాలి. సాధించుకోవాలి అనేది మన నిజమైనటువంటి వాంఛ అయినట్లయితే తప్పనిసరిగా steel plant demand week అనేది ఒకటి ముఖ్యమంత్రిగారు నాయకత్వం వహించి మన ఆంధ్ర రాష్ట్రం మొత్తంమీద ఒక ఉద్యమం లేవదీస్తేనే యిది జరుగుతుంది. నిజలింగప్పగారివైపు చూసి మనం నేర్చుకోవాలి. Boundary Commission ఏక సభ్యత్వంవేస్తే శాంతి శాంతి అంటూనే అక్కడ కాంగ్రెసు శాసనసభ్యులు a rest అవుతున్నారు. జైలుకు వెడుతున్నారు. ఆ సంగతులన్నీ చూస్తూనే ఉన్నాము. Boundary Commission. ఏకసభ్యత్వంవేస్తే మీకు యిక్కడ స్థానం లేదు అని ప్రభుత్వం తన అధికారంలో ఉండి చెప్పే పద్ధతి నిజలింగప్ప సాధిస్తున్నారు. అది మంచిదా, చెడ్డదా అని చెప్పడంకాదు. ఆయన కార్యదక్షతతో ఆచరణయోగ్యమైన కార్యక్రమం తీసుకున్నాడు. ఆ విధంగా రెండు మాటలుగా వ్యవహారం చేయమని ముఖ్యమంత్రిగారిని కోరడంలేదు. ఈ తీర్మానంమీద మనకు నిజంగా పట్టుదల ఉన్నట్లయితే demand week అనేది నిర్ణయించండి.

(*Sri R Sriramamurthy in the Chair*)

తప్పనిసరిగా ఫలాని తేదిలోగా ఆంధ్రదేశంలో విశాఖపట్టణంలో steel plantను మేము పెట్టితీరుతామనే ప్రకటన జరగాలి. లేనప్పుడు ప్రజలు దీనిని తీవ్రంగా ఖండించాలి. అని ఒక demand week పెట్టాలి. ఈ తీర్మానం ప్రవేశపెట్టినందుకు 1000 అభినందనలు యిస్తున్నాను. Demand week పెడితే లక్ష అభినందనలు యిచ్చి నేను మా పార్టీ సర్వవిధాలుగా ఆ కార్యక్రమంలోపాల్గొని జయప్రదం అయ్యేటట్లుగా చేయగలమని మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఆంధ్రదేశానికి పరిశ్రమలుకావాలి అని మనం చాలసార్లు కోరుతూనే వస్తున్నాము. అది ఏ కారణం చేతనోగాని ఒక్కొక్క plan వచ్చినప్పుడు మనం ఏ పరిశ్రమ అయితే వస్తుందని అనుకుంటున్నామో ఆ పరిశ్రమ మాత్రం రాకుండా పోతున్నది. 1960-61లో మూడవ

పంచవర్ష ప్రణాళిక, plan frame వచ్చినప్పుడు కొత్తగూడెంలో మనకు Central Government Public sector లో ఒక fertilizer plant పెడతాము అని ఆ plan frame లో ఉన్నది. Finalise అయిన plan వచ్చేటప్పటికి అది కొత్తగూడెం నుంచి పారిపోయింది. అంతలోపలనే ఈ ఘట్టం జరిగిపోయింది. ఫలితం ఈనాడు యితర ప్రదేశాలలో public sector లో fertilizer plants వచ్చినాయిగాని ఈ కొత్తగూడెం plant వివిధ కారణాలచేత పూర్తిగా Anglo-American Private Sectorమీద ఆధారపడి ఉన్నాము. దానికి యింకా land levelling లోనే ఉన్నది. మనం యింతలో fertilizer factory పెట్టే పరిస్థితిలో లేము. సమయం దాటిపోయేకొద్దీ క్లిష్ట పరిస్థితులు పర్పడుతున్నాయి. 1957 ఆ ప్రాంతంలో రావలసిన electric projects అప్పుడు ఉన్నటువంటి కోర్ లోనుంచి తీసి పారవేసినారు. Second plan లో రావలసినటువంటివి third plan లోగాని మనం పూర్తి చేసుకోలేకపోతున్నాము. Third plan లో రావలసినవి fourth plan లో పూర్తి చేసుకోవలసిన దుర్గతి పట్టింది. ఏ కారణం చేతనైనా ఆంధ్ర దేశానికి అవసరమైనవి, ప్రధానమైనవి కోర్ లో లేవనో, లేకపోతే యితరత్రానో తగ్గించి పారవేయడంఅనేది జరుగుతూ వచ్చింది. కనుక దేశంయొక్క ఆర్థిక పరిస్థితి క్లిష్టమైన సందర్భంలో ఈ లోటును తప్పనిసరిగా మనకు ఒక steel plant యివ్వాలని కోరుతున్నాము. అంత క్లిష్టమయిన పరిస్థితులతో steel plant ను అడుగుతూ దానిని యిచ్చి తీరడానికి అవసరమైన మార్గాలు మనం చూపించాము. మొన్న ప్రధాన మంత్రిగారు యిక్కడకు వచ్చినప్పుడు legislatorsను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్న సందర్భంలో చూచాయగా ఒకమాట చెప్పింది. దానిని విపులీకరించకుండా మన resources ను బట్టి అది ఉంటుందా, ఉండదా అని ఒక సూచన చేసినది. నాకు దీనిమీద కొంచెం అనుమానం యింతకుముందే వచ్చినది. Fourth plan లో ste l plant అసలు దేశంలో లేనేలేదు. Fifth steel plant అని నేను గవర్నరు గారి ఉపన్యాసం అయిన తరువాత దానిమీద ఒక వ్యాఖ్యానం చేశాను. కాని మనం కోరుతున్నప్పుడు అది సాధ్యం అవునా కాదా, సాధ్యం కానప్పుడు మనం సూచించే మార్గాలు ఏమిటి అనేది కూడా ఆలోచించాలి. ఇప్పుడు ఉన్నటువంటి క్లిష్టపరిస్థితులలో నేను అనుకుంటున్నది సాధ్యం చేయగలం. సాధ్యం చేయడానికి మార్గాలు ఉన్నాయి. Financial resources ను కూడా మనం సమీకరించుకో గలము ఒక విషయం తీసుకుందాము. 1956 లో సోవియట్ గవర్నమెంటు భారతదేశానికి steel ఉత్పత్తి ప్రధానమైనదని గుర్తించినది. ఈ steel plant గాను ప్రతి సంవత్సరం విదేశాలకు పోనవసరం లేకుండా ఒక Heavy Machine Building Factory నొకదానిని రాంచిలో build చేస్తాము. అందులో మీకు అవసరమైన steel plant ను ఉత్పత్తి చేసుకోడానికి వీలు ఉంటుంది. One million tons steel plant ను ఆ heavy engineering project లో ఉత్పత్తి చేయగలరు అని ఒక సూచన చేశారు. దానిని ఆచరణలో పెట్టడానికి రెండవ ప్రణాళిక అంతా waste చేశాము. Economic weekly అనే Bombay పత్రిక అనాడే question చేసినది. Steel Plant చాల అవసరం అనుకున్న భారత ప్రభుత్వం Steel plant ను

అవసరమైనటువంటి material ను ఉత్పత్తి చేయగలిగిన plant ను ఆ Heavy Engineering Corporation లో ఉత్పత్తి చేయవలసిన factory ని మీరు ఎందుకు యింకా start చేయలేదు. దీనివల్ల మనం యితర దేశాల మీద మరింత ఎక్కువగా ఆధారపడవలసిన దుర్గతి పట్టబోతున్నది భారతదేశానికి అని హెచ్చరిక చేసినది. కాని దురదృష్ట వశాత్తు భారత ప్రభుత్వం Soviet Contries నుంచి aid తీసుకొన్నదే గాని aid ను వినియోగించుకోవడంలో మాత్రం దేశానికి అది అపరాధం చేసినదని నేను చెప్పదలచుకొన్నాను. ఆ కారణం చేతనే ఈ నాడు దేశంలో Steel Plant కావాలనుకుంటేసరి ఏదో ఒక దేశానికి పరుగెత్తాలి గాని మనం అంతట మనమే నిర్మించుకోగలిగే ఆ శక్తి సామర్థ్యాలను పొందలేకపోతున్నాము. ఇప్పటికైనా తప్పనిసరిగా భారత దేశంలోనే మనకు అవసరమైన విభాగాలనన్నిటిని చేసుకోడానికి వీలుకలిగే పరిస్థితులే రాబోతున్నాయి. ఇప్పుడు మనం కోరుతున్న Steel Plant ప్రభుత్వం అంగీకరించి దానిని ఆచరణలో పెట్టే దశ రెండు మూడు సంవత్సరాలలో రాబోయే సరికి భారత దేశంలో విశాఖపట్టణంలో మనం నిర్మించదలచు కొన్నటువంటి plant కు, భారత దేశంలోనే అవసరమైన భాగాలను చాలవాటిని ఉత్పత్తి చేయగలము. కాబట్టి foreign exchange కొరత అనేది దానికి ఆ రూపంలో అడ్డురాకూడదు, రావడానికి వీలులేదు అని నా ప్రథమమైన అభిప్రాయం. Foreign exchange అడ్డం పెట్టి విశాఖపట్టణం Steel Plant ను అడ్డుకోడానికి వీలులేదు. ఈ విషయం మనం చాల జాగ్రత్తగా గమనంలో ఉంచుకోవాలి. ఇది గమనంలో ఉంచుకుంటేనే మనం చేయబోతున్న ఆందోళనకు ప్రధానమైన అవకాశం ఉంటుందని నేను అనుకుంటున్నాను. ప్రాజెక్టు కాస్టుస ఎక్కువగుతున్నవిగదా, దానికి అవసరమైన రూపాయి రిసోర్సెస్ ఉన్నవా అనే సందేహం ఉన్నది. కేంద్రప్రభుత్వంతో సహా—అది తగుమైన సూచనలద్వారా అధిగమించగలమని నా అభిప్రాయం. ప్రతిరోజు పత్రికలు చూస్తుంటే ఈ Rupee resources కు Fertilizer Factories కూడ అడ్డురాబోతున్నవి. ఆనాడు అనుకొన్నదానికన్న ఈనాడు 58 కోట్ల రూపాయలు ఎవా Fertilizr Factories కు ఎక్కువ ఖర్చుచేయవలసి వస్తోంది. వాటి ఖర్చును తగ్గించుకోవాలి అని కేంద్రప్రభుత్వానికి ఆలోచన బయలుదేరింది. అసలు కేంద్రప్రభుత్వ ఆలోచనావిధానమే తప్పు అని నా అభిప్రాయం. 1959 లో అమెరికాలో ఉన్న చాలమంది విజ్ఞానపరులు New Republic లాంటి పత్రికలతో సహా—కొద్దిరోజులలో భారతదేశం ఆర్థికపరిస్థితిని ఎదుర్కోబోతుందని చెప్పినప్పుడు మనం ఆలోచించాల్సింది అప్పటినుంచే. ఏ విధంగా అధిగమించగలమో చెబుతాను. 1959 ఫిబ్రవరి 23 — 'New Republic' లో —

"An enormous accumulation of our local currency by the United States already taking place in the case of India will lead to profound and growing uneasiness and inevitably resulting from that accumulation in these newly independent countries.

Any substantially expanded P.L programme of the tune of 48% allocated for the economic development would become larger and larger, similarly looming larger and larger in relation to the total ty of the Indian Government budget, a sum increasingly hard to handle "

మన రూపీ రిసోర్సెస్—1959 నుంచి 66 వరకు యీ 7 సంవత్సరముల కాలములో అమెరికావారి ఎంబసీ చేతుల్లో చేరి ఉన్నవి. అవన్నీ మ్యూచుయల్లీ ఎగ్రీడ్ ప్రాజెక్ట్సుకు ఖర్చు పెట్టాల్సిన రిసోర్సెస్. నేను మన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను—యీ రూపీ రిసోర్సెస్ గురించి పదే పదే కేంద్రప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావాలి ఎక్యూములేట్ అయియున్న రూపీ రిసోర్సెస్‌ను యీ స్టీల్ ప్లాంటుకు ఎందుకు డైవర్ట్ చేయకూడదు? రూపీ రిసోర్సెస్ ఉన్నవి. వాటిని సక్రమంగా ఖర్చుపెట్టడం ఎట్లా అనేది ప్రశ్న. దీనికి మనం యిచ్చుకోవలసిన సమాధానం—అమెరికా అనేక కారణాలచేత భారతదేశం రిసోర్సెస్ అన్నింటినీ తన చెప్పుచేతుల్లో పెట్టుకొని మన ఎకానమీని తన యిష్టంవచ్చినట్లుగా ఆడించడానికి ప్రయత్నం చేస్తోంది కాబట్టే ఈనాడు విశాఖపట్టణంలో స్టీల్ ప్లాంటు లేకుండ పోతోంది అనేది గమనించాలి. విశ్వనాధంగారు చెప్పినదానిలో సత్యం ఉన్నది కాని దానికి మించిన సత్యం అక్కడ ఉన్నది. ఆ డైరెక్టుగా ఉన్న టార్గెట్‌ను కొట్టకపోతే మనకు రూపీ రిసోర్సెస్ రావు. ఈ పద్ధతిలో తప్పనిసరిగా మనం స్టీల్‌ప్లాంట్ కోరగలం. దీనికి అవసరమైన ఆందోళనా కార్యక్రమం ప్రభుత్వం, శాసనసభ ప్రజల సహకారంతో చేయాల్సిన అవసరం ఉన్నది. దీని విషయం జాగ్రత్తగా గమనించాలని కోరుతున్నాను.

ఇంకొక విషయం. మొదలు పెద్ద ప్లాంటు అన్నారు. ఆ తరువాత అసలు ప్లాంటు ఉంటుందా అనేది చెప్పటానికి భయపడి చిన్న ప్లాంటు అన్నారు. ఇంకా నాలుగు రోజులయినతరువాత అసలు లేదంటారా అనే భయం, ఎందుకంటే నాకు మొదటినుంచి అనుమానమే ఈ రూపీ రిసోర్సెస్ ఎక్యూములేట్ అవుతున్నా నాకు అనుమానమే—పబ్లిక్ సెక్టారులో మనకు రావలసిన ప్రాజెక్ట్సు రావడంలేదు. అయితే కేంద్రప్రభుత్వాన్ని డైరెక్టుగా ఒక ప్రశ్న వేయదలచుకున్నాను—ప్రపంచంలో ఎక్కడైనా చిన్న స్టీల్‌ప్లాంట్ అనేది ఫీజిబులా? ఫీజిబుల్ కాదు జపాన్‌లో, స్టీల్ ఉత్పత్తిచేసే దేశాలలో—సోవియట్ రష్యా, ఇంగ్లండ్, అమెరికా—ఎక్కడైనప్పటికి పెద్ద పెద్ద స్టీల్ ప్లాంట్సేకాని చిన్నవి లేవు. చిన్న స్టీల్ ప్లాంట్సుతో ఏదీ ప్రపంచంలో ప్రధానమైన శక్తిగా ఉద్భవించలేదు. ఏ ఇండోనీషియాలోనో, మలయాలోనో, సిలోన్‌లోనో—చిన్న స్టీల్ ప్లాంటు పెట్టుకున్నారంటే ఆశ్చర్యపడనవసరం లేదు. వారుకూడ శక్తి సామర్థ్యాలుంటే పెట్టుకొనవచ్చును కాని మన దేశంలో మూడు చిన్న స్టీల్ ప్లాంట్సు పెట్టి ఆ మూడింటికి అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెన్సెస్, మొత్తం ఎక్స్‌పెన్సెస్ అన్నీ డిస్ట్రిబ్యూట్ చేస్తే వచ్చే నష్టానికన్నీ, ఒకచోట ఒక పెద్ద స్టీల్ ఫ్యాక్టరీ పెట్టి దానికి అవసరమైన ఎక్స్‌పెన్సెస్ కేంద్రీకరించి అందులో 1.5 మిలియన్ టన్నులు కాకపోతే రామన్నకాలంలో 4 మిలియన్ టన్నులకుకూడ ఇంక్రీజ్ చేసుకునే దానికి ఉండే తేడా ఎవరైనా సామాన్య మానవుడు అర్థం చేసుకోగలడు జరిగే

విషయం ఈనాడు 8 స్టీల్ ప్లాట్సు వుంటే ఎకనామిక్‌గా ఫీజబుల్ కాదు. పొలిటికల్ నెసిసిటీనిబట్టి మూడు అంటున్నారు. పొలిటికల్ కరప్షన్ డిస్ట్రిబ్యూట్ అవుతుందిగాని, ఎకనమిక్ నెసిసిటీస్ పూర్తి చేసుకోలేము. విశాఖ పట్టణంలో పెద్ద స్టీల్ ప్లాంట్ వుండాలని, మూడు విభాగాలుగా తెగగొట్టడానికి వీలులేదని, పెద్ద స్టీల్ ప్లాంటుకు అవసరమైన రిసోర్సెస్ భారతదేశంలో వున్నవని ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను ప్రభుత్వానికి గట్టితనం కావాలి—గ్రిప్ కావాలి. అది ఆనాడు ఈజిప్షియన్ ప్రభుత్వం చూపించగలిగినట్లు—ఆనాడు అమెరికన్సు గాని, ఆంగ్లో-అమెరికన్స్‌గాని వారిమీద చేయదలచుకున్న ఎకనమిక్ దాడిని త్రిప్పికొట్టడానికి సూయజ్‌కాలువకూడా నేషనలైజ్ చేస్తామని ఏవిధంగా హెచ్చరించి తమ ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోనేట్లు వ్యవహరించారో ఆ విధంగా యీనాడు మన భారత ప్రభుత్వం ప్రజలు వ్యవహరించి అమెరికా ప్రభుత్వం అమెరికన్ రిసోర్సెస్ మన నెత్తిన దాడి చేయకుండ ఉండడానికి, మన ఎకనామిక్ డెవలప్‌మెంటును అరికట్టకుండ ఉండటానికి, నిదానంగా మనచేత స్టీల్ ప్లాంటు అవసరం లేదనో ఉందనో అనిపించడానికి వారు చేస్తున్న ప్రయత్నాలు వమ్ము చేయాలని కోరుతున్నాను. దీనిలో చాల పెద్ద ఇంటర్‌నేషనల్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ డిప్లొమసీ ఇమిడియున్నదని జాగ్రత్తగా గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను మనం ఏవిధమైన తొందరలేకుండ ఫారిన్ రిసోర్సెస్ రూపీ రిసోర్సెస్ సాధించుకోగలం, విశాఖపట్టణంలో తప్పనిసరిగా స్టీల్ ప్లాంట్ నిర్మించుకోగలమనే విషయాన్ని గమనించాలని తద్వారా బ్రహ్మానందరెడ్డిగారు ఇక్కడ ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఇప్పుడు ఆమోదించబడుతున్నదానిని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకొని యీనాడు యీ తీర్మానానికి ఆంధ్రదేశంలో ఉన్న మొత్తం జనాభా—చిన్న పిల్లల మొదలు పెద్దవారివరకు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్న యీ తీర్మానాన్ని కేంద్రప్రభుత్వం ఏ పొరపాటున చెక్కలు ముక్కలు చేసినా, ఎత్తివేసినా, ప్రమాదం ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఆంధ్రులని పేరు అగుపడేటప్పటికల్లా ఎందుకో తెలియదుగాని—కేంద్ర ప్రభుత్వానికి, ఇతర రాష్ట్రాల పెద్దలకు ఎందుకు కన్ను కుడుతుంది. కారణం, వీరు త్యాగమూర్తులని అవసరం వస్తే తప్పితే కదలరని, కదిలితే ఆగరని, అంతవరకు పెద్దలు నిద్రపోతూ ఉంటారని ధైర్యం. స్టీల్‌ప్లాంట్ మనంగా మనం కోరలేదు. అది వస్తుందని తెలిసింది. దానికోసం జరిగిన కథ అంతా పెద్దలు చెప్పారు. సుబ్రహ్మణ్యంగారు ఇక్కడకు వచ్చినపుడు మేము మాకు ఏమీ లేకుండా చేశారేమని అడిగితే— నేను పొలిటీషియన్‌ను కాదా, మీకు లేకుండా ఎట్లా వస్తుంది, మీకు స్టీల్‌ప్లాంటే వస్తుంటే, మీరు యీ హెవీ ఎలక్ట్రికల్స్‌యొక్క భాగాలుకోసం ఎందుకు పోట్లాడుతారు—అన్నారు. తర్వాత, సంజీవరెడ్డిగారు కేంద్ర మంత్రివర్గంలోకి వచ్చారు. "మీరు ఆంధ్రదేశంనుండి మంత్రిగా వెళ్ళారు, మీరు ఉక్కుమనిషి, మీరు ఆంధ్రదేశానికి ఉక్కుఫ్యాక్టరీ యిస్తారా, లేక తుక్కుమంత్రి చేస్తారా, ఏమి

చేస్తారు" అని అడిగాము. వారు మంత్రిగా అయిన తర్వాత, యిక్కడకు వచ్చినపుడు వెంకట్రామయ్యగారి ఇంట్లో డిన్నర్ పార్టీ అరేంజ్ చేశారు దానికి మేమంతా వెళ్లాము. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు. మేము అంతా కలిసి—మన ఉక్కు ఫ్యాక్టరీ ఏమయినదని అడిగాము. "ఏమయ్యా—తొందరపడతా రేమిటి? ఏమి? హాస్పేట మనది కాదూ"? అని అన్నారు. ఈ సంగతి బయట చెప్పట మెందుకని మేము ఊరుకొన్నాము. మరురోజు డక్కన్ క్రానికల్‌లో వచ్చింది. అప్పుడు నేను ముఖ్యమంత్రిగారిని అడిగాను. ఇదివరకు మద్రాసు రాష్ట్రంలో రాయలసీమలో ఒక భాగంగా హాస్పేట ఉన్నదికదా, అటువంటప్పుడు అక్కడ పెట్టినప్పటికి, మన ఆంధ్రప్రభుత్వం సంతృప్తిపడటానికి తయారుగా ఉన్నదా—అని అడిగాము. హాస్పేట ఎప్పుడు పోయింది, ఇక మనకు ఎక్కడ సంబంధం?—అని అన్నారు. తర్వాత కన్‌సార్టియమ్ ఎపాయింట్ అయింది ఎపాయింట్ అయినపుడు చాలా అనుమానాలు ఉన్నాయి. అపుడు నేను ఆరిపోర్టు వస్తుందేమో నని ఎదురు చూశాను. నేను హెల్సింకీ వెళ్ళటానికి ఢిల్లీ వెళ్లిన రోజున రిపోర్టు వచ్చింది. దానికోసం నేను సంజీవరెడ్డిగారిదగ్గరకు వెళ్లాను. అతుల్యఘోష్‌గారికి జబ్బుగా ఉన్నదని తెలిస్తే వారు వెంటనే విమానంలో వెళ్ళటంవల్ల వారిని కలవటానికి వీల్లేకపోయింది. తర్వాత పి.ఎ గారు నాకు ఫోన్ చేశారు; వారు చాలా అర్జంట్‌గా వెళ్లారు. రేపు వుండేటట్లు అయితే మీరు కలవండి, మాట్లాడుతారు అన్నారు. స్టీల్‌ప్లాంట్ రిపోర్టు వచ్చిందికదా, దానికోసం అడిగాను, అని అంటే స్టీల్‌ప్లాంట్ రిపోర్టుగురించి ప్రెస్‌కు ఇచ్చారుకదా—అని అన్నారు. నేను హెల్సింకి, సోవియట్ యూనియన్ వెళ్లిపోతున్నాను, అందువల్ల తమరిని కలవటానికి వీల్లేకపోయింది, యీమాత్రం మీరు చెప్పినందుకు బాగానే ఉంది. ఆ రిపోర్టుకూడ వచ్చింది, దానిని మీరు అమలు చేసేటట్లు చేస్తే చాలా బాగుంటుంది—అని నేను ఉత్తరం వ్రాశాను. అక్కడనుండి మనం చేయకుండా ఎట్లా పోతాం? అన్నారు. కాని, ఇక్కడకు వచ్చినపుడు ఇది చెప్పారు. తర్వాత లాల్‌బహదూర్ శాస్త్రిగారు పోయారు. అసలు యీ హాస్పేట అన్నది అపుడు ఆనాటి ఉపన్యాసంలో ప్రారంభమయినది. ఇక స్టీల్‌ఫ్యాక్టరీ హాస్పేటలో సాధిస్తామని వారు అంటున్నారు. మనం ఎక్కడకు వెళ్ళినా ఇదే సమస్య మనకు నీరు కావాలంటే—నీరు లేకుండా నాగార్జునసాగర్ ప్రాజెక్టు చేసుకో మంటారు. పోచంపాడు ప్రాజెక్టు కావాలంటే, నీరు లేని ప్రాజెక్టు మీరు కట్టుకోండి, మేముమాత్రం డబ్బు ఇవ్వము అంటారా? శ్రీశైలం ప్రాజెక్టు కావాలంటే "ఇందులో తగాదాలు ఉన్నవికనుక" ఆగమంటారా? రాయలసీమ సమస్య వచ్చినా, తెలంగాణా సమస్య వచ్చినా, ఎక్కడ ఏ సమస్య వచ్చినా ప్రాజెక్టులుమాత్రం లేవా? విశాఖపట్నంలో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు లేవని అనుకొంటున్న సమయాలలో ఎవరివల్లకాక, సహజసిద్ధంగా ఏర్పడినటువంటి పోర్టు వల్ల స్టీల్‌ప్లాంట్ వస్తుంటే—దానికి కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా ఉందా? కామరాజ్ ఇక్కడకు వచ్చి ఉపన్యాసం ఇచ్చినపుడు ఏమి చెప్పారు? దానికేముంది, రీ ప్రాజెక్టులు వంచుకోవచ్చుకదా—అని అన్నారు. నేను అడుగుతున్నాను. మొట్టమొదట సేలం ప్రాజెక్టు ఎక్కడనుండి వచ్చింది? సేలం ప్రాజెక్టు

నిరుపయోగం అని అనుకొంటూంటే, ఈస్ట్ జర్మనీతో వారు సంభాషణ జరుపుతూ, మీకు రికగ్నిషన్ ఇస్తామనిచెప్పి, వారిచేత మొత్తం వర్క్ చేయించారు. వారు యిబ్బందిపడి ఏదో కాస్త పనిచేసినా, అది సంతృప్తికరంగా లేకపోతే, తర్వాత వారిని వదలిపెట్టి, వెంకట్రామన్‌గారు జపాన్ వెళ్ళారు. జపాన్‌చేత ఇది బాగానే ఉంది అని అనిపించుకొన్నారు అసలు సమస్య ఇందులో ఏమి ఉన్నదో, లేదో తేలటంలేదు. వారి రిపోర్టు చదవండి, కావాలంటే నేను ఇస్తాను. అసలు అక్కడ పని జరుగుతున్నదో లేదో అన్నది వారికే తెలియటంలేదు. కాని—అది మాకు కావాలి—అని వారు అన్నారు కనుక నాడార్‌గారు కాదనలేని స్థితిలో ఉన్నారు. సుబ్రహ్మణ్యంగారు కాదనలేని స్థితిలో ఉన్నారు. చివరకు కన్‌సార్టియమ్ రిపోర్టు వచ్చింది. రిపోర్టు వచ్చినపుడు—సుబ్రహ్మణ్యంగారు, సంజీవరెడ్డిగారు చెప్పారు—మేము ఏమీ ముట్టుకోము, కమిటీ ఏమి చేస్తే, అదే చేస్తాము అన్నారు. తర్వాత కృష్ణమాచారిగారు అక్కడ వుండి, మధ్యప్రదేశ్‌వారిని అది కోటి తీసుకోండి అన్నారు. మధ్యప్రదేశ్‌లో మొట్టమొదట మినిస్టర్ అడగలేదు. సెక్రటరీ అడిగారు. మనం ఇక్కడ గవర్నమెంట్, ప్రజలు, అడుగుతున్నదానికి జవాబు లేదు. అక్కడ సెక్రటరీయో, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీసో అడిగితే—దానికి ప్రధాన పార్ట్ ఇచ్చి, టి. టి. కృష్ణమాచారిగారు బైలదిల్లా ఓర్ ఏరియాగా ప్రారంభించమని చెప్పారు. మొన్న ఇందిరాగాంధిగారు వచ్చారు. వారు వచ్చినపుడు మన ఆంధ్రదేశం మొత్తం ఏవిధంగా ఉందంటే—డబుల్ బరస్ట్ అయ్యే పరిస్థితిలో ఉంది. అది మరచిపోవద్దు. విశాఖజిల్లా—ఆంధ్రదేశ ప్రజలకు ఇది ఒక జీవన్మరణ సమస్యగా వుంది. వారు మొన్న చూపించిన ప్రదర్శనలకు నిజంగా వారందరిని అభినందించవలసిన అవసరం ఉన్నదని చెబుతున్నాను. వాళ్ళు చూపించిన ఇండిగ్నేషన్‌కు ప్రతిఫలం చూపించవలసిన పరిస్థితి ఆంధ్రదేశంలో అందరికీ ఉంది. ఇవాళ చాలా సంతోషము. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు తీర్మానం తెచ్చారు. మనమందరం ఏకగ్రీవంగా ఒప్పుకొంటున్నాము. మనం తీర్మానం చేయటం కాదు. దీనిని ఆచరణలోకి తీసుకువచ్చేటప్పుడు ఏకగ్రీవం కావాలి. ఇపుడు ఆల్ పార్టీస్ కమిటీ వుంది. ఇపుడు కాంగ్రెస్‌పార్టీ ఎక్స్‌క్లూడ్ అయి ఉంది. ఇవాళ రిజల్యూషన్ ప్రకారం ఆల్ పార్టీస్ అంటే—ఇది ఆంధ్రా నేషనల్ రిజల్యూషన్ అయినది. మేము ఇందిరాగాంధిగారిని అడిగాం. వారు డబ్బుసంగతి అవన్నీ చెప్పారు నేను ఒక సంగతి చెప్పాను. "మీరు ఒక మాట చెప్పండి, మీరు డబ్బులేదని అంటున్నారు; డబ్బు సంగతి మీరు చూస్తారు; కనీసంగా ప్లేస్ ఫిక్సప్ చేయండి. పెట్టదలచుకొన్నప్పుడు ఇక్కడ పెడతామని చెప్పండి" అని అడిగితే దానికి వారు జవాబు ఏమి చెప్పారో తెలుసా? ఇప్పుడు మెరుగనుక చెపితే అంతా పోట్లాడరా? అని అన్నారు. మనం నీళ్లు అడిగితే, నీళ్లు ఇస్తే అంతా పోట్లాడరా అని నీళ్లు ఎగరకొడతారు పరిశ్రమలు ఇవ్వకుండా ఎగకొడతారు. మహారాష్ట్రకు ఇచ్చేవాటికి ఏమీ అడ్డం రావు, ఆదేమని ఢిల్లీలో అడిగితే సౌత్‌కు ఇచ్చాము అంటారు. సౌత్ అంటే ఆంధ్రరాష్ట్రం మినహాయించిన సౌత్ మాత్రమేనా? మీరు ఎందువల్ల ఆంధ్రులకు ఆవేశం ఎక్కిస్తారని అడుగుతున్నాను. ఆంధ్రులు చాలా నిద్రపోతున్న జనం. తెలుగువారా అంటే ఆశలేని ప్రజలు

"ఏమండి, మీరు చెప్పిందంతా బాగానే వుంది, ఆంధ్రులు అడిగితే యీ అన్యాయమంతా వస్తుంది" అని ఇందిరాగాంధిగారిని అడిగాము. "నో-నో-ఆ పాయింట్ రెయిజ్ చేయకండి .. మేము అట్లా ఆలోచించటం లేదు,—" అని అన్నారు. ఆంధ్రులకు మనకు పలుకుబడి ఎంత అంటే వరండా క్రింద తప్పితే, వరండాపైన, ఆఫీసులలో మన పలుకుబడిలేదు మన మంత్రులు ఉన్నారు రాష్ట్రపతి మనవాడు. ఇదివరకు ఉక్కుమంత్రి మనవాడు ఇప్పుడు ఆయన ట్రాన్స్‌పోర్టు మంత్రి అయినారు. ఇండస్ట్రీస్ మినిస్టరు మనవాడు కో-ఆర్డినేషన్ మినిస్టర్ రఘురామయ్య మనవాడు. వాటర్ అండ్ ఇరిగేషన్ మినిస్టర్ మనవాడు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:—వారు కాంగ్రెసువారు

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య —కాంగ్రెస్‌వారు కాకపోతే ఎవరు ఉంటారు? వారు కాంగ్రెసువారు కావటంవల్ల ఏమిగతి పట్టిందంటే వారు ఇక్కడ ఆంధ్రులు అవుతున్నారు. అక్కడకుపోయి నాన్ ఆంధ్రాస్ అవుతున్నారు. అదే సమస్య వాళ్లందరి తోకలు పట్టుకొనివెళ్లి స్వయం పరిస్థితి లేక వారికి అడగటానికి దమ్ములేని పరిస్థితిలో ఇక్కడి కాంగ్రెస్ శక్తి ఉంది. అక్కడ కాంగ్రెస్ శక్తి వుంది కాని జరిగేది ఏమీ లేదు మీవాడు అక్కడ ఉన్నాడు కదా అంటే మేముఎప్పుడైనా వెడితేవాళ్లఇంటికి భోజనానికివెళ్లాలి, అంతే. అంతకంటే ఏమీలేదు. ఈ ఆంధ్ర నాయకత్వంలో వచ్చినలోపం ఎక్కడ వున్నదంటే ఇక్కడ మాట్లాడినప్పుడల్లా మనవైపు మాట్లాడుతున్నారు. ఇపుడు నాయకత్వంలో కొంత తేడా వచ్చింది. ఆల్ ఇండియా నాయకత్వం కావాలని కొందరు, స్టేటు నాయకత్వం వరకు చాలు అనుకొనేవారు కొందరు. అందువల్ల మాకు కాస్త ఉపయోగం ఏమిటంటే స్టేటు నాయకత్వం ఎస్టాబ్లిష్ కావటానికి రాష్ట్రం మొత్తంగా ఒక ఉద్యమం నడిపితే, దానివల్ల వారూ ఎస్టాబ్లిష్ అవుతారు. ఆంధ్రులకు కొంత ఉపయోగం జరుగుతుంది, అందువల్ల నేను మనవిచేస్తున్నది—కేంద్ర ప్రభుత్వానికి ఖచ్చితంగా చెప్పాలి. ఆంధ్రుల విషయం వచ్చినపుడు మీరు ఎందువల్ల చిన్నచూపు చూస్తున్నారు? చిన్నచూపు చూసినందువల్ల మేము నష్టపడుతున్నాము నష్టపడటమేకాదు, ఆవేశం జనంలో ఎక్కువ అయిపోతున్నది. దాని ఫలితం మనం అనుభవింపక తప్పదు. ప్రతి తడవా ఏ సమస్య వచ్చినా, మనకు బిట్రయలేనా? కృష్ణగోదావరి వాటర్ సమస్య వస్తే, ఫరవాలేదులే అని 800 చొప్పునతీసుకొని తక్కినదంతా వదలి పెట్టాము. ఈ తీర్మానం చేయటంలో ప్రధానమైన సంతోష విషయం ఏమిటంటే ఏకగ్రీవంగా స్ట్రాంగ్‌గా అడుగుతున్నాము. అయితే మనం అడిగినదానికి సాంక్టిటీ ఏమిటని అడుగుతున్నాను. మనం చాలా తీర్మానాలు చేస్తున్నాము. తీర్మానాలు చాలా వస్తాయని వారికి తెలుసు. ఇవాళ మైసూరులో కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్న వారు డబుల్ రోల్ ప్లే చేస్తున్నారు. లోపల నిజలింగప్పగారు, బయట కాంగ్రెస్ కమిటి, జట్టి అనే ఆయన జిల్లా కాంగ్రెస్ కమిటి తీర్మానం చేసిందట, అందువల్ల ఆయన రాజీనామా చేశారు. బోర్డర్ ఇష్యూమీద వారు రిజైన్

చేశారు. అటువంటప్పుడు కాంగ్రెస్ ఏమయింది? వారు తమకు కావలసిన వాటికోసం అన్నీ చేస్తున్నారు కాని మనలను మాట్లాడవద్దని అంటారు అటువంటప్పుడు మనం మహారాష్ట్రకు పోతున్నామా, కేరళకు పోతున్నామా? రాష్ట్ర వ్యతిరేకమైన నాయకత్వంలో వచ్చిన చిక్కులను సర్దుకోవటం ఎట్లా అని కేంద్ర ప్రభుత్వ ఇండస్ట్రీస్ మంత్రి సంజీవయ్యగారు ఒకరోజు ఒక ప్రకటన చేశారు. గోవాలో, సేలంలో, హాస్పేటలో చిన్న చిన్న ఇనప ఫ్యాక్టరీలు పెడతామన్నారు. అందులో విశాఖపట్నం ఉన్నదా? అని పెతికాను. అది మినహాయించారు. బహుశా ఆంధ్రలో పెద్దది ఉంచాములే అని చెప్పటానికి ఉద్దేశించారేమో నాకు తెలియదు. ఆ మూడు చెప్పారు, విశాఖది వదలి వేశారు. అసలు చివరకు ఇది లెక్కలోంచి జారిపోందేమోనని ఇందాక మిత్రులు చెప్పారు మనమంతా ఆంధ్రప్రజల ప్రతినిధులుగా యీ తీర్మానం ఏకగ్రీవంగా చేస్తున్నాము ఇండైరెక్టు డెమాక్రసీలో ఇవ్వటమే కాకుండా, డైరెక్టు డెమాక్రసీ క్రింద ప్రజానీకం అభిప్రాయం సేకరించి, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు మనం వెళ్లి, మహాసభలు సమావేశాలు చేసి ఆ జనం యొక్క అభిప్రాయాన్ని కూడ దీసుకురావాలి. ఈ పద్ధతి పూర్వంలేదా అంటే ఉన్నది. మనకు స్వరాజ్యం కావాలని అందరికీ తెలుసు అందరూ కావాలని అంటున్నప్పుడు ఊళ్లు తిరిగి గాంధీగారు ఉప్పు సత్యాగ్రహానికి దండయాత్ర ఎందుకు చేశారు? ప్రజాభిప్రాయాన్ని సమీకరించి ఉద్రూతలూగించేటటువంటి ఆవేశంలో ప్రజలను ఉంచితే అది ప్రభుత్వానికి అర్థం అవుతుంది. మనము Central Government కు ఎన్ని telegrams ఇచ్చినా అవి పనిచేయవు. వారికి పనిచేసే టెలిగ్రాములు అట్లా రైలు పట్టాల తప్ప ఇంకేమీ పనిచేయవు. రైలు పట్టాలు ఇక్కడ ఊడదీకండి, వెంటనే అక్కడ వెలుస్తుంది. అంతేగాని మీరు 6000 telegrams ఇచ్చినా వారికి అవి అగుపడవు. దానికి ఉదాహరణ చెప్పుతాను నందాగారి దగ్గరకు నాగార్జునసాదర్ విషయమై పోయినప్పుడు వారన్నారు, మీ తీర్మానాలు కట్టలకు ఉన్నాయండి, ఏమి చేయను అన్నారు. తరువాత పొట్టి శ్రీరాములు పోయిన తరువాత హడావిడి జరిగి దేశమంతా కదిలేటప్పటికి, రైళ్లన్న ఇక్కడ ఆగిపోయేటప్పటి కల్లా వెంటనే telegram వచ్చింది ఆంధ్ర రాష్ట్రము వచ్చిందని, అందువల్ల ఈ దురదృష్టము ఎమిటి అని అడుగుతున్నాను. మనము ఆందోళన కావాలని కోరడం లేదు. మమ్ములను క్షేమంగా ఉంచండని కోరుతున్నాము. ఇదివరకు చేశాము ఆందోళన, కాని చేయాలని చేయలేదు. కాని, చేయవలసినటువంటి పని చేయకుండా పోతే ఆందోళన చేయలేనటువంటి వారు అసమర్థులు, చేతగాని వాళ్లు, అరుస్తారు గాని పనికిరారు అనేటటువంటి విధంగా మీరు చూచేటట్లయితే, ఆంధ్ర దేశం మాత్రం నిద్రపోదు అని చెప్పవలసిన అవసరం ఉన్నది. అందువల్ల బ్రహ్మానందరెడ్డిగారికి మరొకసారి అడుగుతున్నాము. తీర్మానం మనం చేసినట్లుగా ఈ వేళ అన్ని పార్టీలు ఈ తీర్మానాన్ని ఒప్పుకొన్నాము అందరు కలిసి తీర్మానం చేశాము. కాని ఈ తీర్మానాన్ని ప్రజలముందు తీసుకుపోకుండా దీనికి ప్రజా sanction లేకుండా ఆ ప్రభుత్వం వింటుందని మాత్రం నమ్మకంలేదు. ఆ బాధ్యత అంతా

బ్రహ్మానంద రెడ్డిగారు తీసుకోనేటట్లయితే చాలా సంతోషము లేదంటారా, బహుశ అది సాధ్యం కాదు. ఎందుకంటె ఆయన పూర్తిగా ప్రయత్నిస్తారు. ఇదివరకు మంత్రులంతా ప్రయత్నించారు, వీరూ ప్రయత్నిస్తారు. కాని ఇక్కడ నుంచి action కావాలి. నేను ప్రజానీకాన్ని అడుగుతున్నాను. మేము ఏకగ్రీవంగా ఒప్పుకొంటున్నాము. కేంద్ర ప్రభుత్వము, ఇందిరాగాంధిగారు ... మీకు డబ్బు ఎప్పుడు వస్తుందంటారా, అది నాదికాదు బాధ్యత మీరు దిగితే నేను చెప్పతాను. డబ్బు ఉన్నదా లేదా అనేది మీది బాధ్యత డబ్బు ఉన్నదా ఎప్పుడు వస్తుందో పెట్టండి. కాని ఒకటి decide చేయండి, ఇది విశాఖపట్నానికి fix up చేశామనంటికి అది అనడానికి ఎందుకు వీలులేదు. Elections లో ఆవేశములో ఏమైనా .. .. . నీళ్లకు ఎలెక్షన్స్, projects కు ఎలెక్షన్స్, boundaries కు ఎలెక్షన్స్, అన్నిటికి ఎలెక్షన్సు అయితే ఇక నడిపేది ఏమిటి అందువల్ల elections కోసం భయపడేటట్లయితే. ఇక్కడ elections కోసం తయారై కూర్చొంటారు. అందువల్ల elections issue తీసుకురావద్దు అంటున్నాను ఇది ఆంధ్ర రాష్ట్రంలో అన్ని పార్టీలు ఒప్పుకొన్నాయి. ఇది Andhra against others ఇది తీవ్రమైన సమస్య, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి వివాదం క్రింద ఉన్నది. ప్రస్ఫుటం కావలసినటువంటి అవసరం ఉన్నది. ఆ విధంగా నిర్ణయించేటటువంటి పరిస్థితిలో మమ్ములను పెడతారా, దానికి మాత్రము ఆంధ్ర ప్రజానీకం సింహ స్వరూపంతో జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నది. కాబట్టి ఆ స్థితి రాకుండా, జాగ్రతగ వుండండి అని చెప్పుతూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, దీనితో మనము ప్రజాభిప్రాయాన్ని కూడా చేర్చాలని, దీనిని అందరు ఏకగ్రీవంగా ఒప్పుకొని విశాఖపట్నంలో Steel factory ప్రారంభించే వరకు ఏ ఆంధ్రుడు నిద్రపోడు అని చెప్పుతూ నేను హృదయ పూర్వకంగా దీనిని బలపరుస్తున్నాను

శ్రీ టి. కె ఆర్. శర్మ —అధ్యక్షా, ఈ తీర్మానంలో ఉండేటటువంటి ముఖ్యమైన విషయాలలోగాని, ఇందులో చూపించినటువంటి కారణంలోగాని, ఈ నాడు కేంద్రప్రభుత్వం చూపించేటటువంటి వైఖరిలోగాని, వేరే విధంగా ఇంకొక అభిప్రాయం ఉండేటటువంటి సభ్యుడు అంటూ ఈ అసెంబ్లీ లేదు అనేటటువంటిది నిర్వివాదాంశము. ఏది ఎట్లయినా, Congress Benches చాలా ఖాళీగా ఉన్నాయి. వారు యింకా కొంచెము ఎక్కువ శ్రద్ధ చూపిస్తే బాగుండేదేమో, ఆంధ్రరాష్ట్రం ఏర్పడడం అనేటటువంటిదే ఒక చరిత్ర, అది ఏ పరిస్థితులలో ఏర్పడిందో ఒకసారి గుర్తుపుంచుకొన్నట్లయితే కేంద్రానికి ఆంధ్రకు ఏదో ఒక విధంగా ఒక ప్రత్యేక పరిస్థితి, ప్రత్యేకమైనటువంటి relationship ఆదినుంచే ప్రారంభం అయినట్లు కన్పడుతున్నది. ఇంతకుముందు గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం కావాలని కొన్ని దశాబ్దాలుగా ప్రయత్నం చేసినటువంటిది స్వరాజ్యం వచ్చిన తరువాత, కాంగ్రెసువారు ఏలేటటువంటి రోజులలో కూడా ఆంధ్ర రాష్ట్రము అన్ని విధాలా అవసరమని చెప్పేటటువంటి వాళ్ళు వుండగా, ఆంధ్ర రాష్ట్రం కావాలని అందరూ తీర్మానాలు pass చేస్తూ reports మీద reports తీసుకురావడం ప్రారంభించారు. ఆ

reports వచ్చిన తరువాత కూడా అది ఏర్పడాలంటె, మనము పొట్టి శ్రీరాములు వారిని ఆహుతి తీసుకొంటే ఆంధ్ర రాష్ట్రం మనకు ఏర్పడలేదు అనేటటువంటిది మనకు చరిత్ర ఘట్టము, అదేవిధంగా మనము ఇది మనము ఎంత అడిగినా అట్లాగే ఉందని ఇంతకుముందు చెప్పినటువంటి మిత్రులు వివరించారు. మొన్న మొన్న, recently, మనకు Railway zone కావాలంటె, ఎటువంటి Railway of zone మనకు ఏర్పడిందంటే అది trunkated Railway zone, Waltair Guntakal లేకుండా, అది ఏదివున్నా సరే, మనకు ఇక్కడ ఉండేటటువంటి స్థానిక ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవిధమైనటువంటి పద్ధతి ఏర్పాటుచేశారు, అధ్యక్షా ఏదో లెండి వచ్చిన వాటికి తీసుకొని తరువాత చూస్తాము అనేటటువంటి ధోరణి. ఈ పద్ధతులలోనే ఏర్పడింది. ఇంతకుముందు విశ్వనాథం పంతులుగారు చెప్పినట్లు river water disputes వచ్చినప్పుడు, వచ్చినంతమట్టుకు తీసుకొని తరువాత ఆలోచిస్తాము అన్నారు. Railway zone వచ్చినప్పుడూ, వచ్చినంతమట్టుకు తీసుకొని తరువాత ఆలోచిస్తామన్నారు Steel Plant విషయంలో కూడా, ఈ నాడు ఈ తీర్మానంలో మాత్రం చాలా ఘాటు అయినటువంటి పదాలు ముఖ్యమంత్రి గారు పెట్టారు. బాగానేవుంది, కాని మనము అక్కడ మాట్లాడేటప్పటికి, మరి సగానికి వచ్చినాసరే ఎక్కడికి వచ్చినాసరే, అక్కడనుంచి ప్రారంభిస్తాము, తరువాత ఆలోచిస్తాము అనేటటువంటిది జరుగుతుంది అనుభవములో చూస్తు న్నాము, ఆంధ్ర ప్రజానీకానికి ఎక్కడికి వచ్చిందో అక్కడికి మాత్రం తీసుకొని, మరల ఏమైన చేస్తాము అంటారు, కాని తరువాత ఏదీ జరగడంలేదు, అనేటటువంటిది రూఢి అయిపోయింది ఈ నాడు సంపూర్ణంగా integrated, fully equipped Steel Plant విశాఖ పట్నంలో మనం సాధించుకోడానికి ఏలాంటి ప్రయత్నం చేయలేక పోయినట్లయితే, చిన్న Steel P'ant లో ప్రారంభించుకొందాము అనో, సగముదానిలో ప్రారంభించుకొందామనో, అనేటటువంటి ఒక రాజకీయ వ్యవహారం లాగా దీనిని మనము పరిష్కరించడానికి పూనుకొన్నట్లయితే మాత్రం మనము ఆంధ్రదేశానికి పెద్ద ద్రోహము తలపెట్టినట్లు మాత్రమే అవుతుందని నేను మనవిచేస్తున్నాను. పైగా, ఎప్పుడైతే, భేదాభిప్రాయాలు బొత్తిగాలేవో, అన్ని పక్షాలవారు ఆంధ్ర ప్రజానీకమంతా కోరుతూ ఉండెటటు వంటి ఈ ప్రధానమైన విషయంలో దీనిని సాధించడానికి ప్రభుత్వము అమలు జరుపవలసినటువంటి కార్యక్రమం ఏమిటి, ప్రభుత్వం చేయగలిగిందేమిటి, ఈ నాడు ప్రభుత్వము, ప్రతిపక్షాలు అందరు కలిసి ప్రజానీకాన్ని కూడగట్టుకొని, ముందుకువెళ్ళి దీనిని సాధించడానికి చేయగలిగినటువంటి కార్యక్రమం ఏమైనా ఉన్నదా అనేటటువంటిది ఆలోచించాలి. ఇంతకుముందు సూచించారు, ఈ నాడు మైసూరులో జరుగుతూ ఉండేటటువంటిది ఏమిటి మరి ఇతర రాష్ట్రాలలో మాత్రం, ఏదైనా వాళ్ళకు కావలసినటువంటిది సాధించుకోడానికి, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పటికి ప్రభుత్వ పక్షముగా ఉన్నప్పటికి, ప్రతిపక్షాలు, ప్రజలందరికి సంబంధించినటువంటి సమస్యగా ఏర్పడిన పరిస్థితులలో పరిష్కరించడానికి మిగతావాళ్లు ఏమిచేస్తున్నారు అనేటటువంటిది అనేదికూడా మనము చూస్తున్నాము. కనుక ఇంతకుముందు

చెప్పిన మిత్రులు, నాయకులు, మిగతా వాళ్లందరుకూడా అదే చెప్పారు ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లోకూడా ఇది సాధించడానికి, దీని కార్యాచరణకు పూనుకోడానికి ప్రధానంగా ప్రభుత్వ పక్షములో ఉండి, ముఖ్యమంత్రిగా ఉండేటటువంటి ఈ అసెంబ్లీకి నాయకత్వం వహించినటువంటి ముఖ్యమంత్రిగారు ఎందుకోసం దీనికి నాయకత్వం వహించి, దీనిని ముందుకు తీసుకుపోవడానికి పూనుకోరు ? ఇంతకు ముందు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు, ఆంధ్ర నాయకులంతా, కేంద్రంలో మంత్రులుగాపోతే అక్కడవారు ఆంధ్రులుగా ఉండడంలేదని, మారిపోతున్నారని.

*( Mr. Deputy Speaker in the Chair )*

అధ్యక్షా, వాళ్లు అక్కడ ఆంధ్రులు కాకుండా మారిపోతారు అనేటటువంటి దేదీ లేదు, అక్కడికి పోయెటప్పటికీ వాళ్లకు ఉండేటటువంటి ఉద్యోగాలు ఉంటాయో ఊడుతాయో అనేటటువంటి భయము మాత్రం ఏర్పడుతుంది. కాబట్టి అక్కడ ఇతర వర్గాలవారు బలంగా ఉండేటటువంటి వారు ఉన్నట్లయితే, నేను ఒకవేళ గట్టిగా అన్నట్లయితే, ఆ ఇతర వర్గాలలో ఉండేటటువంటి వారు నాకు ఇక్కడ ఉండేటటువంటి ఉద్యోగంలో నన్ను ఉంచుతారో లేదో అనే భయముతో ఏర్పడి నటువంటి కుటిల రాజకీయాలుతప్ప, అక్కడికిపోయిన తరువాత ఆంధ్రుడు ఆంధ్రుడు కాకుండాపోతాడు అనో, లేకపోతే తమిళులు, తమిళనాడు వాళ్లుగా కాకుండా పోతారనో లేక మహారాష్ట్రులు, మహారాష్ట్రులుగా కాకుండాపోతారనో అనేటటువంటిదేమీ లేదు. బలాబలాలనుబట్టి, వాళ్లయొక్క కుట్ర రాజకీయాలు బట్టి, ఏర్పడినటువంటి పరిస్థితులలో మొత్తానికి ఆంధ్రులు ఎవరుగాని కేంద్రంలో వారు ఉన్నప్పటికి, వారు ఆంధ్రా interests ను safeguard చేయడంలేదు అనే టటువంటిది మాత్రం ఈ నాడు బ్రహ్మాండంగా రుజువు అయినటువంటి పరిస్థితి నిజంగా ఈ నాడు ఆంధ్ర ప్రజానీకం అంతా కోరుతూ ఉండేటటువంటిది ఏమిటి, ఇక్కడ ఉండేటటువంటి ప్రజాప్రతినిధులు వీళ్లేకాకుండా, ఈ నాడు కేంద్రంలో ఉండేటటువంటి ఆంధ్ర మంత్రులు ఆంధ్ర ప్రదేశ్ నుంచి వెళ్లిన పార్లమెంటు సభ్యులు, Cabinet Ministers వగైరా ఈ నాడు ఈ issu మీద ఎందుకోసం తీవ్రమైనటువంటి ఒక stand తీసుకొని, మీరుగనుక విశాఖపట్నంలో దీనిని ఏర్పాటుచేయకపోతే మేమందరు రాజీనామాలు ఇస్తాము అని బెదరించేటటువంటి పరిస్థితి ఎందుకు తీసుకురాకూడదని మాద్వారా నేను ప్రశ్నిస్తున్నాను. కాబట్టి, దీనికి ఒక తీవ్రమైన స్వరూపమివ్వాలి. దీనికి ఒక నిర్మాణ కార్యక్రమం ఇవ్వాలి ఈ విషయంలో ప్రజానీకన్నంతా సంఘటితపరచి ఇది జీవన్మరణ సమస్యగా ఆంధ్ర ప్రదేశ్ భావిస్తూ, దీనికొక నూతనమైన కార్యక్రమం ఇచ్చి ప్రజాందోళన రూపంగా దీనిని తీసుకువెళ్లి, మనము విశాఖపట్నంలో దీనిని సాధించుకొనేటటువంటి పరిస్థితి ఏర్పడేటట్లు చేయాలని, ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ తప్పకుండా దీనిని సాధించుకోగలిగేటటువంటి పరిస్థితిని ఏర్పాటుచేయాలని నేను మరొకసారి ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య.—అధ్యక్షా, అదేమి దురదృష్టమో గాని; ఆంధ్రకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు, అది గనుక కీలకమైన సమస్య గనుక

అయితే దానిలో రాజకీయాలు యిమడడమో, అటు నాయకుల ధోరణులు మారడమో జరిగి తుదకు మనకు అన్యాయం జరగడంమాత్రం చూస్తూనేవున్నాం. ఇది చరిత్ర, ఒక్కసారి వెనక్కు చూస్తే యీ విషయం మనకు బాగా అర్థం అవుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మనకు పూరికే అడగంగానే యిచ్చారా? లేదు. పెద్ద ఎత్తున ప్రజాందోళన జరిగితేనేగాని, ప్రభుత్వ వ్యవహారాలన్నీ స్థంభించి పోతేనేగాని అది మనకు రాలేదు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడంగాని, ఆంధ్ర ప్రదేశ్ రావడంగాని, ఇది అందరికి తెలిసినదే. ఇట్లా ఏ సమస్య వచ్చినప్పటికీ, కేంద్రం సానుభూతితో పరిశీలించక, మన ప్రయోజనాలకు వ్యతిరేకంగా చేస్తూ వుండడం ఆచారం అయిపోయింది. అందుకే ప్రతిపక్షాలన్నీ కేంద్రం రాష్ట్రంపై శీతకన్ను వేసిందని చెప్పడం జరుగుతున్నది. అప్పుడప్పుడు కేంద్రంతో రాష్ట్రాలు లాలూచికుస్తీలు జరుపుతూ వుంటాయి. ఆ విధంగా ప్రవర్తించడంవల్లనే మన ప్రయోజనాలకు ఎంతో విఘాతం కలుగుతున్నదనే విషయం గమనించాలి. సమస్యను సమస్యగానే తీసుకుని తీవ్రంగా కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చి, వారు దానిపై తగు చర్యలు మన ప్రయోజనాలకు అనుకూలంగా తీసుకునేవిధంగా చేయవలసి వున్నదని మనవి జేస్తున్నాను.

ఈ సందర్భంలో నా మనవి ఒకటే. ఈ మధ్య ఏర్పడిన కేంద్ర రాష్ట్ర రాజకీయాలలో యీ స్టీల్ ప్లాంట్ స్కేప్ గోట్ కాకూడదు. కాని, యిది యీనాడు ప్రతి వారికి కలుగుతున్న అనుమానం. ముఖ్యమంత్రిగారు యిప్పుడొక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సుప్రీంకోర్టుగాని, ఏ కోర్టు అయినప్పటికి నూటికి నూరుపాళ్ళూ ఒప్పుకునే విధంగా దానిపై ఆర్గుమెంటు అంతా పెట్టారు. అయినప్పటికి, అందులో కాస్త అనుమానం వెలిబుచ్చుతున్నారు. అందువలననే నేను చెబుతున్నాను, యిది ఏ మాత్రం కూడా లాలూచీ కుస్తీ కాకూడదు. తీర్మానం పాస్ చేసినంతమాత్రంతో మన కర్తవ్యం అయిపోయిందని వూరుకోకూడదు. స్టీల్ ప్లాంట్ ఏవిధంగానైనాసరే మనకు వచ్చేటట్లుగా ప్రత్యామ్నాయ మార్గాలు కూడా అన్వేషించవలసి వున్నదని మనవిజేస్తున్నాను. ఇందుకు నేను ఒకటి సూచిస్తున్నాను. ఈ తీర్మానం గనుక ఆచరణలో అమలుకాక పోయినట్లతే మనం ఏమి చేయాలనేదానికి సంబంధించి యిందులో ఒక ఆపరేటివ్ పోర్షన్ కూడా పొందుపరచవలసి వున్నది. అప్పుడే కేంద్రం దిగివస్తుందని మనవిజేస్తున్నాను అది ఏమిటంటే చివరలో యీ విధంగా చేర్చాలి; If, however the Government of India fails to take a decision as envisaged, the people of A. P. will be forced to resort to direct action ఇది చేర్చినప్పుడే కేంద్రప్రభుత్వం యిది లాలూచీ కుస్తీ కాదు రాజాబూ, కాటాకుస్తీయే అని తెలుసుకుంటుంది. ఇది తప్పకుండా చేర్చాలి. ఇందులో తప్పు ఏమి వుంది? వారు గనుక ఆ విధంగా అమలుచేయకపోతే ఆంధ్రప్రజలు ప్రత్యక్ష చర్యలకు దిగుతారు అని చెప్పడం తప్పా? న్యాయంకాదా? ఇది న్యాయమేనని, తప్పకుండా దీనిని యిందులో చేర్చాలని నేను మనవి జేస్తున్నాను. దీనివలన కేంద్రం నుండి వచ్చేవత్తిడి ఏమీ వుండదు. ఇందిరాగాంధిగారు విశాఖపట్నంలో చెబుతూ, కన్విన్సింగ్ గానే వుండి, సింపథిటిక్ గానే కన్సిడర్ చేస్తాం అన్నారు. ఎక్స్ప్రెస్‌లో వొచ్చింది. రీజనబుల్

గాను, కన్వీన్సింగ్‌గాను వున్నప్పుడు యింకా కన్సిడరేషన్ ఏమిటో నాకు అర్థం కావటంలేదు మీకు యిస్తున్నాం అని చెప్పాలి అట్లా చెప్పడంలేదు అందువలన, దీనిపై మనం ఒక చర్యకు పూనుకోవలసిన అగత్యం ఏతంయినా ఏర్పడినదని చెబుతున్నాను. ఇదివరకునుండి మనం ఎన్నో రిజల్యూషన్స్ పాస్‌చేసి కేంద్రానికి పంపుతున్నాం. వారు వాటిని బుట్టదాఖలు చేస్తున్నారు. అందువలన, యీ రిజల్యూషన్‌కు సంబంధించి అయినా, యిది అసలు కావాలంటే యిందులో యీ ఆపరేటివ్ పోర్షన్ చేర్చితీరాలి 'ఒక నెలలోపల మీరుగనుక దీనికి అనుగుణంగా ఒక ప్రకటన చేయకపోయినట్లయితే మేము మాత్రం మా ప్రజలను ఏమాత్రం అడ్డుకోలేము, ఇది పెద్ద ఎజిటేషన్‌కు దారితీస్తుంది' అనే విషయం వారికి తెలియాలి. కేంద్ర, రాష్ట్ర రాజకీయాలలో మధ్యలోనున్నవారు తమ స్వప్ర యోజనాలకు దీనిని వినియోగించుకోనకుండావుండే విధంగా కూడా చూడాలి

(*Mr Speaker in the Chair*)

ఆ రకమైన డైరెక్టివ్ మనం యివ్వవలసి వుంది లేకపోతే, యిది లాలూచీకుస్తీయేమోనని ప్రజలు అనుమానించడానికి అవకాశం కలుగుతుంది. మన ప్రభుత్వ నిజాయితీని కూడా శంకించడం జరుగుతుంది కనుక యీ పోర్షన్‌ను అందులో పొందుపరచవలయునని నేను మనవిచేస్తున్నాను.

*Mr Speaker*:—Is Mr Sri Krishna particular about speaking The point is, we have to close by about 1 15 P.M. There is the resolution of Sri Vavilala Gopalakrishnayya also

*Sri Pillalamarri Venkateswarlu*:—In the next non-official day we can take it up We cannot take it up in right earnest. It is neither possible nor desirable We can take it up on the next non-official day What is the harm in that?

*Mr. Speaker*:—I cannot give the hon Member any more time.

*Sri Pillalamarri Venkateswarulu*:—I am not asking for any time. I am only expressing my view-point.

*Mr. Spaker*:—Please hear me. That bill should have been taken up even yesterday Since a number of members wanted to speak and participate in the discussion on Governor's Address, we had to postpone it for 4th Now, if this also goes to 4th—

*Sri Pillalamarri Venkateswarulu*:—I have not suggested that this should go to 4th I want the resolution to be over today itself. Regarding the boundary resolution, every Party has to consider it.

*Mr Spaker*:—Mr Vavilala Gopalkrishnayya will formally move the resolution Mr. Sree Krishna, please try to finish in 10 minutes.

*Sri V. Sri Krishna*: I do not want much time, Sir.

అధ్యక్షా, మన రాష్ట్రంలోని ప్రజల తరవున, మనందరి తరఫున శాసనసభ ఒక ఏకగ్రీవ వాంఛను, అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయవలసిన

విషయమిది. ఇటువంటి ఏకగ్రీవమైన తీర్మానములు మన ముందుకు యిదివరకు వచ్చిన సందర్భాలు వున్నాయి నాగార్జునసాగర్ ప్రాజెక్టుగాని, ఆంధ్ర రాష్ట్రం గాని, యిటువంటివి స్టీల్ ప్లాంట్ విషయంలో కూడా ఏకగ్రీవమైన అభిప్రాయానికి రాగలిగాము. ఆ విషయాలలోను, యీ విషయాలలోను కూడా అక్కడక్కడ ఆంధ్ర దేశంలో కొన్ని అపశృతులు వినబడుతూ వుంటాయి. ఇప్పుడు దీనిలో కూడా వుంటే వుండవచ్చు. ఇప్పుడే విశ్వనాధంగారు వివరంగా చెప్పారు స్టీల్ ప్లాంట్ విషయంలో యితర రాష్ట్రాలవారు చెబుతున్న వాదం పొరబాటైన వాదమని కేంద్రానికి మనం చెప్పాలి. మనమెప్పుడూ ప్రాంతీయ దురభిమానంతో ప్రవర్తించడంలేదు. మొదట ఉక్కు కర్మాగారం వచ్చినప్పుడు భారతదేశానికి స్వాతంత్ర్యానంతరం ఒక ఉక్కు కార్మాగారం వచ్చినదని, యిది దేశ ఆర్థిక పురోభివృద్ధికి తప్పకుండా ఉపయోగపడుతుందని సంతోషాన్ని వెలిబుచ్చాము. అంతేగాని, అది ఆంధ్రదేశానికి రాలేదే అని బాధపడలేదు. ఆంధ్ర దేశానికి తప్పకుండా వొచ్చితీరాలని ప్రాంతీయ దురభిమానంతో మాట్లాడలేదు; ప్రవర్తించ లేదు రూర్కేలా, దుర్గాపూర్, రాంచీ యివన్నీ వచ్చినప్పుడు మనమెంతో సంతోషపడ్డాము ఈనాడు ఆంధ్ర దేశంలో ఒక ప్రధానమైన ఫ్యాక్టరీ రావలసి వున్న తరుణంలో, అందరూ ఒప్పుకొనవలసిన యీ సమయంలో వారు యిటువంటి వాదనలు చేయడం చాలా విచారకరమైన విషయం.

మనం యీ విధంగా పోటీ పడటంవల్ల మనకు యీ అపకారం జరిగింది, ఇంకమనం యిట్లా వుండకూడదు అని శాసనసభ తరఫున అపస్వరులురాకుండా చూచుకోవాలి. ఆంధ్రులంతా ఏకమైవుండడానికి ప్రయత్నంచేయాలి. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంలోకూడ రీజినల్ ఇంబాలెన్స్ పోవాలంటే యీ స్టీల్ ఫ్యాక్టరీ తప్పనిసరిగా పెట్టాలనివుంది. భారతదేశం మొత్తంమీద వచ్చిన జాతీయాదాయంలో సగటు ఆదాయానికి, ఆంధ్రదేశంలోవున్న తలసరి ఆదాయానికి వచ్చిన తారతమ్యం తగ్గాలంటే యీ ఉక్కు ఫ్యాక్టరీ మాత్రం రాకుండా తగ్గించే ఆశ దురాశతప్ప మరొకటికాదని స్పష్టంచేశారు.

Sri G. Suryanaryana —On a point of information, Sir మాది విశాఖపట్టణంజిల్లా, మేముకూడ స్టీల్ ప్లాంట్ గురించి రిప్రజెంట్ చేసుకోవలసివుంది. కాంగ్రెసు బెంచెస్ నుండి మూడు పేర్లువచ్చాయి యీ నాడు, అందులో ఎవరినికూడ పిలవలేదు. అపోజిషనువారు మాత్రమే యీ స్టీలు ప్లాంట్ గురించి మాట్లాడారుగాని కాంగ్రెసు పార్టీ నుంచి ఎవరూ మాట్లాడలేదని పార్టీనుంచి వస్తుంది ..అది దేశం మొత్తంమీద ప్రబలమవుతుంది. మా జిల్లాలో స్టీల్ ప్లాంట్ స్థాపించే విషయం కాబట్టి నాకు ఒక్క 5 నిమిషాలైనా యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ —టైములేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇండస్ట్రియల్ పాలసీ రిజుల్యూషన్ను, 1951 లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తీర్మానంలో మూడు ప్రధాన అంశాలలోకూడ

ఒకటి రీజినల్ ఇంబాలెన్స్ పోగొట్టాలనేది. కేంద్రప్రభుత్వ పారిశ్రామిక విధానం దృష్ట్యా చూచినప్పటికీకూడ ఆంధ్రులు దీనిని పొందడానికి తగిన హక్కువున్నదని, ఇంకా గట్టిగా దీనిని గురించి ఆందోళనచేయడంలో వెనుకాడకుండా కార్యాచరణలో పట్టుదలవుండాలని మనవిచేస్తున్నాను. ఈ స్టీలుప్లాంటువల్ల విశాఖపట్టణంనుంచి పది పదిహేను మైళ్ల ప్రాంతం-అనకాపల్లి వరకు స్టీలుసిటీగా ఒకో కొత్త పట్టణమే ఆంధ్రదేశంలో తయారయే అవకాశంవుంది. ఆంధ్రదేశంలో ఉత్కృష్టమైన పెద్ద ప్రాజెక్టు అని—యీ ఉక్కు ఫ్యాక్టరీ సాధించడంవల్ల వచ్చే ప్రత్యేక ప్రయోజనం దృష్టిలోపెట్టుకొని కృషిచేయాలి. విదేశమారకంగాని, ప్లానింగులోగాని ఇది సాధ్యంకాద నేది వాస్తవంకాదు. నాలుగవ ప్రణాళికలో యివ్వడానికి వీలులేదని ప్లానింగు కమిషను ఒకప్రక్క చెబుతూవుండగానే ఒకప్రక్క స్టీల్ మినిస్ట్రీవచ్చే ప్రణాళికలో మనం పెట్టదలచుకున్న అయిదవ, ఆరవ ఉక్కు ఫ్యాక్టరీలుకూడ ఇతర దేశాలమీద ఆధారపడకుండా మనశక్తిమీద కట్టుకోవచ్చుననే నివేదిక భాగంకూడవుంది ఇంతకుముందు నాగిరెడ్డిగారు చెప్పినట్లు రాంచి ఫ్యాక్టరీలో సంవత్సరానికి 80 వేల టన్నుల యంత్రపరికరాలు తయారయ్యేటట్లు అది 67 లో పూర్తి కాబోతున్నది. వారు కూడా వారు ఒక మిలియను టన్నుల కెపాసిటీవున్న స్టీల్ ప్లాంట్ పెడాదికి ఒకటి కట్టే అవకాశం వున్నది. దానికి సప్లిమెంటు చేయాలంటే హెచ్. ఎం. టి. ఇక్కడ వున్న యూనిటుగాని, బెంగళూరుదికాని, ప్రాగాటూల్స్‌దిగాని ఇటువంటివి తోడ్పడి యింకా ఎక్కువ వుత్సాహంగా పనిచేయడానికి తోడ్పడవచ్చు. ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిలో ఫుల్ కెపాసిటీతో పనిచేయాలంటే పరికరాలు—దేశంలో వచ్చే ఆర్డర్సుకూడ తక్కువ వున్నాయని అందువల్ల కొంత భాగమే పనిచేస్తోందనే వార్తలుకూడ వస్తున్నాయి. రాంచి ఫ్యాక్టరీని ఫుల్ కెపాసిటీతో పని చేయించే అవకాశం కలిగించినట్లయితే మన దేశంలో స్టీలు ప్లాంటు పెట్టుకోడానికి ఇతర దేశాలమీద ఆధారపడనక్కరలేకుండా, తగు శక్తి సామర్థ్యాలు మనకే వున్నాయని దృష్టిలో పెట్టుకోవాలి. బొకారో ఉక్కు కర్మాగారం కట్టాలంటే ఆంగ్లో-అమెరికన్ కన్సార్టియం పర్మీయిచ్చినప్పటికీ వారు కట్టడానికి నిరాకరించి పేచీలు పెడితే సోవియట్ యూనియన్ పబ్లిక్ సెక్టారులో కట్టడానికి, మనం భారత దేశంలో స్వయంపోషకంగా వుండడానికి సిద్ధమైనప్పుడు బొకారో-స్టీల్ ప్లాంటు వచ్చింది. అది పబ్లిక్ సెక్టారు దక్కించుకోబోతోంది. ఆంగ్లో-అమెరికన్ కన్సార్టియంనుంచి వారి పెట్టుబడులనుంచి సహాయంరాదు అనుకున్నప్పటికీకూడ మన స్వశక్తిమీద మనం ఆధారపడుతూ సహాయం చేయడానికివచ్చే ఏ దేశంమయినా సరే సంకోచం లేకుండా తీసుకోడానికి అవకాశంవుంది. దానికి ఏమీ ఆటంకం రాదు. కేంద్రప్రభుత్వం ఆటంకం చేస్తేటట్లయితే అది యివ్వడానికి నిరాకరించే వుద్దేశంతప్ప అవకాశం లేక కాదని వారికి తెలియజేయాలి. వారు ఇందుకు ఏ కారణాలు చెప్పినప్పటికీ మనం వాటితో సంతృప్తి పడకూడదని మనవి చేస్తున్నాను. సంవత్సరంనాడు యీ కన్సార్టియం రిపోర్టు వచ్చింది. ఇంకా డెసిషను తీసుకోలేదు. దీనికి కేంద్ర ప్రభుత్వ బాధ్యత వుంది. కాని అందుకు మన ప్రభుత్వ బాధ్యతకూడ వుంది. కేవలం కేంద్ర ప్రభుత్వంమీద ఆశపెట్టుకొని

కూర్చొని, ప్రజలను మేల్కొల్పి గట్టిచర్యలు తీసుకోకుండా నిద్రపోడానికి జోకొట్టిన కారణం వుంది. అది దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పుడైన జాగుచేయకుండా దీనిని సాధించడానికనే మేము యీ సవరణ పెడుతున్నాము ఈ సాచివేత ప్రయత్నంనుంచిలేచి ఆంధ్రదేశంలో ఆందోళన, అలజడి ప్రారంభించకపోతే దీనిని ఎన్నికల తరువాత వరకు దాటవేసే ప్రమాదం వుంది. ఆంధ్రదేశంలోవున్న ప్రజానీకాన్ని నిచ్చితంగా కదలించడానికి ఉద్యమం నడపాలి. విశ్వనాధంగారు చెప్పినట్లు యిదివరకేవున్న ఆల్ పార్టీస్ కమిటీలో ప్రభుత్వ పక్షంవారుకూడచేరి ఆంధ్రదేశమంతా ఒక్కటనే భావం, ఇది సాధించి తీరుతామనేభావం కలిగించాలి. ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగావున్న రాజగోపాలచారిగారికి యిష్టంలేకపోయినా నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాధించుకున్నామంటే ఆంధ్రుల ఐక్యతే కారణం. ఆంధ్ర రాష్ట్రం యివ్వడానికి వీలులేదని ప్రకటించిన పండిత నెహ్రూనుంచి ఆంధ్రదేశాన్ని గుంజుకున్నదికూడ ఆంధ్ర దేశంలోవున్న అన్ని పార్టీల సహాకారంవల్ల, ఐక్యతవల్ల. ఈనాడుకూడ ఎక్కడైనా అవాంతర పరిస్థితి వస్తే దానిని అధిగమించి ఉక్కు ఫ్యాక్టరీని సాధించడంకోసం ఐక్య ఆందోళనకు ప్రజానీకాన్ని కూడగట్టుకోడానికి శాసన సభలోవున్న అన్ని పక్షాలతో, బయటవున్న రాజకీయ పక్షాలతో సహా ఐక్యంగా కృషిచేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఆంధ్రదేశానికి అతిముఖ్యమైన యీ ప్లాంటు విషయంలో సాచివేత జరుగనీయకుండా, ఇందిరాగాంధిగారు మా పక్షంలో వున్నారంటే, మా పక్షంలో వున్నారని చెప్పుకునే వాదనలు పత్రికలలోచూచి, మొహర్బానీ కోసం తంటాలు పడటం మానేసి, అటువంటి పక్షం ఏదైనా వుంటే అది ఆంధ్ర దేశానికి ఉక్కు ఫ్యాక్టరీ సాధించుకోడానికి వస్తుందా లేదా అనేది తేల్చుకొనే పనిమీద వుండాలని, మన శాసనసభ ప్రజలను ఐక్యం చేయాలని చెబుతూ, యీ సవరణ ప్రభుత్వం ఆమోదించాలని కోరుతున్నాను. ఈ సవరణ కార్యాచరణకు ఉపయోగ పడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, అతిప్రముఖమైన యీ తీర్మానాన్ని శాసన సభలో అన్ని పక్షాల పెద్దలుకూడా హృదయ పూర్వకంగా సమర్థించినందుకు నేను అందరికీ కృతజ్ఞతలు మనవి చేస్తున్నాను. దీనిని కేవలం తిరిగి ప్రజాభిప్రాయానికి పెట్టవలసిన అవసరం ఏమీలేదు. మనందరకూ తెలుసు — సంపూర్ణంగా ప్రజాభిప్రాయం యీ తీర్మానానికి అనుకూలంగా వుంది. మనకంటే ఎక్కువ ఆతృతతోకూడ ప్రజలు యిది ఎప్పుడు వస్తుందా అని నిరీక్షిస్తున్నారు. అసలు ప్రజాభిప్రాయానికి ప్రతిభింబమే యీ శాసనసభ, కాబట్టి మనం శ్రద్ధచేసి, అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి యింకా ఎక్కువగా నచ్చ చెప్పి దీని సాధించుకొనివచ్చేలాలి. ఈ ప్రయత్నంలో ప్రభుత్వంగాని, ఇతర పెద్దలుగాని పక్షపాతం ఏమీలేక చేయరు. శాసనసభ మొత్తానికు తగినట్లుగానే మనం యీ తీర్మానం చేయుటం గౌరవప్రదంగా వుంటుంది. ఆ మొండు మాటలతో ప్రకటన చేసినట్లు [illegible] అని చెప్పినంతమాత్రాన బలాన్ని యివ్వదు. మన మనస్సులలో [illegible] కార్యక్రమాలను

సంపాదించుకోవడం ఆధారపడి ఉంటుంది. కాని కేవలం కొంచెం స్వల్పంగా చేశారనే అభిప్రాయం ఎవరికి కలుగజేయక పోవడం మంచిదేమో అని నేను అనుకుంటున్నాను. ఇది పెద్దలు చెప్పినట్లు జాతీయ సమస్య. Steel production దేశాభివృద్ధికి ఎంత అవసరమో, అయిదవ steel plant నాలుగవ ప్రణాళికలో తప్పకుండా రావలసిన అగత్యమేమో తెలిసినదే. కేవలం ఆంధ్రప్రదేశ్ యొక్క సమస్య మాత్రమేకాదు, పెద్దలు విశ్వనాథంగారు చెప్పినట్లు, అదృష్టం ఉండి విశాఖపట్నంలో అయిదవ ste l plant lo‑ate చేస్తాం అన్నారు. దానిని జాతీయాభివృద్ధికి చెందిన సమస్యగా కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ వగైరాలు దానిని తప్పక పరిశీలించి మన వాదాన్ని అంగీకరించగలరనే విశ్వాసం నాకు ఉన్నది. ఈ తీర్మానం మనం ఏకగ్రీవంగా pass చేసుకున్న తరువాత తమరు ఎట్లాగు ఈ తీర్మానాన్ని ప్రధానమంత్రిగారికి ప్లానింగ్ కమిషన్‌కు తప్పకుండా పంపుతారు దానికి follow up గా ప్రభుత్వం ఎంతవరకు శక్తి సామర్థ్యాలు ఉపయోగించి నచ్చచెప్పడానికి వీలుంటుందో అంతవరకు ప్రయత్నం చేసి సాధించడానికి సర్వవిధాల ప్రయత్నం చేస్తామని మాత్రం మీ అందరికి వినయపూర్వకంగా హామీ ఇస్తున్నాను ఇంతకంటె ఎక్కువ నేను వేరే ఏమి చెప్పినా అపార్థాలు వస్తాయేమో, అనే భయంతో నేను వేరే చెప్పడం లేదు కాని దానిని మనం అందరము కలిసి సాధించుకునే ప్రయత్నం చేయగలమని దైవానుగ్రహం వల్ల సాధించుకోగలమనే విశ్వాసాన్ని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎంతో బాధను వ్యక్తంచేశారు. Amendment ఉంటే మనయొక్క వాదన వల్చగా ఉంటుందనే అభిప్రాయం వెల్లడించారు మద్రాసురాష్ట్రంలో సేలంకు దాదాపు నిర్ణయించ బడినట్లే పత్రికలలో వార్త వచ్చింది. Eastern Econ mist జూన్ 24 వ తారీఖు నాటి పత్రికలో ఒక వాక్యం ఈ విధంగా ఉంది:

' TheUnion Minister for Food and Agriculture Mr Subramaniam who was formerly the Mi ıster for Steel is pressing for the establishment of a 5,00,00 tonnes steel manufacturing unit in the Salem area. The Steel Ministry is in favour of setting up this plant as a special ste‑l producing unit with a capacity of 25,000 tonnes ingots to begin with.''

అదేవిధంగా Financial Express లో వచ్చినదానిని ఇదివరకే చదివాను. ఇందులో మరొకటి ఉన్నది. The sharp increase of nearly 250 crores in the cost estimate of Borkaro however appears to have thrown into doldrums the fate of the 5th and 6th Public Sector steel works. అందువల్ల గత వారంరోజులుగా వచ్చిన వార్తలు చదివితే అయిదవ స్టీలుప్లాంటు మనకు ఏదయితే వస్తుందని ఆశిస్తున్నామో, అది doldrums లో పడిందని ఒకచోట, సేలం పోతోందని మరొక సందర్భంలోను రావడానికి వీలులేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఒకచోట — ఇన్ని రకాలవార్తలు తెలుస్తున్నపుడు దానిని చాలా తేలికగాను మనబాధను కోరికను వేదనను వ్యక్తం చేస్తూ తీర్మానం చేస్తే కేంద్రప్రభుత్వం ఒప్పుకుంటుందని నమ్మడానికి మాకు అవ

కాశం లేకుండా ఉన్నది, ఇది కావాలనే విషయంలో శాసనసభ అంతటికి ఏకాభిప్రాయం ఉన్నది అమెండుమెంట్లు పాస్ చేయడమనేది ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారికి ఈ దశలో అభ్యంతరకరంగా ఉంటే దీనిని ఉపసంహరించడానికి అంగీకరిస్తాము. వారికి ఒక్క మనవిమాత్రం చేస్తున్నాను, ప్రజలలో ఉన్న అభిప్రాయానికి రాష్ట్రంలోని అభిప్రాయానికి మనం అందరము కలిసి నాయకత్వం వహిస్తామా, లేదా-అనేది ఆలోచించుకోవాలి, శాసనసభ తీర్మానంతోనే వస్తుంది అనుకుంటే—అట్లా వస్తే నాకు అభ్యంతరంలేదు, అంతకంటె మనకు కావలసింది లేదు—కాని అట్లా అనుకుంటే మాత్రం ఈ తీర్మానం ద్వారా రాదేమో అని గత అనుభవం బట్టి ఉన్నది, ఆంధ్రరాష్ట్రం విషయంలో కాని నాగార్జునసాగర్ విషయంలో కాని మా అనుభవం ఇదే రుజువు చేస్తోంది ఈ దశలో మన ప్రజలు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోడం మినహా మరొక మార్గంలేదు. ఈ నిముషములోనే తెలుపవలసిన అవసరం లేదు. కేంద్రప్రభుత్వంలోని తెలివితేటలకు వారి మంచి అభిప్రాయాలకు ఒక అవకాశం ఇవ్వడం ధర్మం. దానికి ఒక time పెట్టాలి, ఆంగ్లో అమెరికన్ కన్‌సోర్టియం వారు తమరిపోర్టును ఇచ్చి దాదాపు సంవత్సరమైనది. కేంద్రంలోని గత ఉక్కు మంత్రి—ఇప్పుడు ఆయిన శాఖలేవో నాకు తెలియదు—వారు ఏమిచేస్తున్నారు? ఇందాక విశ్వనాథంగారు చెప్పింది యథార్థమే అయితే ఆంధ్రరాష్ట్రానికి పెద్ద అపకారం, అటువంటి వారి మీద మనప్రభావం పడాలంటే రాష్ట్రం యొక్క ప్రజలయొక్క ప్రభావం పడాలంటే తీవ్ర చర్యకు ఒప్పుకోక తప్పదు మైసూరు వారికి మద్రాసు వారికి చివరకు అంతే అవకాశం కనబడింది. ప్రజలు కేంద్రప్రభుత్వం నుంచి ఏ కోరికను సాధించడానికైనా మరొక మార్గంలేదు, మనకైనా అంతే, ముఖ్యమంత్రి గారిని ఈ సవరణ ఉపసంహరించు కుంటూ కోరేది ఏమిటంటే అన్ని పార్టీలను సంప్రదించి తెచ్చిన తీర్మానానికి ఎప్పటికప్పుడు వచ్చే పరిణామాలను ఆలోచించి అవసరమైన కార్యక్రమాన్ని నిర్ణయించడానికి consultations పద్ధతిని అన్ని పార్టీలు అంగీకరించే ప్రాతిపదికపై ప్రజలు ఉద్యమం నడపడానికి వారు బాధ్యత వహించాలని ఆ సూచనను అంగీకరించాలని కోరుతున్నాను. మరొక సూచన—నెల రోజులలో కేంద్రప్రభుత్వం నుంచి అనుకూలమైన సూచన రాకపోతే తిరిగి శాసనసభ సమావేశంచేసి అప్పుడు ఏమి చేయాలో అన్ని పార్టీలు కూర్చుని శాసనసభ ముందు తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ ఈ అమెండుమెంటును ఉపసంహరించుకుంటున్నాను.

Sir, I beg leave of the House to withdraw my amendment.

The amendment was, by leave of the House, withdrawn.

*Mr. Speaker:*—The question is:

The House urges upon the Government of India to take urgent note of the deep concern of the people of Andhra Pradesh over the delay in taking a decision on the location of the fifth public sector steel plant in India.

After a decision was taken to set up a plant in Bokaro as the fourth public sector steel plant, the Government of India announced their intention to set up during the Fourth Plan period another viz, the fifth steel plant in the public sector, as a measure towards the dispersal of the steel industry it was decided by them to set up the fifth unit in South India. Further there was an indication that a coastal site near a developed port would be preferred as the other Steel plants in the country were land-locked while the modern trend was to locate large steel plants at deep water locations. It was at this stage that the Government of Andhra Pradesh collected all data relevant to the location of a steel plant at Visakhapatnam and supplied to the Government of India From time to time the State Government were assured that the material was sufficient for a decision being taken on the location of the plant.The Government and the people of Andhra Pradesh were thus ledto believe that during the Fourth Plan steps would be taken by the Government of India to set up a steel plant at Visakhapatnam. It is relevant to recall the statement made in April 1963 by the then Union Minister for Steel, Shri C Subramaniam that the plant would be located at Visakhapatnam.

Subsequently, the Government of India felt that the question of location of the fifth steel plant should be examined by a team of Technical Experts and entered into an agreement for the purpose, with British American Steel Works in India Consortium (Basic). The Consortium was requested to examine various sites in South India and to give its recommendations in regard to the best location. After a detailed and careful study of the facilities availabe at the different places and the initial and running cost of setting up a plant at the different places the Consortium made an unequivocal recommendation in favour of locating the plant at Visakhapatnam. The Consortium estimated that there would be a saving of nearly Rs 11 crores in the capital cost if the plant was located at Visakhapatnam, and the cost of production would be about the same there as at the other places considered by it Even if the cost of production at Visakhapatnam were found to be slightly higher than at other possible locations now under consideration,Visakhapatnam, which is centrally located on the coast, has an evident advantage in the matter of transport of raw materials and finished products. The advantage of a coastal location needs no elaboration if at any time imported raw material have to be used. In the words of the Consortium "India cannot affort to miss the opportunity this time to establish a steel plant at a deep water site", it observed further "the real choice is not between one site and another but between "flexibility" and "rigidity". Taking all these factors into account the Consortium made its recommendation in favour of Visakhapatnam as its choice for the location of the plant.

It is noteworthy that the Consortium was not merely to supply machinery for the plant but was expected to have a direct financial interest in the project. It is obvious therefore that the Consortium would be governed by economic and no other consideration in the choice of the site This recommendation should therefore command universal acceptanace. The people of Andhra Pradesh were gratified that an impartial expert body like the Consortium gave a firm recom-

mendation in favour of the location of the plant at Visakhapatnam and were eagerly looking forward to the Government of India's decision accepting the Consortium's report

The report of the Consortium was submitted to the Government of India twelve months ago Although it was expected that a decision on the report would be taken in about two months' time, the Government of India have been putting it off from time to time Meanwhile, reports have appeared in the Press that the project might not be taken up at all during the Fourth Plan, other reports suggest the possibility of smaller plants being set up at three different places insead of a plant of a large capacity as originally envisaged.

The reduction of the steel target for the Fourth Plan and the abandonment of the project for the fifth steel plant will clearly retard the industrial growth of the country and would be a retrograde step. The idea to have three smaller plants also merits no consideration whatsoever since economies of scale which are significant in the steel industry would militate against such a step It is, therefore, hoped that the Government of India would adhere to the earlier idea of setting up another public sector plant during the Fourth Plan and that its capacity would remain unchaged There would then be no justification for a further postponment of a decision on the Consortium's report or failure to accept its recommendation in favour of the location at Visakhapatnam

The Government and the people of Andhra Pradesh have repeatedly drawn the attention of the Government of India to the meagre investment by the Government of India in Central Sector projects in this State during the first three Plans The investment in Andhra Pradesh was barely 2% of the total It was fondly hoped that the establishment of the fifth steel pant at Visakhapatnam during the Fourth Plan would go some way towards redressal of this imblanace Unless the Central investment of the magnitude required for the steel plant is made in this State during the Fourth Plan, the gap between the per capital income of Andhra Pradesh and the national average will grow wider still.

In the light of the considerations set forth above, this House implores the Government of India to accept the recommendation ofthe Consortium and announce their decision forthwith to locate the fifth steel plant at Visakhapatnam during the Fourth Plan period "

The motion was adopted.

## BUSINESS OF THE HOUSE

*Mr Speaker*.—I have got one announcement to make I am to announce to the House that discussion on the drought conditions in Rayalaseema and other Districts in the State will be taken up at 4 p.m. on 6th evening.

## RESOLUTION :

*re*· Appointment of a Boundary Commission to determine the Boundaries of Andhra Pradesh with Madras, Mysore, Maharastra, Madhya Pradesh and Orissa States

*Sri Vavilala Gopala ·shnayya* —Sir, I beg to move the following resolution .

"While this Assembly reiterates its demand far a Boundary Commission as per the resolution dated-4-4-1956 and 28th July 1959, this Assembly further resolves to request the Govinment of India to refer the boundries of the A dhra Pradesh with Madras, Mysore, Maharashtra, Madhya Pradesh and Orissa States to the Bouhdary Commission to be constituted

*Mr Speaker* —Motion moved.

This will be taken up on the next non-official day.

The House stands adjourned till 8-30 a.m. on 4th July, 1966.

The House then adjourned till Half past Eight of the Clock on Monday, the 4th July, 1966